


visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం | 11 ఆగస్టు 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 251

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, శ్రావణ మాసం శుద్ధ సప్తమి రా.3.31, స్వాతి తె.5.41, వర్జ్యం ఉ.9.29 నుంచి 11.14 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.41 నుంచి 5.31 వరకు

## తెలుగు రాష్ట్రాలకు భారీ
# రైల్వే ప్రాజెక్టులు

- ఎనిమిది కొత్త రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం పచ్చజెండా
- వీటి అంచనా వ్యయం రూ.24,657 కోట్లు
- కీలకంగా జునాగఢ్ - పాండురంగపురం రైల్వే లైన్
- గిరిజనులు అధికంగా ఉండే ప్రాంతాలకు అధిక సౌలభ్యం

తెలుగు రాష్ట్రాలకు కేంద్రం కొత్తగా 8 రైల్వే ప్రాజెక్టులను మంజూరు చేసింది. గతంలో ఎప్పుడూ కేంద్రం ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలకు ఇంత ప్రాధాన్యత ఇవ్వలేదు. కొత్తగా మంజూరు అయిన ఈ ప్రాజెక్టులు అమలులోకి వస్తే, గిరిజన ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి. కొత్త ప్రాంతాలకు అనుసంధానం ఏర్పడుతుంది. వీటి అంచనా వ్యయం రూ.24,657 కోట్లు. వీటిలో జునాగఢ్ – పాండురంగపురం రైల్వే లైన్ చాలా కీలకమైంది. ఎందుకంటే దీని పరిధిలోనే తెలంగాణలోని భద్రాచలం, ఏపీలోని పాండురంగాపురం ఉన్నాయి.



6 లో

### ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు
## సంపన్న శ్రేణికి వర్తింపజేయం

- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం
- సుప్రీంకోర్టు సూచనను పరిగణనలోకి తీసుకోం
- అంబేద్కర్ రాజ్యాంగ విధానం ప్రకారమే కోటా
- కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

6 లో

## వయనాడ్‌లో ప్రధాని మోడీ
# ఏరియల్ సర్వే

- బాధితుల కష్టాలు విని చలించిపోయిన మోడీ
- బాధితులను ఓదార్చిన ప్రధాని మోడీ
- ప్రకృతి విలయంపై అధికారులతో సమీక్ష
- రెస్క్యూ ఆపరేషన్‌ను ప్రధానికి వివరించిన అధికారులు



6 లో

ఊహించని విపత్తుతో కకావికలం అయిన కేరళలోని వయనాడ్ ప్రాంతంలో శనివారం ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించారు. ప్రకృతి విలయం సృష్టించిన విధ్వంసం తాలూకు శిధిలాలు.. పునరావాస చర్యలను ఏరియల్ సర్వే చేసి పరిశీలించారు. ఆప్తుల్ని కోల్పోవడంతో పాటు ఆస్తుల్ని పోగొట్టుకుని దు:ఖ సముద్రంలో ఉన్న బాధితులకు ప్రధాని మోడీ అండగా నిలిచారు.

## ప్రధాని మోడీకి థాంక్స్ చెప్పిన రాహుల్ గాంధీ

- వయనాడ్ సందర్శించినందుకు మోడీకి రాహుల్ థాంక్స్
- జాతీయ విపత్తుగా ప్రకటిస్తారనే నమ్మకం ఉందని వెల్లడి
- కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని సందర్శించిన మోడీ



వివరాలు-6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### ఎస్సీ వర్గీకరణ
## త్వరితగతిన చేపట్టాలి



7 లో

- ప్రధాని మోడీ, అమిత్ షాలను కలిసిన మందకృష్ణ
- వర్గీకరణ సమర్థనీయమన్న సుప్రీం ధర్మాసనం
- ధన్యవాదములు తెలిపిన దండోరా నేత

## బాబు హయాంలోనే శంషాబాద్
# ఎయిర్‌పోర్టుకు బీజం

- చంద్రబాబు దూరదృష్టితోనే శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

చంద్రబాబు హయాంలోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బీజం పడిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. అప్పుడు ఇంత భూమి ఎందుకు కేటాయించారని పలువురు విమర్శలు చేశారన్నారు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ వీక్ నిర్వహించారు. కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ.. చంద్రబాబు దూరదృష్టితోనే శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చిందని చెప్పారు.




2 లో



## ఏపీలో
# 2 యూనివర్సిటీలు

- పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలు
- ఏర్పాటుకు ఉన్నత విద్యాశాఖ కసరత్తు
- తెలుగు వర్సిటీకి ఖర్చు 50 కోట్లు

వివరాలు-2లో

## అంతే ఇంతే!




మణిపూర్‌లా బంగ్లాదేశ్ తయారయిందేమో సార్

## బంగ్లాదేశ్‌లో
# మళ్లీ అల్లర్లు

- మరోసారి రోడ్డెక్కిన నిరసనకారులు
- సుప్రీంకోర్టును చుట్టుముట్టి ఆందోళన
- రాజీనామాకు అంగీకరించిన చీఫ్ జస్టిస్
- కేంద్ర బ్యాంక్ గవర్నర్ అబ్దుర్ రవూఫ్ కూడా రాజీనామా



6 లో

బంగ్లాదేశ్‌లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. ఈసారి నిరసనకారులు సుప్రీంకోర్టును లక్ష్యంగా చేసుకున్నారు. చీఫ్ జస్టిస్ వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఇతర న్యాయమూర్తులు కూడా దిగిపోవాలంటూ కోర్టు వద్ద నిరసన నినాదాలు చేశారు. దీంతో చీఫ్ జస్టిస్ దిగొచ్చారు. తాను రాజీనామా చేస్తానని వెల్లడించారు.

### త్వరలో తెలంగాణ తెదేపా
## అధ్యక్షుడి నియామకం



2 లో

- పార్టీ బలోపేతం, సభ్యత్వాల నమోదుపై నేతలతో బాబు చర్చలు
- అన్నిటినీ తట్టుకొని నిలబడ్డాం మళ్లీ నిలబెడతాం
- ఏపీలో ఐదేళ్ల విధ్వంసాన్ని సరి చేయడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాం
- ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

## త్వరలో కొత్త
# మద్యం పాలసీ

- నాణ్యత విషయంలో రాజీ లేకుండా.. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఉండేలా కొత్త పాలసీ
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

ఆంధ్రప్రదేశ్ లో కొత్త మద్యం పాలసీ రానుంది. నాణ్యత విషయంలో రాజీ లేకుండా.. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఉండేలా కొత్త పాలసీ తయారీకీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ పాలసీ తయారీ కోసం అన్ని అంశాలను సమగ్రంగా అధ్యయనం చేస్తోంది ఏపీ సర్కార్. దేశంలో ఇతర రాష్ట్రాల్లో మద్యం పాలసీలు ఏ విధంగా ఉన్నాయి.. ఆ పాలసీ వల్ల ఎదురయ్యే సమస్యలు ఏమిటి.. ప్రయోజనాలు ఏమిటి.. ఇలా అన్నింటిపైనా ఫోకస్ పెట్టింది. అలాగే మద్యం విషయంలో ఆదాయం ముఖ్యం అనే పద్దతిలో కాకుండా.. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా చేయాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంగా ఉంది.




2 లో



# త్వరలో ఏపి కొత్త మద్యం పాలసీ : ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి... ఆంధ్రప్రదేశ్‌లో కొత్త మద్యం పాలసీ రానుంది. నాణ్యత విషయంలో రాజీ లేకుండా.. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఉండేలా కొత్త పాలసీ తయారీకి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ పాలసీ తయారీ కోసం అన్ని అంశాలను సమగ్రంగా అధ్యయనం చేస్తోంది ఏపీ సర్కార్. దేశంలో ఇతర రాష్ట్రాల్లో మద్యం పాలసీలు ఏ విధంగా ఉన్నాయి.. ఆ పాలసీ వల్ల ఎదురయ్యే సమస్యలు ఏమిటి.. ప్రయోజనాలు ఏమిటి.. ఇలా అన్నింటిపైనా ఫోకస్ పెట్టింది. అలాగే మద్యం విషయంలో ఆదాయం ముఖ్యం అనే పద్దతిలో కాకుండా.. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా చేయాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంగా ఉంది. తాము అధికారంలోకి వస్తే పాత మద్యం బ్రాండ్లను తీసుకొస్తామని చెప్పిన సర్కార్.. పవర్ లోకి వచ్చిన వెంటనే ఆ పని చేసింది. కొత్త మద్యం పాలసీ అధ్యయనం కోసం ప్రభుత్వం ఇప్పటికే నాలుగు కమిటీలను ఏర్పాటు చేసింది. ఒక్కో టీమ్ లో ముగ్గురు ఎక్సైజ్ అధికారులు సభ్యులుగా ఉంటారు. వీళ్లు.. తమిళనాడు, తెలంగాణ, కేరళ, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్.. మొత్తం 6 రాష్ట్రాలలో మద్యం పాలసీలను అధ్యయనం చేస్తున్నారు. అక్కడి మద్యం పాలసీతో పాటు బ్రాండ్ల ధరలు ఎలా ఉన్నాయి.. షాపుల మెయింటెనెన్స్ ఎలా ఉంది.. కొనుగోళ్లు ఎలా జరుగుతున్నాయి, మద్యం నాణ్యతతోపాటు చెల్లింపుల కోసం ఏ విధానాన్ని అనుసరిస్తున్నారు.. డిజిటల్ చెల్లింపులు ఎలా ఉన్నాయి.. ఇంకా వీటితోపాటు ఎక్సైజ్ పాలసీని కూడా సమగ్రంగా అధ్యయనం చేస్తున్నారు. వీటితోపాటు డీఅడిక్షన్ సెంటర్ల నిర్వహణ ఎలా ఉంది.. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ అమ్మకాలపై, మద్యం నాణ్యతమైన చాలా ఆరోపణలే ఉన్నాయి.. అయితే, కూటమి ప్రభుత్వం కొత్త లిక్కర్ పాలసీని తీసుకొచ్చేందుకు సిద్ధమైంది.

# తెలుగు రాష్ట్రాలకు భారీ రైల్వే ప్రాజెక్టులు

**● ఎనిమిది కొత్త రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం పచ్చజెండా ● వీటి అంచనా వ్యయం రూ.24,657 కోట్లు ● కీలకంగా జునాగఢ్ - పాండురంగపురం రైల్వే లైన్ ● గిరిజనులు అధికంగా ఉండే ప్రాంతాలకు అధిక సౌలభ్యం**



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు రాష్ట్రాలకు కేంద్రం కొత్తగా 8 రైల్వే ప్రాజెక్టులను మంజూరు చేసింది. గతంలో ఎప్పుడూ కేంద్రం ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలకు ఇంత ప్రాధాన్యత ఇవ్వలేదు. కొత్తగా మంజూరు అయిన ఈ ప్రాజెక్టులు అమలులోకి వస్తే, గిరిజన ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి. కొత్త ప్రాంతాలకు అనుసంధానం ఏర్పడుతుంది. వీటి అంచనా వ్యయం రూ.24,657 కోట్లు. వీటిలో జునాగఢ్ – పాండురంగపురం రైల్వే లైన్ చాలా కీలకమైంది. ఎందుకంటే దీని పరిధిలోనే తెలంగాణలోని భద్రాచలం, ఏపీలోని పాండురంగాపురం ఉన్నాయి. గుజరాత్‌లోని జునాగఢ్‌లో మొదలయ్యే ఈ రైల్వే లైన్ ఒడిశాలోని నవరంగాపూర్, జేపోర్, మల్కన్‌గిరి, తెలంగాణలోని భద్రాచలం, ఏపీలోని విశాఖ పరిధిలో ఉన్న పాండురంగాపురం వరకు విస్తరించి ఉంటుంది. ఇవన్నీ గిరిజనుల ప్రాబల్యం ఎక్కువగా ఉండే ప్రాంతాలు కావడం వల్లే రైల్వే లైనును మంజూరు చేసినట్లు తెలుస్తోంది. వాస్తవానికి నవరంగాపూర్ – జేపోర్ – మల్కన్‌గిరి మార్గంలో 170 కి.మీ కొత్త రైల్వే లైనును 2017 –18లోనే మంజూరు చేశారు. జునాగఢ్ టు నవరంగాపూర్ లైన్‌తో పాటు మల్కన్‌గిరి – భద్రాచలం– పాండురంగావురం లైన్‌ను ఇప్పుడు తాజాగా మంజూరు చేశారు.

***వరంగల్ నుంచి భద్రాచలం మీదుగా***

జునాగఢ్ – పాండురంగవురం రైల్వే ప్రాజెక్టుతో తెలంగాణలోని భద్రాద్రి కొత్త గూడెం జిల్లా, ఏపీలోని తూర్పు గోదావరి జిల్లా అభివృద్ధి చెందుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. మన దేశంలోని తూర్పుతీర ప్రాంతాలను ప్రస్తుతానికి విజయవాడ, విశాఖపట్నం, భువనేశ్వర్, కోల్‌కతా మీదుగా నడిచే రైళ్లే కవర్ చేస్తున్నాయి. ఈ కొత్త రైల్వే ప్రాజెక్టు పూర్తయితే వరంగల్ నుంచి భద్రాచలం మీదుగా బెంగాల్‌లోని అసన్‌సోల్ వరకు కొత్తగా రైల్వే నెట్‌వర్క్ అందుబాటులోకి వస్తుంది. మహానది కోల్ ఫీల్డ్ ఏరియా నుంచి మన దేశంలోని విద్యుత్ ప్లాంట్లకు విద్యుత్ సప్లై అయ్యే దూరం కూగా తగ్గిపోతుంది. ఈ రైల్వే ప్రాజెక్టు వల్ల దక్షిణ ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతాల నుంచి దక్షిణ భారతదేశ రాష్ట్రాలకు దూరం దాదావు 124 కి.మీ మేర తగ్గుతుంది. రాజమండ్ర, విశాఖపట్నం వంటి బిజీ రైల్వే కారిడార్‌లను టచ్ చేయకుండా దక్షిణాది రాష్ట్రాలతో అనుసంధానం పొందే వెసులుబాటు కలుగుతుంది.

***అంచనా వ్యయం రూ.7,383 కోట్లు***

జునాగఢ్ – పాండురంగవురం రైల్వే ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.7,383 కోట్లు. ఈ ప్రాజెక్టు వల్ల దాదావు 1 కోటి పనిదినాలు అందుబాటులోకి వస్తాయని రైల్వే శాఖ అంచనా వేస్తోంది. జునాగఢ్ – పాండురంగవురం రైల్వే లైన్ కోసం దాదావు 1697 హెక్టార్ల భూమిని సమీకరించనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 267 కోట్ల కేజీల కర్బన ఉద్గారాల విడుదల తగ్గిపోతుంది. ఈ మార్పు 10.7 కోట్ల మొక్కలు నాటిన కార్యంతో సమానం.

***రైల్వే మంత్రి ఏమన్నారంటే***

కొత్తగా మంజూరు చేసిన 8 రైల్వే ప్రాజెక్టులు పూర్తయితే దేశంలోని వివిధ ప్రాంతాల అనుసంధానం మరింత మెరుగవుతుందని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. తద్వారా మన దేశవు లాజిస్టికల్ సామర్థ్యం ఇనుమడిస్తుందన్నారు. "ఈ రైల్వే ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే వాతావరణంలోకి 767 కోట్ల కేజీల కార్బన్ డయాక్సైడ్ విడుదల తగ్గిపోతుంది. ఈ మార్పు 30 కోట్ల మొక్కలను నాటడానికి సమానం" అని రైల్వే మంత్రి చెప్పారు.

***14 జిల్లాల్లోనే ఆ 8 రైల్వే ప్రాజెక్టులు***

8 కొత్త రైల్వే ప్రాజెక్టులు ఒడిశా, మహారాష్ట్ర, ఏపీ, జార్ఖండ్, బిహార్, తెలంగాణ, బెంగాల్ రాష్ట్రాల్లో ఉన్న 14 జిల్లాలను కనెక్ట్ చేయనున్నాయి.

ఈ ప్రాంతాల్లోని రైల్వే నెట్‌వర్క్ దాదావు 900 కిలోమీటర్ల మేర పెరగనుంది. 14 జిల్లాల పరిధిలో 64 కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణం జరుగుతుంది. వీటిలో 6 జిల్లాలను యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్‌గా గుర్తించారు. ఈ జాబితాలో ఈస్ట్ సింగ్భం, భద్రాద్రి కొత్తగూడెం, మల్కాన్ గిరి, కలహండి, నబరంగాపూర్, రాయగడ ఉన్నాయి. కొత్త రైల్వే ప్రాజెక్టుల పరిధిలో 510 గ్రామాలు, 40 లక్షల జనాభా ఉందని రైల్వేశాఖ తెలిపింది.



## ఎనిమిది రైల్వే ప్రాజెక్టులు ఇవీ...

- **గునుపూర్ - థేరుబలి (కొత్త లైన్) - 73.62 కిమీ - ఒడిశాలోని రాయగడ జిల్లాలను ఈ రైల్వే లైన్ కవర్ చేస్తుంది.**
- **జునాగఢ్ - నబరంగాపూర్ - 116.21 కి.మీ - ఒడిశాలోని కలహండి, నబరంగాపూర్ జిల్లాలను ఈ రైల్వే లైన్ కవర్ చేస్తుంది.**
- **బాదాం పహర్ - కందుర్ఝర్ ఘర్ - 82.06 కి.మీ - ఒడిశాలోని కియోంఝర్, మయూర్ భంజ్ జిల్లాలను ఈ లైన్ కవర్ చేస్తుంది.**
- **బంగ్రిపోసి - గోరుమా హిసానీ - 85.60 కి.మీ - ఒడిశాలోని మయూర్ భంజ్ జిల్లాను ఈ లైన్ కవర్ చేస్తుంది.**
- **మల్కాన్ గిరి - పాండురంగాపురం (వయా భద్రాచలం) - 173.61 కి.మీ - ఒడిశా, ఏపీ, తెలంగాణలోని మల్కన్ గిరి, ఈస్ట్ గోదావరి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను ఈ లైన్ కవర్ చేస్తుంది.**
- **బురామర - చాకులియా - 59.96 కి.మీ - జార్ఖండ్, బెంగాల్, ఒడిశాలలోని ఈస్ట్ సింగ్భం, ఝార్ గ్రామ్, మయూర్ బంజ్ జిల్లాలను ఈ లైన్ కవర్ కవర్ చేస్తుంది.**
- **జాల్నా - జల్ గావ్ - 174 కి.మీ - మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లాను ఈ లైన్ కవర్ చేస్తుంది.**
- **బిక్రంశిలా - కాటారియా - 26.23 కి.మీ - బిహార్‌లోని భాగల్ పూర్ జిల్లాను ఈ లైన్ కవర్ చేస్తుంది.**

**నోట్ వీటి మీద ఈ రోజు రైల్వే శాఖ వీటిమీద వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తోంది. సంబంధిత అధికారులతో నిర్వహించే సమావేశం వివరాలు కూడా వస్తాయి. వాటిని సాయంత్రం పంపుతాను.**

# ఏపీలోనూ తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలు

## ఏర్పాటుకు ఉన్నత విద్యాశాఖ కసరత్తు

అమరావతి: తెలుగు రాష్ట్రాల్లోని విద్యాసంస్థల్లో విభజన చట్టం ప్రకారం పదేళ్లపాటు సాగిన ఉమ్మడి ప్రవేశాలకు జూన్ 2తో బ్రేక్ పడిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేసిన ఈ రెండు విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లోనే ఉన్నాయి. ఈ ఏడాది జూన్ 2నాటికి పదేళ్లు పూర్తయినందున అవి ఏపీలో సేవలను నిలిపివేశాయి. ఈ క్రమంలో పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలు తెలంగాణ ప్రాంతానికి మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేశాయి. ఈ రెండు యూనివర్సిటీలలో ఈ విద్యాసంవత్సరం వరకు ప్రవేశాలను కొనసాగించాలని ఏపీ ఉన్నత విద్యాశాఖ ఇటీవల లేఖ రాసింది. దీనిపై ఇంతవరకు తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనరాలేదు. దీంతో ఏపీలోనూ తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసేందుకు ఉన్నత విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. రెండు యూనివర్సిటీల ఏర్పాటుకు అయ్యే ఖర్చు ఎంత? మానవ వనరులు ఎంత అవసరమవుతాయి లాంటి అంశాలను ఉన్నత విద్యాశాఖ లెక్కలోకి తీసుకుంటుంది.

***తెలుగు వర్సిటీకి ఖర్చు 50 కోట్లు***

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి ఏపీలో శ్రీశైలం, కూచిపూడి, రాజమహేంద్రవరంలలో పీఠాలు ఉన్నాయి. వీటిద్వారా 200 మంది విద్యార్థులు వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారు. రాజమహేంద్రవరంలో ఉన్న కేంద్రానికి దాదావు 35 ఎకరాల స్థలం ఉంది. అక్కడ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తే బాగుంటుందనేది ప్రభుత్వ యోచనగా తెలుస్తోంది. ఏపీలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలంటే దాదావు 50 కోట్ల వరకు ఖర్చవుతుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని వర్సిటీలో ఉన్న కోర్సులన్నింటినీ ప్రారంభించాలంటే 72 బోధన పోస్టులు, 115 బోధనేతర పోస్టులు భర్తీచేయాల్సి ఉంటుంది.

***అంబేద్కర్ వర్సిటీకయ్యే ఖర్చు 60 కోట్ల పైమాటే..***

ఏపీలో కొత్తగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి రూ.63.85 కోట్లకు పైగా నిధులు అవసరమవుతాయిని ప్రభుత్వం అంచనా వేస్తోంది. వర్సిటీలో 50 బోధన పోస్టులు, 68 బోధనేతర పోస్టులు అవసరమవుతాయి. ఇప్పటికిప్పుడు యూనివర్సిటీ ప్రారంభించాలంటే.. అద్దె భవనంలో ఏర్పాటు చేసి, నిర్వహించాల్సి ఉంటుంది. సార్వత్రిక విశ్వవిద్యాలయం తరవున ఏపీలో 76 దూర విద్య కేంద్రాలు ఉన్నాయి. డిప్లొమా, డిగ్రీ, పీజీ కోర్సుల్లో కలిపి ప్రస్తుతం లక్షన్నర మంది చదువుతున్నారు. ఏటా సుమారు 16 వేల మంది ప్రవేశాలు పొందుతున్నారు. ఫీజుల రూపంలోనే వర్సిటీకి ఏపీ నుంచి రూ.21 కోట్ల వరకు ఆదాయం సమకూరుతోంది. ఏపీ స్టడీ సెంటర్లలో పని చేస్తున్న సిబ్బందికి జీతాల కింద రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.5.40 కోట్ల వరకు చెల్లిస్తోంది.

ఆలస్యరుసుముతో దరఖాస్తుకు ఆగస్టు 19 వరకు అవకాశం..



తెలంగాణ ప్రాంతానికి సంబంధించి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2024–25 విద్యాసంవత్సరానికి దూరవిద్య కేంద్రం ద్వారా నిర్వహించే కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన దరఖాస్తు గడువు ఆగస్టు 9తో ముగిసింది. అయితే రూ.100 ఆలస్య రుసుముతో ఆగస్టు 19 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు. దీనిద్వారా డిగ్రీ, పీజీ డిగ్రీ, పీజీ డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. అభ్యర్థులు దరఖాస్తు ఫీజుగా రూ.500 చెల్లించాల్సి ఉంటుంది.

# సోమశిల పట్టించుకోనందునే వైసీపీకి రాజీనామా

## దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి



అమరావతి : ఏపీలో వైసీపీ ప్రభుత్వం నీటి పారుదల ప్రాజెక్టులను పట్టించుకోక నిర్వీర్యం చేసిందని దేవదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా సోమశిల ప్రాజెక్టు గురించి నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు విన్నవించినా నిర్లక్ష్యం చేసినందుకు తాను వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరానని స్పష్టం చేశారు. శనివారం నెల్లూరు జడ్పీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో చాలా పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని, ఎమ్మెల్యేలతో కలసి స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ముందుకు వస్తే, ఆ పనులను పూర్తి చేయడానికి ఎన్డీఏ కూటమి సిద్ధంగా ఉందని వివరించారు. సోమశిలకు వరద వచ్చి సోమేశ్వర ఆలయం కొట్టుకుపోతే, జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. సోమశిల ప్రాజెక్ట్ హైలెవల్ కెనాల్ పనులను ఎందుకు నిలిపివేసిందో తెలుపాలని డిమాండ్ చేశారు . పోలవరాన్ని () త్వరలో పూర్తి చేసి ఏపీని సస్యశ్యామలం చేసేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు.

స్థానిక సంస్థలకు ఇంకా రెండున్నారేళ్లు సమయం ఉందని, రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తామని ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. పెన్షన్ల పంపిణీ వలంటరీ వ్యవస్థ ఉంటేనే సాధ్యమవుతుందని జగన్ ప్రభుత్వంలో చెప్పారని, కూటమి ప్రభుత్వం వలంటరీ వ్యవస్థతో పనిలేకుండానే ఫించన్లు పంపిణీ చేస్తుందని స్పష్టం చేశారు.

# చంద్రబాబు హయాంలోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బీజం

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు




హైదరాబాద్: చంద్రబాబు హయాంలోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బీజం పడిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. అప్పుడు ఇంత భూమి ఎందుకు కేటాయించారని పలువురు విమర్శలు చేశారన్నారు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ వీక్ నిర్వహించారు. కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ.. చంద్రబాబు దూరదృష్టితోనే శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చిందని చెప్పారు. తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును పరిశీలిస్తామన్నారు. విమానాశ్రయాల భద్రతలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రయాణికులు సైతం విమానాశ్రయాల్లో తనిఖీలు, భద్రత పట్ల అవగాహన కలిగి ఉండి.. భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలువునిచ్చారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కేంద్రమంత్రి సూచించారు.

# హైదరాబాద్‌లో గ్రీన్ డేటా సెంటర్

**● ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్ భారీ పెట్టుబడులు ● ఏఐ ఆధారిత నెక్స్ట్ జెన్ సేవలను అందించే లక్ష్యం ● దశలవారీగా దాదాపు రూ.3350 కోట్ల పెట్టుబడులు**

తెలంగాణ బ్యూరో , ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు భారీగా స్పందన లభించింది. ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. ఇప్పటికే 11 కంపెనీలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. పలు సంస్థలు ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు, వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు అంగీకరించాయి. తాజాగా ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ లో 400 మిలియన్ డాలర్లు (దాదావు రూ.3350 కోట్లు) పెట్టుబడులకు సిద్ధపడింది. హైదరాబాద్‌లో నెక్స్ట-జనరేషన్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్– పవర్డ్ గ్రీన్ డేటా సెంటర్ నిర్మించనున్నట్లు ప్రకటించింది. దశలవారీగా ఈ పెట్టుబడులు పెట్టనున్నట్లు తెలిపింది. అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సంస్థ సీఈవో, ఛైర్మన్ వెంకట్ బుస్సా సమావేశమయ్యారు. అనంతరం తెలంగాణలో తమ విస్తరణ ప్రణాళికలతో పాటు భారీ పెట్టుబడులను కంపెనీ ప్రకటించింది. గత ఏడాది ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్ దాదావు రూ.400 కోట్ల పెట్టుబడులకు తమ వార్షిక ప్రణాళికను ప్రకటించింది. ఇప్పుడు తమ ప్రణాళికలను భారీగా విస్తరించింది. 100 మెగావాట్ల అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ ను స్థాపించాలని నిర్ణయం తీసుకుంది. దీనికి దాదావు రూ.3350 కోట్ల పెట్టుబడులకు సిద్ధపడింది. ఈ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఏఐ ఆధారిత గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవటం సంతోషంగా ఉందన్నారు. దీంతో భారీగా ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. అరమ్ ఈక్విటీ పార్టనర్స్ సంస్థ కొత్త డేటా సెంటర్ ఏర్పాటును మంత్రి శ్రీధర్‌బాబు స్వాగతించారు. ఇప్పటికే డేటా సెంటర్ హబ్‌గా ఎదుగుతున్న హైదరాబాద్ కు ఈ పెట్టుబడులు మరింత వృద్ధిని తెచ్చిపెడుతాయని అన్నారు.

## త్వరలో తెలంగాణ తెదేపా అధ్యక్షుడి నియామకం



**● పార్టీ బలోపేతం, సభ్యత్వాల నమోదుపై నేతలతో బాబు చర్చలు ● అన్నింటినీ తట్టుకొని నిలబడ్డాం మళ్లీ నిలబెడతాం ● ఏపీలో ఐదేళ్ల విధ్వంసాన్ని సరి చేయడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాం**

**ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఐదేళ్ల విధ్వంసాన్ని సరి చేయడానికి తీవ్రంగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన తెలంగాణ ముఖ్యనేతల సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. తెలంగాణలో పార్టీ బలోపేతం, సభ్యత్వాల నమోదుపై చర్చించారు. నాలుగు దశాబ్దాల్లో పార్టీ ఎత్తుపల్లాలు, విజయాలను ప్రస్తావించిన ఆయన అన్నింటినీ తట్టుకొని నిలబడ్డామని గుర్తు చేశారు. చాన్నాళ్లయింది. అందరినీ చూసేందుకు వచ్చా. పార్టీ కోసం కష్టపడ్డ వారికి నేను రావడం ఉత్సాహాన్నిస్తుంది. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని అభిమానులు, కార్యకర్తలు కోరుతున్నారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో గత ఎన్నికల్లో పోటీ చేయలేదు, అధ్యక్షుడిని నియమించలేదు. ఇక్కడి ప్రజల మనోభావాలను గౌరవిస్తా. పార్టీని ఎలా బలోపేతం చేయాలి, కార్యకర్తలకు ఎలా అందుబాటులో ఉంచాలో ఆలోచిస్తా. త్వరలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని నియమిస్తా. ఒకప్పుడు తెలంగాణలో తెలుగుదేశం బలమైన పార్టీ.. కొన్ని కారణాల వల్ల బలహీనమయ్యాం. సామరస్యంగా మంచి వాతావరణంలో రెండు రాష్ట్రాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని చంద్రబాబు వివరించారు.

## 12న ఎయిడ్స్‌పై మీకు తెలుసా ప్రచార కార్యక్రమం



అమరావతి .. హెచ్‌ఐవి మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రెండు నెలలపాటు నేకో నేతృత్వంలో మీకు తెలుసా రాష్ట్రస్థాయి ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్ కార్యక్రమాన్ని 12న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఎ. సిరి విజయవాడలో ప్రారంభించనున్నారు. ఇందుకోసం ఎపిశాక్స్ అధికారులు అన్ని ఏర్పాట్లూ చేశారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది. రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో భాగంగా ఈనెల 12న ఉదయం 8 గంటలకు సిద్ధార్థ ఆర్ట్స కాలేజీ నుండి భారీగా నిర్వహించే ర్యాలీ కార్యక్రమాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభిస్తారు. అనంతరం కాలేజీ ఆడిటోరియంలో నిర్వహించే మీకు తెలుసా సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ గుమ్మళ్ల సృజన, ప్రజా ప్రతినిధులు, ఎపి శాక్స్ అధికారులు పాల్గొంటారు. జిల్లా స్థాయిలో కూడా ర్యాలీలు నిర్వహిస్తారు. ప్రముఖులు, విద్యావేత్తలు, ఉద్యోగులు, కమ్యూనిటీ ఛాంపియన్లు, విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీల్లో పాల్గొంటారు. జనాభాలో హెచ్ ఐవి మరియు సుఖ వ్యాధులు(ఎస్టీఐ) ల గురించి పరిజ్ఞానం, అవగాహన పెంపొందించడానికీ, సురక్షిత పద్ధతులు టించడానికీ, హెచ్ ఐవి ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్ ఐవి పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నేకో ఆదేశాలకనుగుణంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అవగాహనా కార్యక్రమాల్ని చేపడతారు. రాష్ట్రంలో ఉన్న అంబుడ్స్మన్ మరియు కంప్లైట్స్ ఆఫీసరు లకు శిక్షణా కార్యక్రమాల్ని రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తారు. హెచ్‌ఐవి మరియు ఎయిడ్స (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు –2017 సక్రమంగా అమలయ్యేలా వారికి అవగాహన కల్పిస్తారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం నాదే

### మాజీ మంత్రి బొత్స ధీమా




అమరావతి : ఉమ్మడి విశాఖ జిల్లాలో త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను విజయం సాధిస్తానని మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు బొత్స సత్యనారాయణ ధీమాను వ్యక్తం చేశారు. శనివారం విశాఖ కార్పొరేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఈనెల 12న నామినేషన్ వేయనున్నట్లు వెల్లడించారు. పోలింగ్ వరకు తమ వ్యూహం ఎవరికి అంతు పట్టదని అన్నారు. విశాఖలో వైసీపీకి సంపూర్ణ మెజారిటీ ఉందని అన్నారు. కూటమి ఎన్ని అడ్డంకులు సృష్టించినా తన విజయాన్ని ఎవరూ ఆపలేరని పేర్కొన్నారు. వైసీపీ కి 620 పైగా ఓట్లు ఉన్నాయని, టీడీపీ కి 200 ఓట్ల బలం మాత్రమే ఉందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపించారు. మాజీ మంత్రి కన్నబాబు మాట్లాడుతూ కూటమికి ఈ ఎన్నికల్లో బలం లేకున్నా పోటీ చేస్తుందని, దొడ్డిదారిన ప్రలోభాలకు గురిచేసి గెలిచేందుకు కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ గెలిస్తే కౌన్సిల్‌లో ప్రజా సమస్యలపై గొంతు విప్పుతారని అన్నారు.

## భవిష్యత్తులో మరిన్ని ప్రమాదకర కరోనా వేరియంట్స్..

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కరోనా మరుగున పడిందన్న అలసత్వంతో ఉన్న వారికి ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజాగా కీలక హెచ్చరిక చేసింది. 84 దేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నట్టు తెలిపింది. మరిన్ని ప్రమాదకర వేరియంట్లు ఉనికిలోకి వచ్చే అవకాశం కూడా ఉందని హెచ్చరించింది. కొవిడ్ ఇప్పటికీ మన మధ్యలోనే ఉంది. పలు దేశాల్లో వ్యాప్తిలో ఉంది. 84 దేశాల్లో కరోనా టెస్టుల్లో పాజిటివ్ ఫలితాల శాతం పెరుగుతున్నట్టు మా సర్వేలో తేలింది. ప్రపంచవ్యాప్తంగా సగటు పాజిటివిటీ 10 శాతంగా ఉన్నప్పటికీ ఐరోపాలో ఇది 20 శాతానికి పైనే ఉంది. గత కొన్ని వారాలుగా పలు దేశాల్లో కొవిడ్ కేసులు పెరిగాయి, ఒలింపిక్స్‌లో కనీసం 40 శాతం మంది క్రీడాకారులు కరోనా టెస్టుల్లో పాజిటివ్‌గా తేలారు అని డబ్ల్యూహెచ్‌ఓ అంటువ్యాధుల నిపుణురాలు డా. వాన్ ఖెర్కోవ్ పేర్కొన్నారు. కరోనా బారిన పడే అవకాశాలు తగ్గేలా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని డా. ఖెర్కోవ్ సూచించారు. కరోనా సోకే అవకాశం ఎక్కువగా ఉన్న వారు టీకా తీసుకోవాలని సూచించారు. అయితే, టీకా తయారీదారుల సంఖ్య తగ్గడంతో కరోనా వ్యాక్సిన్ లభ్యత కొంత తగ్గిందని ఆమె అన్నారు. కానీ, కొవిడ్ టీకా అవసరం ఇప్పటికీ ఉందని ఆమె స్పష్టం చేశారు.

# ఏపీ జలాశయాలకు భారీగా వరద ప్రవాహం



● నిండుకుండలా దర్శనం ఇస్తున్న ప్రకాశం బ్యారేజీ, శ్రీశైలం రిజర్వాయర్

అమరావతి : ఏపీలోని పలు జలాశయాలు నిండుకుండలా దర్శనం ఇస్తున్నాయి. ప్రకాశం బ్యారేజీ , శ్రీశైలం రిజర్వాయర్ లకు వరద ఉధ్ధృతి కొనసాగుతుంది. ప్రకాశం బ్యారేజీకి 2,61,307 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండగా 50 గేట్లు 6 అడుగులు, 20 గేట్లు 5 అడుగుల మేర ఎత్తి 2,46,950 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి కాల్వలకు 14,357 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. శ్రీశైలం జలాశయం 10 గేట్లు 14 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు 2,86,919 క్యూసెక్కులు ఇన్ ఫ్లోగా వస్తుండగా, 4,11,236 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.50 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 202.0439 టీఎంసీలకు చేరుకుంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి నీటిని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు విడుదల చేయడంతో సాగర్కు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుకుంటోంది. ప్రాజెక్టు నుంచి 26 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 16 గేట్లు పదిఅడుగుల మేర, 10 గేట్లు 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# జగన్ ఐదేళ్ల రాక్షస పాలనను తరిమికొట్టిన ప్రజలు

● ఎన్డీఏ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారు రాష్ట్రంలో నిధులు కొరత ఉన్నా అభివృద్ధి, సంక్షేమం ఆగదు

● రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు



ఏలూరు, సూర్య బ్యూరో : పశ్చిమగోదావరి జిల్లాలోని యలమంచిలి మండలం గంగడపాలెం గ్రామంలో రూ. 10 లక్షలతో సిసి రోడ్డుకు శంకుస్థాపన, రూ 12 లక్షలతో వుట్ పాత్ బ్రిడ్జి ప్రారంభోత్సవం, మట్లపాలెం గ్రామంలో రూ 10 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన. ఉన్నత పాఠశాలలో మీటింగు హాలుకు రూ 20 లక్షలతో శంకుస్థాపన.నార్ని మెరక గ్రామంలో సీసీ రోడ్డుకు రూ 10 లక్షలతో శంకుస్థాపన. వడ్డీ లంక గ్రామంలో రూ 10 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన పనులకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లా డుతూ జగన్ అయిదు ఏళ్ల రాక్షస పాలన పోయిందని ఒక మంచిలేదు, స్వతంత్రం గాని నవ్వుగాని లేదన్నారు. రాష్ట్రంలో 14 లక్షలు కోట్లు అప్పులు తెచ్చి, పక్కదారి మళ్లించి, ఖజానా ఖాళీ చేశారని మంత్రి అన్నారు.తెలుగుదేశం, బిజెపి, జనసేన ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అవకాశం ఇచ్చారని మంత్రి తెలిపారు. శనివారం నాలుగు గ్రామాల్లో ఆరు పనులకు రూ 72 లక్షలు పనులకు శ్రీకారం చుట్టామన్నారు. తెలుగు జాతికి భవిషత్తు, భావితరాలు వారికి మంచి భవిషత్తు అందిస్తామని మంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛను ఒకేసారి పెంచి, మూడు నెలలు ఏరియర్సు కలిపి రూ 7 వేలు ఇంటికి వచ్చి అందజేసాము. రూ 3 వేలు పింఛను రూ 4 వేలు, దివ్యాంగులకు రూ 3 వేలు నుండి 6 వేలు పెంచి అందజేసామని మంత్రి తెలిపారు.

గత ప్రభుత్వం వెయ్యి రూపాయిలు పెంచడానికి అయిదు ఏళ్లు సమయం పట్టిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ఇంటికి వచ్చి పెన్షన్ అందజేశారన్నారు. జగన్ ఐదు ఏళ్లలో ఒక్క డియస్సి గాని మెగా డియస్సి లేదని ఒక్క టీచరు పోస్టు ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో ఏడు డియస్సి ఇచ్చి 1 లక్షా 75 వేలు ఉపాధ్యాయులు పోస్టులు ఇచ్చామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తొలి సంతకం డీఎస్సీ 16,500 పోస్టులకు మంజూరు చేశామని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో లిక్కరు, గనులు, విలువైన భూములు అన్ని అమ్ముకున్నారని, మరలా ప్రభుత్వం ఏర్పడితే అమ్ముకోటానికి ఏమీ లేదని ల్యాండు టైటిలింగు తెచ్చి ప్రజలు ప్రైవేటు భూములు కొల్లగొడటానికి ప్లాన్ వేశారన్నారు. మన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ల్యాండు టైటిలింగు యాక్టును ఒక సంతంలో ముఖ్యమంత్రి రద్దు చేసారన్నారు. ఆగస్టు 15 నుండి రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు తెలుస్తున్నామని,



నిరుపేదకు కేవలం 15 రూపాయలకు మూడు పూటలు కడుపునిండా భోజనం చేయవచ్చునని తెలిపారు. సభలు సమావేశాలకు వచ్చినప్పుడు భారీ దండలు, బొకేలు, పూలదండలు వేయవద్దని, వాటి స్థానంలో కూరగాయలు, నిత్యవసర సరుకులు ఇవ్వాలని అవి నిరుపేదలకు అందజేస్తే వారి కుటుంబానికి ఒకరోజు భోజనం సమకూర్తుందని ప్రతి ఒక్కరు మంచి మనసుతో గమనించాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్చి తహశీల్దారు బాజీ సత్యనారాయణ, పంచాయతీ రాజ్ డిఇ కె.దుర్గా స్వామి నాయుడు, ఏఈ వర్దనపు శ్యాంబాబు, గ్రామ సర్పంచులు మల్లాడి ఉమా మహేశ్వరి, చల్లా వెంకట నాగ లక్ష్మి, వలవల లక్ష్మి, ఆడబాల చిట్టిబాబు, నాయకులు జీవి, పెచ్చేట్టి బాబు, మామిడిశెట్టి పెద్దిరాజు, పెనుమత్స రామభద్ర రాజు, జిల్లెళ్ళ రత్నరాజు,బోణం నాని, బొప్పన హరి కిషోరు, మాత రత్నం రాజు, పీతల శ్రీను వాసు, కడలి గోపాల రావు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 12న ఎయిడ్స్‌పై మీకు తెలుసా ప్రచార కార్యక్రమం

● ర్యాలీని ప్రారంభించనున్న ఎపి శాక్స్ పీడీ డాక్టర్ ఎ. సిరి ఐఎఎస్

● రాష్ట్ర స్థాయి ప్రచార కార్యక్రమానికి ఎపి శాక్స్ అధికారులు ఏర్పాట్లు పూర్తి

● రెండునెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేసే చర్యలు



అమరావతి బ్యూరో ప్రతినిధి: హెచ్ఐవి లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రెండు నెలలపాటు నేకో నేతృత్వంలో మీకు తెలుసా రాష్ట్రస్థాయి ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్ కార్యక్రమాన్ని 12న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఎ. సిరి విజయవాడలో ప్రారంభించనున్నారు. ఇందుకోసం ఎపిశాక్స్ అధికారులు అన్ని ఏర్పాట్లూ చేశారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది. రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో భాగంగా ఈనెల 12న ఉదయం 8 గంటలకు సిద్ధార్థ ఆర్ట్స కాలేజీ నుండి భారీగా నిర్వహించే ర్యాలీ కార్యక్రమాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభిస్తారు. అనంతరం కాలేజీ ఆడిటోరియంలో నిర్వహించే మీకు తెలుసా సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ గుమ్మళ్ల సృజన, ప్రజా ప్రతినిధులు, ఎపి శాక్స్ అధికారులు పాల్గొంటారు. జిల్లా స్థాయిలో కూడా ర్యాలీలు నిర్వహిస్తారు.

ప్రముఖులు, విద్యావేత్తలు, ఉద్యోగులు, కమ్యూనిటీ ఛాంపియన్లు, విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీల్లో పాల్గొంటారు. జనాభాలో హెచ్ ఐవి మరియు సుఖ వ్యాధులు(ఎస్టీఐ) ల గురించి పరిజ్ఞానం, అవగాహన పెంపొందించడానికీ, సురక్షిత పద్ధతులు టించడానికీ, హెచ్ ఐవి ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్ ఐవి పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నేకో ఆదేశాలకనుగుణంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అవగాహనా కార్యక్రమాల్ని చేపడతారు. రాష్ట్రంలో ఉన్న అంబుడ్స్మన్ కంప్లైట్స్ ఆఫీసరు లకు శిక్షణా కార్యక్రమాల్ని రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తారు. హెచ్ఐవి మరియు ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 సక్రమంగా అమలయ్యేలా వారికి అవగాహన కల్పిస్తారు. సంబంధిత ఇతర శాఖల ప్రతినిధులతో ఇప్పటికే ఎపి శాక్స్ అధికారులు సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి సంస్థలలో హెచ్ఐవి గురించి ప్రణాళికాబద్ధంగా అవగాహన కల్పించే విధంగా తర్ఫీదు నిచ్చారు.

# ఉచిత ఇసుక విధాన అమలు ప్రభుత్వ లక్ష్యం

● అధికారులు సమన్వయంతో పనిచేయాలి ● ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్‌లు సహకారం అందించాలి ● కేవలం వినియోగదారుడు రవాణా ఖర్చులు మాత్రమే చెల్లించాలి ● మైన్స్ శాఖలో పూర్తి స్థాయిలో ప్రక్షాళన చెయ్యడం జరుగుతోంది ● తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరు ● మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ఆశయంతో ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమలు చేస్తున్న దృఎష్ట్యా వాటిని ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకుని వెళ్ళే బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ఎక్సైజ్, మైన్స్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.శ నివారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇసుక సరఫరా విధానం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర తో పాటు మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, ఎస్పి డి. నరసింహ కిశోర్, ఎమ్మెల్యే లు గోరంట్ల బుచ్చయ్య చౌదరి , బత్తుల బలరామ కృఎష్ణ , ముప్పిడి వేంకటేశ్వర రావు, ఆదిరెడ్డి శ్రీనివాస్, ఇంచార్జీ జెసి జి నరసింహులు, మైన్స్ ఏ డి ఎమ్. సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ సి ఈ వుల్లా రావు, ఎస్ ఈ ఎస్. శ్రీనివాస రావు, డి ఎల్ ఎస్ ఏ సభ్యులు , లారీ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 47 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ పాయింట్ వద్ద, 71 లక్షల మెట్రిక్ టన్నుల డి సిల్టేషన్ పాయింట్ ఉచిత ఇసుక అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పాలసిపై కొంత ప్రజల్లో అపోహలు ఉన్నాయి, వాటినీ పరిష్కారం చెయ్యాల్సి ఉందన్నారు. ఇప్పుడు నిర్మాణాలు చేపట్టి నిర్మాణ రంగ పురోగతిలో ఉండడం జరుగుతోందని తెలిపారు. అదే సమయంలో ఈ రంగంలో ఆధారపడ్డ వారి జీవన భృఎతి కూడా దృఎష్టిలో ఉంచుకొవడం జరిగిందన్నారు. లారీ అసోసియేషన్ సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఒకటి రెండు నెలలు వేచి ఉంటే మీకు ప్రయోజనం చేకూరేలా సానుకూల నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. అంత వరకు మీరు వేచి ఉండే దోరణి లో ఉండాలని కోరారు. తూర్పు గోదావరి జిల్లా పరిసర ప్రాంతాల నుంచి డిమాండ్ రావడం వల్ల ఇసుక డిమాండ్ రావడం గుర్తించామన్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న ధరల కు అనుగుణంగా వినియోగ దారులకు ఇసుక అందించాలన్నదే మన ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఏడాదికి రాష్ట్రంలో 3 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుత సీజన్ లో కోటి మెట్రిక్ టన్నుల అవసరంగా కాగా ప్రస్తుతం ఆమేరకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పేదలకు, ఇళ్ళ నిర్మాణం చేసే వారికీ ఇసుకని అందుబాటులోకి తీసుకుని వెళ్ళే క్రమంలో వాస్తవ పరిస్థితికి అనుగుణంగా లభ్యత ఉండెలా చర్యలు తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఉచితంగా వినియోగ దారులకు ఇసుకను అందించాలనే ఉన్నత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి, ఆమేరకు కేబినెట్ లో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కేవలం ఆపరేషనల్ ఖర్చులను మాత్రమే వసూలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో ఉచిత ఇసుక విధాన అమలు తీరు, డి ఎల్ ఎస్ ఎ లో తీసుకున్న నిర్ణయాలను వివరించారు. సమర్ధవంతంగా ఇసుక రవాణా చేసేందుకు మూడు బృఎందాలు అధ్వర్యంలో రిజిస్ట్రేషన్ , లోడింగ్, విజిలెన్స్ ప్రక్రియను పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి,ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర రావు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తదితరులు ప్రసంగించారు.

## గుంటూరులో భారీగా గంజాయి స్వాధీనం

ఐదుగురి అరెస్ట్



గుంటూరు: గుంటూరు జిల్లాలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మంగళగిరి మండలం కాజా టోల్ గేట్ వద్ద సెబ్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో విశాఖ నుంచి తమిళనాడుకి రెండు కార్లలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న వాహనాల్ని పోలీసులు సీజ్ చేశారు. ఐదుగురు నిందితులను అదువులోకి తీసుకుని, వీరి వద్ద నుంచి 230 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడులోని వివిధ ప్రాంతాలకు చెందిన ఐదుగురు వ్యక్తులు గత కొంతకాలంగా విశాఖ నుంచి గంజాయి తీసుకొస్తున్నట్లు సెబ్ అధికారులు తెలిపారు. శనివారం తమకు గంజాయి తరలిస్తున్నట్లు పక్కా సమాచారం అందడంతో దాడులు నిర్వహించినట్టు చెప్పారు.

# మరో నాలుగేళ్లు జల్ జీవన్ మిషన్ పథకం



● బాలశౌరి ప్రతిపాదనకు కేంద్రం నుంచి సానుకూల స్పందన

● ప్రతీ ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటుకు అవకాశం

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ పథకం మరో నాలుగేళ్లు కొనసాగే అవకాశం ఉంది. పార్లమెంట్ సమావేశాల్లో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు బాలశౌరి ఈ పథకం అమలు ప్రాధాన్యతను వివరించడంతోపాటు ప్రతీ ఒక్కరికి మంచినీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాలంటే పథకం గడువు కాలం పొడగించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ పథకం కింద ఎంతమందికి మంచినీటి కుళాయి కనెక్షన్లు ఇచ్చాము..ఎంతమందికి ఇవ్వాల్సి ఉంది..అందుకు సమయం సరిపోతుందా లేదా అనే అంశాలపై సవివరంగా బాలశౌరి వివరించారు. అధికార పార్టీ సభ్యుడైనప్పటికీ కేంద్ర ప్రభుత్వంపై అమలు చేస్తున్న పథకంలోని లోటుపాట్లను వివరించడంతో మిగిలిన సభ్యులు కూడా హర్షం వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగం కారణంగా కేంద్ర ప్రభుత్వం పథకం అమలు కాలాన్ని పెంచడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. వాటి వివరాలు ఇవి. శుక్రవారం జల్ జీవన్ మిషన్ పథకంపై చర్చ జరిగింది. మిగిలిన సభ్యులు పథకం అమలోని చిన్నపాటి ఇబ్బందులను వివరిస్తే...అధికార సభ్యుడైనప్పటికీ పథకం అమలులోని లోపాలను ఎత్తిచూపారు. అందరికీ మంచి నీటి సరఫరా చేయాలంటే కేంద్రం కొన్ని విధానాలు మార్చాలని సూచించారు. ఆ సూచనలపై కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. **పథకం వివరాలు ఇవి..** దేశంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకాన్ని చేపడుతున్న విషయంతెలిసిందే. ఈ పథకం కింద ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఇవ్వాలన్నది కేంద్రం ఆలోచన. అయితే ఇలా చేయడంవల్ల క్షేత్రస్థాయిలో ఏర్పడే సమస్యను గుర్తించిన మచిలీపట్నం ఎంపీ ఈ విషయాన్ని కేంద్రం దృఎష్టికి తీసుకెళ్లారు. దేశవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ 78 శాతం పూర్తయితే కృఎష్ణా జిల్లాలో మాత్రం కేవలం 59 శాతమే పూర్తయ్యిందని ఎంపీ బాలశౌరి తెలియజేశారు. అంటే ఇప్పటివరకు తన సొంత జిల్లాలోని మొత్తం 3 లక్షల 75 వేల ఇళ్లకు గాను 2.2 లక్షల ఇళ్లకు మాత్రమే మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని చెప్పారు. ఇంకా లక్షన్నరకు పైగా ఇళ్లకు మంచినీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఆ ఇళ్లకు కూడా జల్ జీవన్ మిషన్ కింద నల్లా కనెక్షన్లు ఇవ్వాలని జనసేన ఎంపీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే ఈ మిషన్ పథకాన్ని 2024లో అంటే ఈ ఏడాదిలో పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది... కానీ ఈ లక్ష్యం ఎక్కడా నెరవేరలేదన్నారు. కాబట్టి మరిన్ని నిధులు సమకూర్చి కనీసం రాబోయే నాలుగైదేళ్లు కొనసాగించాలని సూచించారు. ఈ మిషన్ లక్ష్యాన్ని పూర్తిచేసి ప్రతి కుటుంబానికి ఒక కుళాయి ఏర్పాటు చేయాలని సూచించారు. తన సొంత జిల్లా ప్రజల దాహార్తి తీర్చేలా ఈ పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలని ఎంపీ బాలశౌరి లోక్ సభ వేదికగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన సూచనలపై కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది.

## ఎప్పుడైనా నన్ను చంపేస్తారు

● రాజకీయ ప్రత్యర్థులతో వాణి చేతులు కలిపింది

● రాజకీయ ప్రత్యర్థులు నాపై ఎప్పుడైనా వేటు వేస్తారు

● నన్ను ఎప్పటి నుంచో కుటుంబ సభ్యుడిలా చూడటం మానేశారు

● ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆరోపణలు

టెక్కలి.... గురు శుక్రవారాలు తనపై దాడికి వచ్చినట్టే కుమార్తెలు, వాణి వచ్చారని ఆరోపించారు దువ్వాడ శ్రీనవాస్. తనను ఎప్పుడూ తనవైపు చూడని తనతో మాట్లాడని వాళ్లు కూడా అర్ధరాత్రి వచ్చారని అన్నారు. తను ఎప్పుడైనా చంపేందుకు చాలా మంది సిద్ధంగా ఉన్నారని ఇప్పటికే చాలా మంది వార్నింగ్ కూడా ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. తాను చాలా మందిపై విమర్శలు చేశానని వాళ్లంతా తనను టార్గెట్ చేసుకుంటారని కూడా తెలుసు అన్నారు శ్రీనివాస్. తన కుటుంబం, తాను విమర్శలు చేసిన వాళ్లు, తన రాజకీయ ప్రత్యర్థులు తనను చంపేందుకు సిద్ధమవుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఇందులో ఎవరైనా వేటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తనకు ప్రమాదం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు చెప్పుకొచ్చారు. తన స్వీయ రక్షణ కోసం తుపాకీ ఇవ్వాలని పోలీసులకు రిక్వస్ట్ పెట్టుకున్నట్టు వెల్లడించారు. ఇప్పటి వరకు పోలీసులు చర్యలు తీసుకోలేదని వివరించారు. ఈ పరిస్థితుల్లోనే గురువారం రాత్ర తన కుమార్తెలు తన ఇంటికి వచ్చారని తెలిపారు. ఓ తండ్రి వద్దకు కుమార్తెలు ఇలా హంగామా చేసి వస్తారా అని ప్రశ్నించారు. ఊరేగింపుగా ఏదో గొడవకు వెళ్తున్నట్టుగా టీడీపీ నేతలను వెంటబెట్టుకొని వచ్చారని ఆరోపించారు. వారి చేతుల్లో ఆయుధాలు, కారప్పొడి కూడా ఉన్నాయని తెలిపారు. తనపైదాడి జరుగుతుందని గ్రహించే బయటకు రాలేదని వివరించారు. కుమార్తెలు రావడానికి తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పిన దువ్వాడ వాణి శుక్రవారం వచ్చి మళ్లీ హడావుడి చేయడం ఏంటని ప్రశ్నించారు దువ్వాడ శ్రీనివాస్. అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి తనకు ప్రాణ హాని తలపెట్టేందుకు యత్నించారని ఆరోపించారు. అప్పట్లో డంబెల్తో కొట్టి చంపేందుకు యత్నించిన వాణి ఇప్పుడు కూడా అదే పని చేయడానికి సిద్ధపడ్డారని తెలిపారు. తన ఆస్తులు, రాజకీయ భవిష్యత్ లాగేసుకున్న వాళ్లకు తనతో పనేంటి అని ప్రశ్నించారు. చాలా కాలంగా తనను వాళ్ల ఇంటికి రానివ్వడం లేదని ఎన్నికల టైంలో కూడా రానివ్వకపోవడంతో కారులోనే పడుకున్నానని చెప్పారు. తనతోపాటు తన కుటుంబాన్ని కూడా ఎప్పుడూ గౌరవించలేదని తన తల్లి వస్తే రోడ్డుపైనే మాట్లాడాల్సి వచ్చిందన్నారు. ఇలాంటివి బయటకు చెబితే పరువు పోతుందని అందుకే ఇన్నాళ్లూ గుట్టుగా ఉండిపోయానని ఇప్పుడు ఆమె ఇంత రచ్చ చేసిన తర్వాత కొన్ని బయట పెట్టక తప్పడం లేదన్నారు.

# ఏపీ బాహుబలి చంద్రబాబు

● ఏపీ అంటే అమరావతి, పోలవరం అని బాబు చెబుతున్నారు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: నాలుగోసారి రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు సీఎం కావడం సంతోషంగా ఉందని మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్ అన్నారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 50 ఏళ్ల క్రితం చంద్రబాబు నాయుడు ఈ స్థాయికి ఎదుగుతాడని నేనూహించలేదన్నారు. . ఢిల్లీలో అందరూ చంద్రబాబును బాహుబలి అంటారని, ప్రతికూల పరిస్థితులను కూడా తనకు అనుకూలంగా మార్చుకునే శక్తి, సహనం అయనకు ఉన్నాయని చెప్పారు. ఇందిరా గాంధీ ఆశీస్సులతో అంజయ్య క్యాబినెట్లో చంద్రబాబు మంత్రి అయ్యారని, ఆంధ్రప్రదేశ్ అంటే ఏపీ అంటారు. కానీ చంద్రబాబు మాత్రం పొద్దున లేస్తే, రాత్ర వరకు ఏపీ అంటే అమరావతి పోలవరం అంటారన్నారు. కుప్పం, తిరుపతి అభివృఎద్ధి గురించి చంద్రబాబునాయుడు ఆలోచించడం లేదన్నారు..40 ఏళ్ల క్రితం కుప్పం ఎలా ఉందో ఇప్పటికీ అలానే ఉందని, కుప్పం రైల్వే స్టేషన్ కి పోతే, కుప్పం ఏమీ అభివృఎద్ధి చెందిందో తెలుస్తుందన్నారు. వందలు కాదు, వేల మంది రైలు ఎక్కేవారు... దిగేవారి దృఎశ్యాలు మన కంటికి ప్రతిరోజూ కనిపిస్తుందన్నారు. పొట్ట కోటి కోసం పొరుగు రాష్ట్రాలకు పోతావున్నారని, కుప్పంలో పేదరికం ఇప్పటికీ అలానే ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇటీవల నెల్లూరు నంద్యాల మధ్యలో ఢిల్లీ అంటూ తిరుగుతున్నారని, ఐదు సంవత్సరాల ముఖ్యమంత్రిగా పనిచేసి, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు.




శాంతి భద్రతల విషయంలో చంద్రబాబు చక్కగా పని చేస్తున్నారని చెప్పారు. అధికారం పోయిన రెండు నెలలకే జగన్మోహన్ రెడ్డిలో ఓపిక బాగా తగ్గిందన్నారు. కుప్పంలో పనిచేసే జర్నలిస్టులు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. కుప్పం మధ్యలో ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించాలని కోరారు. తిరుపతిలో నేను 50 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాను. దర్జాగా ఇల్లు కట్టుకున్నారు. అందులో ఒకాయన ఎమ్మెల్యే కూడా అయ్యారన్నారు. అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులందరికీ తిరుమల దర్శనం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అమరావతి లో 100 ఎకరాలు జర్నలిస్టులకు ఇచ్చి, తలా 10 సెంట్లు స్థలం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల ద్వారా అతి కొద్దిమంది చదువుకొని పైకొచ్చారని, సుప్రీంకోర్టులో 34 మంది జడ్జీలు ఉంటే. అందులో ముగ్గురే ఓబీసీ జడ్జీలు ఉన్నారని చెప్పారు. ఓబీసీల జనాభా నిష్పత్తి ప్రకారం సుప్రీంకోర్టు జడ్జిల్లో ఓబీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని కొలీజియం కమిటీని కోరుతున్నానన్నారు.

## రాజ్యోన్మాదం కాదు, వైసీపీ రాజకీయ ఉన్మాదం

● అంబేద్కర్ విగ్రహానికి ఎలాంటి నష్టం జరగదు

● అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాల కోటయ్య

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: విజయవాడ మహానగరంలో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి ఎలాంటి నష్టం, కష్టం జరగబోదని, అంబేద్కర్ విగ్రహాన్ని సాకుగా చూపి ఉన్మాద రాజకీయాలు చేయెద్దని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య వైకాపా మాజీ మంత్రులకు హితవు పలికారు. శనివారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర తాటికాయంత అక్షరాలతో అంబేద్కర్ విగ్రహాన్ని కించపరిచేలా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనే బారెడంత అక్షరాలను తొలగించారని, అది పెద్ద తప్పు కూడా కాదని చెప్పారు. ఐదేళ్ళ వైకాపా పాలనలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో పేర్లు మార్చారని, అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి జగన్ విదేశీ విద్య గా మార్చుకున్నారని, ఎస్సీ ఎస్టీ ల కుల ధృఎవీకరణ పత్రాలపై ఆయన బొమ్మను ముద్రించుకున్నారని గుర్తు చేశారు. వైకాపా పాలనలో దళితులపై జరిగిన హత్యలు, అత్యాచారాలపై కడుపు మండిన కొందరు వ్యక్తులు చేసిన చిన్న పనికి, ఏదో



రాజ్యాంగ ద్రోహం జరిగినట్లుగా చేస్తున్న ప్రచారం మానుకోవాలని పేర్కొన్నారు. అంబేద్కర్ స్మృతి వనం లోని మూడు అంబేద్కర్ విగ్రహాలను మాయం చేసిన వైకాపా నాయకులకు అంబేద్కర్ గూర్చి మాట్లాడే అర్హత లేదన్నారు. కూటమి ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహానికి ఎలాంటి ఇబ్బందీ కలుగ చేయదని, వైసీపీ ట్రాప్ లో పడి దళితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బాలకోటయ్య స్పష్టం చేశారు.

భారత్ ప్రపంచంలోనే ఓ అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. ప్రతిదీ క్రమశిక్షణ, నిబద్ధతతో జరుగుతాయి. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలే దానికి ఉదాహరణ.ఒక స్వయం ప్రతి పత్తి ఉన్న ఎన్నికల సంఘం భారత్ లో జరిగే ఎన్నికలను పర్యా వేక్షిస్తుంది. ఆసియా ఖండం చాలా పెద్దది. అది,తూర్పు ఆసియా, ఆగ్నేయ ఆసియా, దక్షిణ ఆసియా, నైరుతి ఆసియా, యూరేషియా అని ఉంది. మన భారత దేశం దక్షిణ ఆసియాలో ఉంది. దక్షిణ ఆసియాలో మొత్తం ఏడు దేశాలు. వాటిలో భారత్ పెద్దది. మొత్తం ఆసియా ఖండం లో చైనా పెద్దదేశం. మన దక్షిణ ఆసియా వైపు చుస్తే మన పొరుగున ఉన్న పాక్, శ్రీలంక దేశాలలో రాజకీయ అస్థిరత, సంక్షోభం ఇటీవల చూశాం, చూస్తున్నాం. ఆయా దేశాలలో నిలకడ లేని

## అస్థిరతకు, సంక్షోభానికి భారత్ దూరం

తనం గొచరిస్తా ఉంది. మరియు పాలకులు పరిపాలన సామర్థ్యం లేని వారు అనిపిస్తోంది. ఇది క్రమంగా నేపాల్ కు కూడ పాకింది. అక్కడ రాజకీయ సంక్షోభం వెలుగు చూసింది. ప్రపంచ దేశాలలో ఏదో ఒక చోట రాజకీయ పోకడలు కానవస్తున్నాయి. భారత్ లో ఎన్నడూ అటువంటి నేపథ్యం లేదు. ప్రభుత్వాలు కూలి పోవడం ఉన్నాయి కాని, పాలకుల నివాసాలను, నిర్భంధం చేయడం, దౌర్జన్యంగా జొరబడటం, పాలకులు పలయానం చేయడం ఎప్పుడు జరగలేదు. ఏ సమస్య కయైన చర్చలే పరిష్కారం. మాటలలో చిత్త శుద్ధి, సౌమ్యం అవసరం. అది సదరు దేశాలకు లేదు. ఇటీవల తాజాగాపొరుగు దేశం బంగ్లాదేశ్ లో తీవ్ర అస్థిరత్వం ఏర్పడింది. ఆ దేశ మాజీ ప్రధాని హసీనా భారత్ కు అత్యంత ఆప్తురాలు. హసీనా స్వయం కృతమే ఆమె మెడకు చుట్టుకుంది. స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలలోని వారసులకు ఇచ్చే రిజర్వేషన్ లో అక్రమాలు జరిగాయాని, హసీనా పార్టీ వారే లబ్ది పొందారు అని బంగ్లా ప్రజలు ఓడ్డ ఎత్తున నిరసన తెలియజేశారు. అది ప్రళయ జ్వాల గా మారి, విధ్వం సంగా రూపాంతరం చెందింది. ప్రజలు ఓ కెరటం లా హసీనా నివాస భవనం లోకి ప్రవేశించి నానా యాగి చేశారు. వారి ధాటికి తట్టుకోలేక హసీనా దేశం విడిచి, భారత్ చేరుకున్నారు. చేరుకున్నారు అని అనడం కంటే బంగ్లా ప్రజల మాటలలో పారి పోయింది అనడం సబ బేమో. ప్రస్తుత బంగ్లా దేశ్ పరిస్థితులు అన్ని భారత్ నిశితంగా గమనిస్తోంది. హసీనా భారత్ కే రావడం అంటే తల దాచుకోవడానికే, ఏ దేశం లో కూడ ఆమెకు ప్రవేశం కష్టం. భారత్ అందరిని, అన్ని దేశాలను సమంగా చూస్తుంది. శరణార్థులకు భారత్ స్వర్గ ధామం.తల దాచుకోవడానికి వచ్చిన ఎవరిని భారత్ తరస్కరించదు, వారికి ఆశ్రయం కల్పిస్తుంది. అయితే బంగ్లా లో జరిగిన రాజకీయ అస్థిర తలో భారత్ హస్తం లేనే లేదు అనేది నగ్న సత్యం. ప్రస్తుతం బంగ్లా లో కొంచెం కుదుట పడ్డాయి. బంగ్లా లో రాజకీయ కారణాలు ఉంటే, పాక్ లో కరువు ఏర్పడింది. కరువును జయించడానికి పాక్ చాలా కసరత్తులే చేసింది. డబ్బు సహాయం కోసం భారత్ ను అది అడగలేదు. అడగాలి అంటే పాక్ లోని నాయకులకు అవమానం. భారత్ అభివృద్ధి పథం లో వెళుతుంటే మనం కరువు బారిన పడ్డాము అని ఆ దేశ నాయకులకు ఉన్న దుగ్ధ. పాక్ అడిగి ఉంటే భారత్ సహాయం చేసేదే. పాక్ మిన్న కుండి వేరే దేశాల సహాయం కోరింది. భారత్ ను అడగడం పాక్ కు నా మోషీ. కాని భారత్ మాత్రం మానవతా దృక్పధం తో వ్యవహరిస్తుంది. ఎన్నో దేశాలు భారత్ నుంచి లబ్ది పొందాయి. కరోనా సమయం లో భారత్ చేసిన సహాయం ఎవరూ మరువరు. భూటన్ దేశానికి స్వంత నిధులతో అక్కడ వైద్యశాల ను కట్టించింది. విశ్వం లో ఎక్కడ అస్థిరత, సంక్షోభం ఏర్పడినా భారత్ లో అటువంటి పరి స్థితి ఉండదు, రాదు. ఎందుకంటే భారత్ లో మంచి పాలనా సామర్థ్యం కలిగిన నాయకులు ఉన్నారు. దేశ సంక్షేమం, పౌరుల భద్రత ముఖ్యం అనే దిశలో సాగుతుంది. అదే దేశానికి పెద్ద ఆస్తి. భారత్ లో ఎప్పుడు సైన్యం అధికారం చెజిక్కించు కునే దాఖలాలు లేవు. సైన్యం అంతా అధ్యక్షుని చేతిలో ఉన్నా, ప్రధాని, మంత్రి మండలి కీలకం. ప్రధాని ఎన్నిక చేసిన వ్యక్తే రాష్ట్రపతి. కాకపోతే ఎన్నిక పరోక్ష పద్ధతిలో జరుగుతుంది. త్రివిధ దళా దీపతులను నియమించేది రాష్ట్రపతే అయినా అంతిమ నిర్ణయం, నియామకం అంతా ప్రధానే. ప్రధాని ప్రజల చేత ఎన్నుకొబడతాడు. నిజమైన, వాస్తవమైన అధికారాలు కలిగి ఉంటాడు. నియంతలకు భారత్ లో చోటు లేదు. అటువంటి వారు భారత్ లో ఉండరు, ఉన్నా అధికారం చేపట్టలేరు. మంచి నీతి, నిజాయితీ గల వ్యక్తులు అధికారం స్వీకరిస్తారు. నిర్ణయాలు ఆచి తూచి తీసుకుంటారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు ఉంటే ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెబుతారు. అందుకే భారత్ లో ఎప్పుడు బలమైన ప్రభుత్వం ఉంటుంది. అస్తిరత, సంక్షోభం తల ఎత్తవు.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# తెలంగాణ పీసీసీ చీఫ్ వీడని పీఠముడి

- బీసీ నేత వైపే మొగ్గుచూపుతున్న అధిష్ఠానం
- పోటీలో నలుగురు నుండి ఆరు మంది
- బీసీ నేతల్లో మదు యాష్కి, మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ సురేష్ షేట్కార్
- ఎస్సీలలో మల్లు రవి, సంపత్ కుమార్, అద్దంకి దయాకర్
- ఎస్టీ నుండి బలరాం నాయక్, బెల్లయ్య నాయక్
- తాను చెప్పిన వారినే నియమిస్తారని రేవంత్ ఆశాభావం
- బీసీ, ఎస్టీల నుంచి నేతల పేర్లను పరిశీలిస్తున్న హైకమాండ్
- రేవంత్ కాళ్లకు అడ్డం పడే వారికి ఇస్తారా అన్నది ఇప్పుడు సస్పెన్స్



విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో
9391618181

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో టిపిసిసి అధ్యక్షునిగా ఉన్న రేవంత్ రెడ్డి వారసుడు కోసం అధిష్ఠానం కసరత్తు ప్రారంభించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత పిసిసి అధ్యక్ష పదవిపై పోటీ పెరిగింది. మరోవైపు బీసీ గణన స్లోగన్ ఎత్తుకున్న కాంగ్రెస్ పార్టీ బీసీ నేతను టీపీసీసీ అధ్యక్షునిగా నియమించాలని యోచిస్తున్నట్లు సమాచారం. తెలంగాణ పీసీసీ పోస్టు ఎవరికి దక్కనుందనే దానిపై పొలిటికల్ సర్కిల్లో జోరుగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డే పీసీసీ అధ్యక్షుడిగా ఉండగా ఈనెల 27తో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టి మూడేళ్లు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి కొత్త పీసీసీ అధ్యక్షుడుని ఎన్నుకోనున్నటలు తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ఆ పోస్టుకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. పలువురు సీనియర్ నేతలు పీసీసీ రేసులో ఉన్నారు. దీంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఏ పంచాయతీ తేలడం లేదు. ఏ ఒక్క పదవి ఎవరికి ఇవ్వాలన్నా ఎన్నోపంచాయతీలు తెర ముందుకు వస్తున్నాయి. ఈ కారణంగా ఎవరికీ ఎలాంటి పదవులు ఇవ్వలేకపోతున్నారు. టీపీసీసీ చీఫ్ గా పదవి కాలం పూర్తయినా ఇంకా ముఖ్యమంత్రి కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డినే కొనసాగుతున్నారు. ఆయన పీసీసీ చీఫ్ ను నియమించాలని ఆయన పేర్లు ఆయన ఇచ్చి వచ్చారు. గత నెలలో ఫైనల్ అయ్యారని అనుకున్నారు. కానీ చివరికి ప్రకటన మాత్రం రాలేదు. ఇంకా ఆలస్యం చేస్తే పార్టీకి నష్టమన్న అభిప్రాయం వినిపిస్తూండటంతో అశావహులు మళ్లీ ఢిల్లీ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. టీ పీసీసీ చీఫ్ పదవి ఒక్కటే కాదని వర్కింగ్ ప్రెసిడెంట్లతో పాటు ప్రచార కమిటీ చైర్మన్ వంటి పదవులకుక్కూ ఒకే సారి పేర్లు ప్రకటిస్తారని చెబుతున్నారు. ఎందుకటే అధికార పార్టీగా పార్టీ పదవులకూ సైతం ఫుల్ డిమాండ్ ఉంది. తీవ్రమైన పోటీ ఉన్న కారణంగా కొన్ని పదవులకు కొంత మంది పేర్లు ప్రకటిస్తే ఇతర నేతలు అసంతృప్తి గురవుతారు. అలాంటి పరిస్థితి రాకుండా సీనియర్లు అందరికీ .. ముఖ్యంగా ప్రభుత్వంలో పదవులు సర్దుబాటు చేయలేని వారందరికీ.. పార్టీ పదవుల్లో ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన నుంచి వచ్చిన తర్వాత మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్తారని.. అప్పుడు పేర్లు ఫైనల్ చేస్తారని కాంగ్రెస్ వర్గాలంటున్నాయి. ఆగస్టు 20 తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ టీపీసీ చీఫ్ ను నియమిస్తారని నమ్మకంతో ఉన్నారు.

తెలంగాణ పీసీసీ అధ్యక్ష రేసులో నాలుగు నుండి ఆరు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే పీసీసీ పోస్టు విషయంలో సామాజిక న్యాయం పాటించాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం రెడ్డి వర్గానికి చెందిన రేవంత్ ముఖ్యమంత్రిగా కొనసాగుతుండగా రాష్ట్ర పార్టీ బాధ్యతలు బీసీ వర్గానికి ఇచ్చేందుకు కాంగ్రెస్ హై కమాండ్ మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం రాష్ట్ర పార్టీకి ఈ విషయాన్ని స్పష్టం చేసినట్లు గాంధీభవన్లో చర్చ నడుస్తోంది. సీఎం రేవంత్ సైతం ఇందుకు సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలో బీసీ సామాజికవర్గానికి చెందిన కీలక నేతల వివరాలను ఢిల్లీకి పంపించాలని టీపీసీసీకి హైకమాండ్ ఆదేశించినట్లు తెలిసింది. తన సూచన, సలహాలకు అధిష్టానం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రేవంత్ భావిస్తున్నారు. అందుకే రకరకాల సామాజిక సమీకరణాలను పరిశీలించి ఆయన పేర్లను సిఫారసు చేశారు. ఎస్సీ వర్గీకరణపై తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో మాదిగ వర్గాన్ని దగ్గర చేసుకునేందుకు మాదిగ సామాజిక వర్గం వారికి చీఫ్ పదవి ఇవ్వాలన్న ఆలోచన చేస్తున్నరారు. మాజీ ఎమ్మెల్యే సంపత్కుమార్కు అప్పగించాలని భావిస్తున్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. కానీ ఆయన కూడా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందినవారే. సీఎం, పీసీసీ చీఫ్ పోస్టులు ఒకే జిల్లాకు ఇవ్వడం కష్టం. పీసీసీ చీఫ్తో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకాలు కూడా ఒకేసారి జరుగుతాయని గాంధీభవన్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. అయితే పీసీసీ చీఫ్ రేసులో బీసీ సామాజిక వర్గానికి చెందిన నలుగురు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. బీసీ సామాజిక తరగతికి చెందిన నేతలకు పీఠం అప్పగిస్తే ఎలా ఉంటుందని పార్టీ హైకమాండ్ సంప్రదింపులు జరుపుతోంది. ఆ సామాజిక తరగతిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్కుమార్గౌడ్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. . మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కీ, ఎంపీ సురేష్ షెట్కర్ పదవి కోసం పోటీ పడుతున్నట్లు సమాచారం. వీరిలో నుంచి ఒకరిని పీసీసీ అధ్యక్షుడిగా ఏఐసీసీ ప్రకటించే ఛాన్స్ ఉందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహేష్కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. ఆయనకు మరో పదవి ఎందుకని కొంత మంది ఇప్పటికే ఫిర్యాదులు చేశారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు ప్రచార కమిటీ చైర్మెన్గా ఉన్న తనకు ఆ పదవి ఇవ్వాలని మధుయాష్కీ కోరుతున్నారు. లోక్ సభ టిక్కెట్ ఇస్తామని రాహుల్ గాంధీ ఆఫర్ ఇచ్చినా వద్దన్నానని. పీసీసీ చీఫ్ పదవి కోసమేనని ఆయన అంటున్నారు. కానీ ఆయనపై రేవంత్ అంత సుముఖంగా ఉండే అవకాశం లేదని చెబుతున్నారు. గిరిజన నేత, ఎంపీ బలరాం నాయక్ పేరును కూడా రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. ఆయన కేంద్ర మంత్రిగా పని చేశారు. పార్టీకి అత్యంత లాయలిస్టా పేరుంది. అధిష్టానంతో మంచి సంబంధాలు కూడా ఉన్నాయి. ఎంపీని కాకుండా మరో గిరిజన నేతను నియమించాలంటే తనకు అవకాశం కల్పించాలని బెల్లయ్య నాయక్ అధిష్టానాన్ని కోరారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన జగ్గారెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ తనకే ఇవ్వాలని జగ్గారెడ్డి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నుంచి కూడా పలువురు నేతలు రేసులో ఉన్నారు. ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి కూడా పీసీసీ కోసం ట్రై చేస్తున్నారు. పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్న అద్దంకి దయాకర్ సైతం తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సీనియర్ల మధ్య సమన్వయం, పార్టీ కార్యక్రమాలు సక్సెస్ చేయడం, అగ్రనేతల పర్యటనలు సజావుగా జరిగేలా నిర్వహించడం వంటి వాటిలో క్రియాశీలకంగా ఉండే నేతకు ఆ పదవి కట్టబెట్టాలని హైకమాండ్ యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ఎవర్ని పీసీసీగా నియమిస్తారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఏది ఏమైనా స్థానిక సంస్థలు ఎన్నికల కంటే ముందే పిసిసి అధ్యక్ష పదవిని నియమిస్తే పార్టీకి మరింత మేలు జరుగుతుందని ఆలోచన అధిష్టానం లో ఉన్నట్టు సమాచారం. దీంతో మరికొద్ది రోజుల్లోనే టీపీసీసీ అధ్యక్ష పదవి బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారో తెలియాలంటే కొంతకాలం వెయిట్ చేయాల్సిందే.

# న్యాయం పేదలకు ఖరీదైన వ్యవహారం

- న్యాయం కోసం పేదలు అంత ఖర్చు పెట్టగలరా!?
- తన భూమి కబ్జా చేశారని ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోని వైనం సీఈవో, కలెక్టర్, మున్సిపాలిటీలకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం
- న్యాయస్థానాల న్యాయం పొందాలంటే ఖరీదైన పని
- అధిక శాతం జనాభా ఉన్న పేదలకే ఇలాంటి పరిస్థితులు




ఫిరోజ్ ఖాన్
9640466464

ఒకరు ఆటో డ్రైవర్.. అతడి నెల సంపాదన రూ. 10 వేలు దాటదు.. మరొకరు పోలీస్ డిపార్ట్ మెంట్ లో కీలక పోస్టులో ఉన్న వ్యక్తి.. లక్షన్నరకు పైగా జీతం.. పక్కపక్కనే ఉండే వీరి మధ్య ఇంటి స్థలానికి సంబంధించిన వివాదం నెలకొన్నది. సీఎంఓ, కలెక్టర్, మున్సిపాలిటీలకు ఫిర్యాదు చేస్తే ఆటో డ్రైవర్ కు చెందిన కొంత స్థలాన్ని పోలీస్ డిపార్ట్ మెంట్ కు చెందిన వ్యక్తి కబ్జా చేశాడని పురపాలక అధికారులు నిర్ధారించారు. అంతేకాకుండా సదరు డిపార్ట్ మెంట్ వ్యక్తి చేపడుతున్న నిర్మాణం నిబంధనలకు విరుద్ధమని తేల్చారు. పోలీస్ స్టేషన్ లో ఆ ఖాకీపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారు. అయితే సదరు 'పోలీస్' ముందుగా జిల్లాలోని సివిల్ కోర్టు, ఆ తర్వాత హై కోర్టుల్లో కేసు వేశాడు. దీంతో ఆటో నడపనిదే రోజు గడవని సదరు డ్రైవర్ న్యాయం చేయాలని కోర్టులు, న్యాయవాదుల చుట్టూ తిరుగుతున్నాడు. లాయర్ల ఫీజు అతడికి తీవ్ర భారంగా మారింది. న్యాయం చేయాల్సిన పురపాలక అధికారులు కేవలం పేపర్ వర్క్ పూర్తి చేసి.. ఇప్పుడు కోర్టు కేసుల పేరుతో తప్పించుకుంటున్నారు. డబ్బులు ఖర్చు పెట్టనిదే న్యాయం పొందే పరిస్థితులు లేవని సదరు ఆటో డ్రైవర్ కు అర్థమైంది. ఆటో డ్రైవర్ ఆర్థిక పరిస్థితి గురించి పూర్తిస్థాయి అవగాహన ఉన్న సదరు 'పోలీస్' అతడి స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపడుతూనే ఉన్నాడు. కేసుల పేరుతో కోర్టులు, న్యాయవాదుల చుట్టూ తిరిగేలా.. లేకుంటే సదరు స్థలాన్ని విడిచిపెట్టేలా పరిస్థితి ఉత్పన్నం చేస్తున్నాడు. న్యాయస్థానాలు, న్యాయవాదులు, కేసుల గురించి సరైన అవగాహన లేని ఆటో డ్రైవర్.. న్యాయం కోసం ఇంకెంత ఖర్చు పెట్టాలోననే ఆవేదనలో ఉన్నాడు.-ఇది ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ఘటన మాత్రమే. ఇలాంటి బాధితులు రాష్ట్రవ్యాప్తంగా లక్షల్లోనే ఉంటారు. భూములను కబ్జా చేసే భూ బకాసురులను ఎదుర్కోలేక.. డబ్బు, అధికార మదంతో విర్రవీగే వారిని తట్టుకోలేక న్యాయాన్ని మరిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోజు వారి కూలి పోతుందని సమయం తీయలేక, పేదరికంతో డబ్బులు ఖర్చుపెట్టలేక న్యాయస్థానాల్లో పోరాడలేని స్థితి వచ్చింది. దీంతో నిరుపేదలు, నిస్సహాయులు, అభాగ్యులకు కోర్టుల్లో పోరాటం అంటే ఖరీదైన వ్యవహారంగా మారింది. సంవత్సరాల తరబడి సాగే విచారణలు, కోర్టు ఫీజులు ఇలా అనేక అంశాలు మోయలేని భారంగా మారుతున్నాయి. ఇంత ఖర్చును భరించి న్యాయం పొందాలంటే నిరుపేదలు, సామాన్యులతో సాధ్యం కావడం లేదు. ప్రధాన నగరాల్లో ఫీజులు లక్షల్లోనే..అందరూ సమానమని, అందరికీ న్యాయం పొందే ప్రాథమిక హక్కు ఉందని భారత రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నది. అయితే ఆర్థిక అసమానతలు, కులవివక్ష, పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, నిరుద్యోగ సమస్యల కారణంగా పేదలకు న్యాయం సత్వరం అందడం లేదని చరిత్ర చెబుతున్న వాస్తవం. కోర్టుల్లో విచారణకు దేశంలోని ప్రధాన నగరాల్లో న్యాయవాదులకు లక్షల రూపాయల ఫీజులు చెల్లించాల్సి వస్తున్నది. ప్రముఖ లాయర్లు రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నారని గతంలో కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పని చేసిన కిరణ్ రిజిజు అభిప్రాయపడ్డారు. ఈ ఫీజును సామాన్య ప్రజలు, పేదలు ఎలా చెల్లించగలుగుతారని ఆందోళన వ్యక్తం చేశారు. పేరొందిన న్యాయవాదులు అధిక ఫీజులు తీసుకుంటే.. దేశంలో పేదలు, అణగారిన వర్గాలకు న్యాయం అందుబాటులో లేకుండా పోతుందని ఆవేదన చెందారు. సాధారణ ప్రజలు భరించలేని విధంగా కొందరు న్యాయవాదులు ఫీజు వసూలు చేస్తున్నారని చెప్పారు. సామాన్యులకు న్యాయం అందుబాటులో ఉండాలంటే న్యాయవాదుల ఫీజులు అందుబాటులో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా ప్రస్తుతం ప్రధాన నగరాల్లో ప్రత్యేకంగా 'లా ఫిమ్స్' ఏర్పాటు చేస్తున్నారు. న్యాయవాద వృత్తిని కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లారు. దీనిపై రిటైర్డ్ జస్టిస్ ఎన్వీ రమణ ఓ ప్రోగ్రామ్ లో స్పందించారు. లాయర్లకు కొత్త కంపెనీలు అవకాశాలు కల్పిస్తున్నాయని, లా కంపెనీలు రావడం వల్ల యువకులు ఈ ప్రొఫెషన్లోకి వస్తున్నారని అన్నారు. కానీ దీని వల్ల సామాన్యులకు న్యాయం దూరం అవుతోందని, వాళ్లు ఆ కార్పొరేట్ ఫీజులు భరించలేరని పేర్కొన్నారు. సరైన అవగాహన లేక..న్యాయస్థానాల ద్వారా న్యాయం పొందడం ప్రస్తుతం ఖరీదైన వ్యవహారంగా మారింది. కోర్టు రుసుము, న్యాయవాది ఫీజు, ఇతర ఖర్చులను భరించాల్సి ఉంటుంది. దీంతో తనకు జరిగిన అన్యాయంపై న్యాయస్థానాల ద్వారా పరిష్కారం పొందడం పేద ప్రజలకు సాధ్యం కావడం లేదు. దేశ జనాభాలో అధిక శాతం మంది పేదరికంలో జీవిస్తున్నారు. అంతేకాకుండా వారికి కోర్టు విధానాలపై సరైన అవగాహన ఉండడం లేదు. కోర్టులు, కేసులు అనగానే భయాందోళనకు గురికావాల్సిన స్థితి. దీంతో న్యాయం అందని ద్రాక్షలా మారింది. న్యాయం ఆలస్యం కావడం కూడా ఒక శిక్షేనని గుర్తించాల్సిన అవసరముంది. పెద్దలకు ఒక సమస్య చిన్నగానే కనిపించినా.. అది పేదలకు పెద్ద సమస్యేననే విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. 'ఉచితం'పై మరించ ప్రచారం అవసరం.. లాయర్ను పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సహాయం అందిస్తుంది. దీని కోసం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పని చేస్తుంది. అయితే దీనిపై సామాన్య ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన ఉండడం లేదు. పరిమితి లోపు వార్షికాదాయం ఉన్న వారు ఈ సంస్థ ద్వారా కిందిస్థాయి కోర్టు నుంచీ సుప్రీం కోర్టు వరకు తమ కేసులు వాదించుకోవడానికి ఉచితంగా న్యాయ సహాయం పొందే వీలుంది. మహిళలు తమ వార్షికాదాయంతో సంబంధం లేకుండా ఎవరైనా సరే ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చు. ఇక్కడ దరఖాస్తు చేసుకుంటే.. అన్ని పరిశీలించాక.. సంస్థ కేసును వాదించడానికి ఒక లాయర్ ను నియమిస్తుంది కోర్టు ఫీజులు, సాక్ష్యులకు సంబంధించిన వ్యయాలు, ఆ కేసుకు సంబంధించి మరే ఇతరత్రా సమంజసమైన ఖర్చులు భరిస్తుంది. అప్పీలు మెమో, అభ్యర్థనలు, కేసుకు సంబంధించిన డాక్యుమెంట్ల అనువాదం, అచ్చువేయడం తదితర పనులకు సాయం చేస్తుంది. కేసు విచారణకు సంబంధించి అవసరమైన ఇతర కేసులకు సంబంధించి తీర్పుల కాపీలు, ఉత్తర్వులు, సాక్ష్యాలకు సంబంధించి నోట్స్ ఇతరత్రా పత్రాలను సిద్ధం చేసి సమకూర్చి పెడుతుంది. ఉచిత న్యాయ సేవలు పొందాలనుకునేవారు తమ కేసు ఏ కోర్టు పరిధిలోకి వస్తుందో తెలుసుకుని అక్కడి న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాల్సి ఉంటుంది. ఆన్ లైన్ లోనూ దరఖాస్తు చేసుకునే వీలుంది.

# విశ్వ క్రీడా వేదికపై ఇద్దరు మిత్రుల పతకాల స్ఫూర్తి

- నిరుపేద కూలి కుటుంబం నుండి వచ్చిన నదీమ్ క్రీడా రంగానికి
- స్ఫూర్తి భారత యువతరానికి ఈ ఇద్దరి క్రీడాకారులకు దిక్సూచి
- మానవత్వపు నవ్వులతో ప్రపంచానికే స్నేహపు పరిమళాలు
- ప్రపంచానికే మానవ శాతికి నేపథ్యం
- ప్యారిస్ ఒలంపిక్స్ లో ఇద్దరు మిత్రుల అరుదైన కథ



ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536

దేశాల మధ్య,ప్రజల మధ్య స్వార్థపూరిత , సంకుచిత రాజకీయాలతో కూడిన విద్వేషాలు,యుద్ధాలతో సామాన్య ప్రజల ఆకలి చావుల ఆర్తనాదాలు, రక్తపుటేరులు ప్రపంచంలో కనిపిస్తున్న ప్రస్తుత తరుణంలో అక్కడక్కడ అప్పుడప్పుడు పరిపక్వతతో కూడిన మానవ సంబంధాలు కుల,మత, లింగ ,ప్రాంత,సంస్కృతులకు అతీతంగా మనందరికీ మనిషి తాలూకు ఉనికి గురించి ఎన్నో పాఠాలు చెబుతుంటాయి.అలాంటిదే ఇప్పుడు పారిస్ ఒలింపిక్స్ లో ఇద్దరు మిత్రుల కథ.ఆ నిజజీవిత హీరోలకు ఓ సెల్యూట్ చేద్దాం పదండి ముందుకు..! 1893 సెప్టెంబర్ 11న చికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో ప్రముఖ విశ్వ విఖ్యాత భారతీయ తత్వవేత్త వివేకానంద ప్రసంగిస్తూ "వేలాది సంవత్సరాల చరిత్ర, సంస్కృతి కల్గిన నా దేశం మత సామరస్యానికి,పరమత సహనానికి మారుపేరని,అన్ని మతాలలోని మానవత్వమే తమ సందేశమని అంటే యావత్ ప్రపంచం స్ఫూర్తి పొందింది.నేటికీ ఆయన చూపిన మార్గాన్నే అనుసరిస్తుంది.ఇదే విషయాన్ని పారిస్ ఒలింపిక్స్ 2024 లో జావెలిన్ త్రో విభాగంలో సిల్వర్ పతకం సాధించిన భారత యువతరానికి ప్రేరణ అథ్లెట్ నీరజ్ చోప్రా,స్వర్ణ పతకపు విజేత పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ పరస్పరం ప్రదర్శించి అందరూ చూస్తుండగానే ఆటలో ఏమాత్రం తగ్గకుండా గెలవాలనే క్రీడా సమరపు పోటీతో పాటు,ఆట అనంతరం మానవత్వపు నవ్వులతో యావత్ ప్రపంచానికి స్నేహపు పరిమళాలను వెదజల్లారు. పారిస్ ఒలింపిక్స్ 2024 లో భాగంగా జావెలిన్ త్రో విభాగంలో టోక్యో ఒలింపిక్స్ లో ఐదవ స్థానానికే పరిమితమైన పాకిస్థాన్ కు చెందిన అర్షద్ నదీమ్ ఒలింపిక్స్ లో రికార్డు స్థాయిలో 92.97మీటర్లు బల్లెం విసిరి సరిక్రొత్త చరిత్ర సృష్టించాడు.దాదాపు 40 ఏళ్లుగా ఒలింపిక్ స్వర్ణం కోసం నిరీక్షించిన పాకిస్థాన్ ప్రజలకు తన పతకంతో ఆ దేశ జాతీయ పతాకాన్ని రెపరెపలాడించారు.క్రికెట్, సినిమాలు తప్ప మిగతా వాటికి పెద్దగా ఆదరణ లేని భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో జావెలిన్ త్రో ఆటనే జీవితాటగా మార్చుకొని ఒలింపిక్స్ లో దేశానికి స్వర్ణమే జీవితాశయంగా చేసుకొని కొన్ని సంవత్సరాలు అలసట లేని కృషితో టోక్యో ఒలింపిక్స్ లో యావత్ భారతానికి స్వర్ణపతకం అందించి భారతీయ క్రీడా సమరంలో అసామాన్యమైన విప్లవాత్మక మార్పును సృష్టించిన నీరజ్ ఈసారి 89.45మీటర్లు బల్లెం విసిరి సిల్వర్ మెడల్ మనందరికీ కానుకగా యిచ్చారు.అనంతరం పతకాలు స్వీకరిస్తున్న సందర్భంగా నీరజ్ మరియు నదీమ్ ల మధ్య దృశ్యాలు నేడు సోషల్ మీడియాలో వైరల్ గా మారి అభినందనలు పొందుతున్నాయి.వీరిద్దరూ తమ ఆటతోనే కాక వ్యక్తిత్వ వికాసపు పోటీలో బంగారమని నెటిజన్లు స్పందిస్తున్నారు. ఆట ముగిసాక నదీమ్ మీడియాతో మాట్లాడుతూ తనకు నీరజ్ మంచి స్నేహితుడని, ఆటలో పోటీని ఆస్వాదిస్తూనే ఇద్దరం కలిసి వుంటామని అన్నారు.గ్రామీణ నిరుపేద కూలీ కుటుంబం నుంచి వచ్చిన నదీమ్ తన గ్రామ ప్రజల చందాలు వేసుకుని పరికరాలు కొనిస్తే కఠోర శ్రమతో,ఎన్నో ఒడిదుడుకులతో చివరికి ఎన్నో శారీరక మానసిక గాయాలను అధిగమించి తన దేశానికి స్వర్ణ పతకాన్ని బహుమతిగా ఇచ్చారు.ఉగ్రవాదం, పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలతో కొన్ని దశాబ్దాలుగా సతమతమవుతూ ఆగని ఆకలి కేకలు నిరంతరం వినపడే పాకిస్థాన్ వంటి దేశం నుంచి జావెలిన్ త్రో విభాగంలో ఒలింపిక్స్ కు అర్హత సాధించడమే అసాధారణ విజయపు మహా ప్రస్థానం.అలాంటి స్థితిలో ఒలింపిక్స్ లో గోల్డ్ మెడల్ గెలవడం నిజంగా అనితరసాధ్యం.అభినందనీయం.గతంలో నదీమ్ వాడే బల్లెం పాతదని గ్రహించిన మన నీరజ్ సోషల్ మీడియా వేదికగా పాకిస్థాన్ ప్రభుత్వం నదీమ్ కు సంపూర్ణ ప్రోత్సాహం అందించాలని కోరి తన "భారతీయ బంగారు పతక" హృదయాన్ని మరోసారి ప్రపంచానికి పరిచయం చేశారు.2014 లో కూడా ఇలాంటి ఆదర్శం నోబెల్ కమిటీ ప్రదర్శించింది.ఆ సంవత్సరం నోబెల్ శాంతి బహుమతిని మన దేశం నుంచి బాలల హక్కుల ఉద్యమకారుడు కైలాస్ సత్యార్థి మరియు పాకిస్తాన్ సాహస బాలిక మలాలా యూసఫ్ జాయ్ కి సంయుక్తంగా ప్రకటించి ప్రపంచానికి మానవతపు శాంతి సందేశాన్ని వినిపించారు. నీరజ్ చోప్రా తల్లి తన కొడుకు గత ఒలింపిక్స్ లో స్వర్ణం,నేటి ఒలింపిక్స్ లో సిల్వర్ మెడల్ గెలవడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ పతకాలు ఏవైనా ఆట వరకే అని,అందరూ కష్టపడుతారని అర్షద్ నదీమ్ కూడా తన కొడుకు లాంటి వాడని చెప్పడం మన భారతీయ సంస్కృతిలోని మాతృ దేవోభవ గొప్పతనాన్ని ఆ తల్లి మనందరికీ గుర్తుచేశారు.వెంటనే నదీమ్ తల్లి నీరజ్ గెలుపు కోసం తాను కూడా ప్రార్థించానని,నీరజ్ తనకు బిడ్డ వంటి వాడని, ఇద్దరు సోదరులని అనడం అందరికీ గూస్ బంప్స్ తెప్పించే విషయం.సహజంగా ఇండియా, పాకిస్థాన్ మధ్య ఆట అంటేనే అదో ప్రభంజనం.అందరికీ ఆసక్తికరం.అట్లాంటి సందర్భాల్లో ఆటగాళ్ళ మధ్య ఆటపై గెలవాలనే పోటీ మాత్రమే మైదానంలో కనిపించాలి.ఆ తర్వాత అందమైన స్నేహంతో భవిష్యత్తు తరాలకు పాఠం బోధించాలి.ఇలాంటి ఆలోచనలతో ప్రపంచదేశాల మధ్య యుద్ధాలు లేని శాంతి సమాజం నిర్మించాలి. దిగ్గజ సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి అన్నట్లు "నింగి ఎంత గొప్పదైన రివ్వుమన్న గువ్వపిల్ల రెక్క ముందు తక్కువేనురా..! సంద్రమెంత పెద్దదైన ఈదుతున్న చేపపిల్ల మొప్పముందు చిన్నదేనురా..!" నేడు యావత్ ప్రపంచం వ్యక్తిగతంగా నీరజ్ చోప్రా మరియు అర్షద్ నదీమ్ లు సాధారణ స్థాయి నుంచి విశ్వవిజేతలుగా ఎదిగిన తీరును స్ఫూర్తిగా తీసుకుంటూనే వారి స్నేహాన్ని ఆదర్శంగా చూడాలి.భారత్, పాకిస్థాన్ వంటి దేశాలనుంచి వచ్చి అథ్లెటిక్స్ లో విశ్వ క్రీడా సమరంలో అభివృద్ధి చెందిన దేశాలను సైతం ఓడించి ఒలింపిక్ గోల్డ్ మెడల్ గెలవడం ఆసక్తికరం,ఆదర్శం. భారతరత్న అబ్దుల్ కలాం గారు అన్నట్లు "యువత పెద్ద పెద్ద కలల కనాలి.అవి నిజమయ్యే వరకు అవిశ్రాంతంగా శ్రమిస్తుండాలి." ఈ సందర్భంగా నీరజ్ చోప్రా మరియు అర్షద్ నదీమ్ లకు మనస్ఫూర్తిగా మనమంతా మానవత్వపు మనస్సుతో మన చిరునవ్వుల పుష్పాలను అందించి అభినందనలు తెలుపుదాం.

## ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ త్రైమాసిక ఆదాయం 600 కోట్లు పైమాటే

భారతదేశంలోని ప్రముఖ డిజిటల్ బ్యాంక్ అయిన ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, 30 జూన్ 2024న ముగిసిన మొదటి త్రైమాసికానికి ఏకీకృత ఫలితాలను ప్రకటించింది. ఒక ముఖ్యమైన మైలురాయిలో, మొదటిసారిగా, బ్యాంక్ త్రైమాసిక ఆదాయం ?610 కోట్లకు పెరిగింది. 52% సంవత్సరం. బ్యాంక్ నికర లాభాలు ?7.2 కోట్లకు చేరుకున్నాయి, ఇది సంవత్సరానికి 41% పెరిగింది.త్రైమాసికంలో, బ్యాంక్ యొక్క నెలవారీ లావాదేవీల వినియోగదారులు 88 మిలియన్‌లను అధిగమించి కస్టమర్ డిపాజిట్‌లకు ప్రోత్సాహాన్ని అందించారు, ఇది 53% ఏడాది పెరిగి ?2,943 కోట్లకు చేరుకుంది. బ్యాంక్ వార్షిక స్థూల సరుకుల విలువ ?3,400 బిలియన్లకు పైగా ఉంది. ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ ఎండి మరియు సిఈఓ అయిన అనుబ్రత బిశ్వాస్ మాట్లాడుతూ, "ఈ త్రైమాసికంలో మా ఆదాయాలు మొదటిసారిగా ?600 కోట్లను అధిగమించడం ద్వారా ఒక ముఖ్యమైన మైలురాయిని నివేదించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న ఈ వృద్ధి మా బలమైన వృద్ధికి దారితీసింది. భారతదేశం కోసం ఫ్లాగ్‌షిప్ సురక్షితమైన రోజువారీ లావాదేవీల ఖాతా, మరియు మా అన్ని వ్యాపారాలలో డిజిటల్ చెల్లింపుల పెరుగుదల, భారతదేశం యొక్క పెద్ద విస్తరిస్తున్న డిజిటల్ అవకాశాల నుండి మార్జిన్-పెంపొందించే ప్రయోజనాన్ని పొందడానికి బ్యాంక్ ఈరోజు బాగానే ఉంది అన్నారు.

## గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ మాన్సూన్ ఆఫర్లు




విజయవాడ -గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్,ఈబ్లూ శ్రేణి ఎలక్ట్రిక్ 2 మరియు 3-వీలర్ల తయారీదారులు, ఈరోజు దాని ఈవీ టూ-వీలర్ శ్రేణి, ఈబ్లూ ఫియో మరియు ఈబ్లూ ఫియో ఎక్స్ పై ప్రత్యేక మాన్సూన్ ఆఫర్లను ప్రకటించింది. దాని ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలైన అసలు ధర రూ 99,999 ఎక్స్-షోరూమ్, కానీ ఇప్పుడు కేవలం రూ 89,999 ఎక్స్-షోరూమ్ వద్ద అందిస్తుంది. దీనితో కస్టమర్లు ఇప్పుడు రూ10,000 ప్రత్యేక తగ్గింపును పొందవచ్చు. ఈ ఆఫర్ గురించి గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ సిఈఓ & డైరెక్టర్ హైదర్ అలీ ఖాన్, మాట్లాడుతూ "గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్లో, మా కస్టమర్లకు స్థిరమైన మరియు వినూత్నమైన మొబిలిటీ సొల్యూషన్లను అందించడమే మా నిబద్ధత. ఈబ్లూ ఫియో మరియు ఈబ్లూ ఫియో ఎక్స్పై మాన్సూన్ ఆఫర్తో, మేము మా ఉత్పత్తులను మరింత సరసమైనదిగా చేయడమే కాకుండా ఎక్కువ మంది ఎలక్ట్రిక్ను స్వీకరించేలా ప్రోత్సహిస్తున్నాము. ఈ చొరవ పచ్చటి భవిష్యత్తు వైపు ఒక అడుగు మరియు పర్యావరణ అనుకూల రవాణాను ప్రోత్సహించే మా దృష్టికి అనుగుణంగా ఉంటుంది అని వివరించారు.

## ఈసారి లాంగ్ వీకెండ్ కు అత్యధిక ట్రావెల్ బుకింగ్స్

ఈసారి స్వాతంత్ర దినోత్సవం వేళ లాంగ్ వీకెండ్ వచ్చింది. దీంతో తమ సొంతూళ్లకో లేదా టూరిస్ట్ ప్లేస్ లకో వెళ్లేందుకు ప్రయాణికులు సిద్ధమైపోయారు. దీనికి తగ్గట్లుగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి ట్రావెల్స్ బుకింగ్స్ కు విపరీతమైన రద్దీ ఏర్పడింది. ఆగస్ట్ 17 నుంచి 19 వరకు వరుస సెలవలు రావడంతో ప్రయాణికులు టూర్లకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించింది రెడ్ బస్. గత వారంతో పోలిస్తే ఈ వారంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు 29 శాతం అత్యధికంగా సీట్లు బుక్ అవుతున్నట్లు తెలిపింది రెడ్ బస్. దీంతో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ ఆర్టీసీ సర్వీసులు, అలాగే బస్ ఆపరేటర్లు కూడా దాదాపు 8000 వేలకు సర్వీసుల్ని సిద్ధంగా ఉంచుతున్నారు. ప్రయాణికుల రద్దీ మరియు వారి ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రెడ్ బస్ కూడా అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తుంది. ప్రయాణికుల కోసం అత్యధిక సర్వీసుల్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకోసం బిగ్ బ్రెక్ అనే కూపన్ కోడ్ ని సరికొత్త వినియోగదారులకు సిద్ధం చేసింది. దీనిద్వారా మొదటిసారి రెడ్ బస్ లో టిక్కెట్ బుక్ చేసుకున్నవారు 24 శాతం డిస్కౌంట్ తో రూ.500 వరకు తగ్గింపు పొందవచ్చు. ఇప్పటికే రెడ్ బస్ ని ఉపయోగిస్తున్న వినియోగదారులు బస్ 300 కూపన్ కోడ్ ఉపయోగించి ఆఫర్లను పొందవచ్చు.

## చీపురుపల్లిలో ఐసీఐసీఐ బ్యాంక్ బ్రాంచ్ను ప్రారంభం





విజయనగరం: విజయనగరం జిల్లా చీపురుపల్లి డివిజన్లో ఐసీఐసీఐ బ్యాంకు నూతన శాఖనురాధిక గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మన్వేంద్ర మోర్ ప్రారంభించారు. డివిజన్లో బ్యాంక్కు ఇది మొదటి శాఖ కాగా, జిల్లాలో ఐదవది. శాఖలో ఏటిఎం అమర్చారు. సేవింగ్స్ మరియు కరెంట్ అకౌంట్లు, ఫిక్స్డ్ మరియు రికరింగ్ డిపాజిట్లు మరియు బిజినెస్ లోన్, హెూమ్ లోన్, పర్సనల్ లోన్, ఆటో లోన్ మరియు ఎడ్యుకేషన్ లోన్ వంటి రుణాలతో పాటు రెమిటెన్స్ మరియు కార్డ్ సేవలతో సహా సమగ్రమైన ఖాతాలు మరియు డిపాజిట్లను బ్రాంచ్ అందిస్తుంది. ఇది దాని ప్రాంగణంలో లాకర్ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. సోమవారం నుండి శుక్రవారం వరకు మరియు నెలలో మొదటి, మూడవ మరియు ఐదవ శనివారాలలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 3:00 వరకు పనిచేస్తుంది. బ్రాంచ్ ట్యాబ్ బ్యాంకింగ్ సదుపాయాన్ని కూడా అందిస్తుంది, ఇది ట్యాబ్లెట్ పరికరం ద్వారా ఒక ఉద్యోగి కస్టమర్ వద్ద దాదాపు 100 సేవలను అందిస్తుంది. ఖాతాలు తెరవడం మరియు ఫిక్స్డ్ డిపాజిట్ , చెక్ బుక్ అభ్యర్ధనను పెంచడం, ఇ-స్టేట్మెంట్ల ఉత్పత్తి మరియు చిరునామా మార్పు వంటి సేవలలో ఉన్నాయి.

### టయోటా కిర్లోస్కర్ మోటార్ సారధ్యంలో
## 'ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం 2024'




ఢిల్లీ, : ప్రపంచవ్యాప్తంగా, స్థిరత్వం యొక్క ఛాంపియన్గా, టయోటా 2050 నాటికి కార్బన్ న్యూట్రాలిటీకి కట్టుబడి ఉంది మరియు టయోటా ఎన్విరాన్మెంటల్ ఛాలెంజెస్ 202050 ద్వారా మార్గనిర్దేశం చేయబడిన 2035 నాటికి తయారీ కార్యకలాపాలలో నికర జీరో కార్బన్ను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. నేడు, ప్రపంచ జీవ ఇంధన దినోత్సవాన్ని పురస్కరించుకుని, టయోటా కిర్లోస్కర్ మోటార్ స్థిరమైన చలనశీలతకు తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. ప్రస్తుత ఇంధన మిశ్రమం, ప్రత్యేక వినియోగదారు అవసరాలు, మౌలిక సదుపాయాల సంసిద్ధత మరియు 2047 నాటికి శక్తిలో 'ఆత్మ నిర్భర్'గా మారడానికి ప్రభుత్వం యొక్క విభిన్న ప్రయత్నాల వంటి వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని బహుళ క్లీన్ టెక్నాలజీలను పరిచయం చేయడం మరియు మద్దతు ఇవ్వడం ద్వారా కంపెనీ మరింత చురుకుదనంతో గ్రీనర్ మొబిలిటీ సొల్యూషన్లను అభివృద్ధి చేస్తోంది. . స్థిరమైన మరియు పచ్చని భవిష్యత్తు కోసం, విద్యుదీకరణ మరియు ప్రత్యామ్నాయ ఇంధనాలు (జీవ ఇంధనం) వంటి స్వచ్ఛమైన శక్తిని ఉపయోగించే సాంకేతికతలకు మారడం చాలా అవసరం. సరసమైన మరియు స్థిరమైన శక్తికి ప్రాప్యతను నిర్ధారించడంలో జీవ ఇంధనాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఇంధన భద్రత సమస్యలను అధిగమించడానికి, ఆర్థిక వృద్ధిని పెంచడానికి మరియు కార్బన్ ఉద్గారాలను తగ్గించడం ద్వారా వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి ఇది భారతదేశానికి పెద్ద అవకాశాన్ని అందిస్తుంది.

## భాగ్యనగరంలో పెరిగిన ఇండ్ల రిజిస్ట్రేషన్లు




కిందటి నెలలో హైదరాబాద్లో రూ.4,266 కోట్ల విలువైన 7,124 ఇండ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయని నైట్ ఫ్రాంక్ ఇండియా రిపోర్ట్ చేసింది. 2023 లోని జులైతో పోలిస్తే ఇండ్ల రిజిస్ట్రేషన్లు విలువ పరంగా 48 శాతం, సంఖ్యాపరంగా 28 శాతం పెరిగాయని తెలిపింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు హైదరాబాద్లో 46,368 ఇండ్ల రిజిస్ట్రేషన్ జరిగిందని, ఏడాది ప్రాతిపదికన ఇది 17 శాతం గ్రోత్కు సమానమని వెల్లడించింది.

## తొలి త్రైమాసికంలో సన్ టీవీ నెట్వర్క్ ఆదాయం

భారతదేశంలోని అతిపెద్ద టెలివిజన్ బ్రాడ్కాస్టర్లలో ఒకటైన సన్ టీవీ నెట్వర్క్ లిమిటెడ్, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, బంగ్లా, మరాఠీ మరియు హిందీలలోని ఏడు భాషలలో శాటిలైట్ టెలివిజన్ ఛానెల్లను నిర్వహిస్తోంది, భారతదేశం అంతటా ఎఫ్ఎం రేడియో స్టేషన్లను ప్రసారం చేస్తుంది మరియు ఇండియన్ ప్రీమియర్ లీగ్ యొక్క సన్రైజర్స్ హైదరాబాద్ క్రికెట్ ఫ్రాంచైజీని, సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఆఫ్ క్రికెట్ సౌత్ ఆఫ్రికా యొక్క టి20 లీగ్ మరియు డిజిటల్ ఓటిటి ప్లాట్ఫారమ్ సన్ ఎన్ఎక్స్టి ని కలిగి ఉంది. జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసికంలో, జూన్ 30, 2023తో ముగిసిన సంబంధిత త్రైమాసికానికి రూ.1,317.78 కోట్ల నుండి త్రైమాసికానికి రూ.1,276.11 కోట్లుగా ఉంది. ఈ త్రైమాసికంలో ప్రకటనల ఆదాయం రూ.323.77 కోట్ల నుండి రూ. జూన్ 30, 2023తో ముగిసిన సంబంధిత త్రైమాసికానికి 339.10 కోట్లు. ఈ త్రైమాసికంలో దేశీయ సభ్యత్వం రూ.425.
79 కోట్ల నుండి రూ. జూన్ 30, 2023తో ముగిసిన సంబంధిత త్రైమాసికానికి 435.34 కోట్లు. జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసికంలో ఈబిఐటిడిఏ రూ.706.36 కోట్లతో పోలిస్తే రూ. జూన్ 30, 2023తో ముగిసిన సంబంధిత త్రైమాసికానికి 786.46 కోట్లు. ప్రస్తుత త్రైమాసికంలో పన్నుల తర్వాత లాభం రూ.546.94 కోట్లకు వ్యతిరేకంగా రూ. జూన్ 30, 2023తో ముగిసిన సంబంధిత త్రైమాసికంలో 582.80 కోట్లు. మధ్యంతర డివిడెండ్: బోర్డ్ మీటింగ్లో, డైరెక్టర్ల బోర్డు ఒక్కో షేరుకు రూ.5.00 ముఖ విలువపై రూ.5.00 (100 %) మధ్యంతర డివిడెండ్ను ప్రకటించింది

## హైదరాబాద్లో అశోక్ లేలాండ్ మినీ ఎక్స్పో




హైదరాబాద్ : హిందూజా గ్రూప్ మరియు దేశంలోని ప్రముఖ వాణిజ్య వాహనాల తయారీ సంస్థ అశోక్ లేలాండ్ లిమిటెడ్, మీడియం మరియు హెవీ కమర్షియల్ వెహికల్స్ లో సరికొత్త ఆవిష్కరణలను ప్రదర్శిస్తూ హైదరాబాద్లో 'మినీ ఎక్స్పో'ని నిర్వహిస్తోంది. ఆవిష్కరణ మరియు కస్టమర్ ఎంగేజ్మెంట్ పట్ల కంపెనీ నిబద్ధతను ప్రదర్శించడానికి, ఈ ఎక్స్పో కోసం ఎంపిక చేయబడిన భారతదేశంలోని 11 ప్రత్యేక ప్రదేశాలలో హైదరాబాద్ కూడా ఒకటి. రెండు ఏకకాల సర్క్యూట్లను కలిగి ఉన్న ఈ ఎక్స్పో, అశోక్ లేలాండ్ యొక్క అత్యాధునిక సాంకేతికతలను కస్టమర్లు మరియు ఔత్సాహికులకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. బెంగుళూరు నుండి ప్రారంభమైన సర్క్యూట్ 2, హైదరాబాద్లో ప్రదర్శించిన తర్వాత పూణే, ముంబై, అహ్మదాబాద్ మరియు ఇండోర్లకు పురోగమిస్తుంది.
ఎంహెచ్సివి, అశోక్ లేలాండ్, అధ్యక్షుడు సంజీవ్ కుమార్, "హైదరాబాద్లోని మినీ ఎక్స్పో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, మేము వాణిజ్య వాహనాల విభాగంలో అగ్రగామిగా కొనసాగుతున్నాము. భవిష్యత్తులో డ్రైవింగ్లో మా సామర్థ్యాలను అనుభవించడానికి వినియోగదారులకు ఇది ఒక అవకాశం. మా వాహనాలు, మా విస్తృతమైన అనంతర పరిష్కారాలు, మా కస్టమర్లకు సమగ్ర రవాణా పరిష్కారాలను అందించడంలో మా అంకితభావాన్ని ప్రదర్శిస్తాయని మేము విశ్వసిస్తున్నామన్నారు.

## చేతులు కలిపిన ఫైజర్ మరియు కిమ్స్-సన్షైన్ హాస్పిటల్స్

హైదరాబాద్ : హైదరాబాద్లోని కిమ్స్-సన్షైన్ హాస్పిటల్, బేగంపేటలో వయోజన వ్యాక్సినేషన్ కోసం కొత్త, అంకితమైన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ని ఆవిష్కరించడానికి ఫైజర్ ఇండియా మరియు కిమ్స్-సన్షైన్ హాస్పిటల్స్ చేతులు కలిపాయి. వయోజన వ్యాక్సినేషన్ వంటి నివారణ ఆరోగ్య చర్యలను ప్రోత్సహించడం ద్వారా సహా కమ్యూనిటీ సభ్యులు ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను సులభంగా యాక్సెస్ చేయగలరని నిర్ధారించే దృష్టితో సిఓఈ స్థాపించబడింది. అనేక రకాల ఆఫర్లతో, న్యుమోకాకల్ వ్యాధి, ఇన్ఫ్లుఎంజా, హ్యూమన్ పాపిల్లోమా వైరస్ మరియు హెపటైటిస్ ఏ మరియు బి వంటి వివిధ టీకా-నివారించగల వ్యాధుల నుండి రక్షణ పొందేలా కేంద్రం ప్రజలను ప్రోత్సహిస్తుంది. భారతదేశంలో, దాదాపు 95% విపిడి-సంబంధిత మరణాలు పెద్దవారిలో సంభవిస్తాయి. వయోజన టీకా అనేది ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా ప్రజల పౌరల రక్షణను పెంచడానికి, మరిన్ని ఆరోగ్య సమస్యలను నివారించడానికి మరియు వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి సైన్స్-ఆధారిత, సమర్థవంతమైన పరిష్కారాన్ని ఏర్పరుస్తుంది. దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి , మధుమేహం, దీర్ఘకాలిక గుండె జబ్బులు, దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి లేదా ఇతర రోగ నిరోధక పరిస్థితుల వంటి ప్రమాదంలో ఉన్న సమూహాలకు ఇది చాలా ముఖ్యమైనది. అయినప్పటికీ, భారతదేశంలో అవగాహన మరియు వయోజన రోగనిరోధకత కవరేజ్ ఆందోళనకరంగా తక్కువగా ఉంది. ఇది శిక్షణ కార్యక్రమాలు మరియు వయోజన టీకా ప్రోటోకాల్స్ మార్గదర్శకాలకు యాక్సెస్ను కూడా అందిస్తుంది. కిమ్స్-సన్షైన్ హాస్పిటల్, బేగంపేట సిఓఓ, సుధాకర్ జాదవ్ మాట్లాడుతూ "కిమ్స్-సన్షైన్ హాస్పిటల్లో, మేము కరుణతో నాణ్యమైన సంరక్షణను అందించడానికి మరియు మా సేవలను పొందుతున్న ప్రజలకు మరియు రోగులకు అత్యుత్తమ క్లినికల్ ఫలితాలను అందించడానికి కట్టుబడి ఉన్నాము. నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యానికి ఒక ముఖ్యమైన దశ - మరియు టీకా-నివారించగల వ్యాధుల నుండి ప్రజలను రక్షించడానికి పెద్దల ఇమ్యునైజేషన్ ఒక ముఖ్య పరిష్కారాన్ని సూచిస్తుంది, ముఖ్యంగా పెద్దవారి విషయంలో లేదా సంబంధిత సమస్యల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఫైజర్తో భాగస్వామ్యంతో మా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభోత్సవం, సమాజం అంతటా ఆరోగ్య సంరక్షణను అభివృద్ధి చేయడానికి మరియు దేశవ్యాప్తంగా ఎక్కువ టీకా కవరేజీని ప్రోత్సహించడానికి మా అభ్యాసకులకు సమాచారం మరియు మార్గదర్శకాలను అందించడానికి మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. ప్రారంభోత్సవం సందర్భంగా, డాక్టర్ ఏవీ గుర్వారెడ్డి, ఎండి, డాక్టర్ రఘునాథ్, మరియు పల్మోనాలజీ సీనియర్ కన్సల్టెంట్లు డాక్టర్ లక్ష్మణ్ బాబుతో సహాపలువురు వైద్య నిపుణులు హాజరయ్యారు.



## 4 విపత్తు కేంద్రాలను ఏర్పాటు చేసిన అమెజాన్

ఢిల్లీ: ఈ ఏడాది భారీ వర్షాల కారణంగా భారతదేశంలోని అనేక ప్రాంతాలలో వరదలు సంభవించిన వేళ అమెజాన్ ఇండియా స్పందిస్తోంది. కొనసాగుతున్న సహాయక చర్యల్లో భాగంగా, అమెజాన్ 34 జిల్లాల్లోని బాధిత సమాజాల్లోని 10,000 కుటుంబాలకు మద్దతుగా 10,890 షెల్టర్ కిట్లను పంపిణీ చేసింది. ప్రతి రిలీఫ్ కిట్లో టార్పాలిన్ షీట్లు, తాడులు, స్నానం మరియు వాషింగ్ సబ్బులు, డెంటల్ కిట్లు, బకెట్లు, దోమతెరలు మరియు శానిటరీ ప్యాడ్లు వంటి అవసరమైన వస్తువులు ఉన్నాయి. అదనంగా, పొడి ఆహార పదార్థాలతో కూడిన 5,742 రేషన్ కిట్లను కూడా పంపిణీ చేశారు. వార్షిక వర్షాకాల సన్నాహాలలో భాగంగా, అమెజాన్ ఈ షెల్టర్ కిట్లను ముందస్తుగా ఉంచింది, విపత్తు సంభవించినప్పుడు సహాయక శిబిరాలు, షెల్టర్లు, పాఠశాలలు మరియు ఆసుపత్రుల వద్ద ప్రభావితమైన కమ్యూనిటీలకు సహాయం త్వరగా అందేలా చూస్తోంది. ఈ కిట్లు క్లిష్టమైన అవసరాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయి మరియు శీఘ్ర విస్తరణ కోసం 19 %ఇ 15 ఇ% 15" కార్టన్లలో నిల్వ చేయబడ్డాయి. త్వరిత మరియు ప్రభావవంతమైన విపత్తు ప్రతిస్పందనను నిర్ధారించడానికి భారతదేశం అంతటా నాలుగు విపత్తు కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా అమెజాన్ యొక్క సహాయక చర్యలు 72 గంటల కంటే తక్కువ సమయంలో చేయబడతాయి. ఈ హబ్లు వరుసగా హర్యానా, తెలంగాణ, మహారాష్ట్ర లతో పాటుగా పశ్చిమ బెంగాల్లో ఒక తాత్కాలిక హబ్ వున్నాయి. ఇవి ఉత్తర, దక్షిణ, తూర్పు మరియు పశ్చిమ ప్రాంతాలలో వ్యూహాత్మకంగా ఉన్నాయి. వరదలు, తుఫానులు, చలి అలలు మొదలైన ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రభావితమైన కమ్యూనిటీలకు వనరులను వేగంగా చేరవేయడానికి మరియు మద్దతు ఇవ్వడానికి అమెజాన్ ని అనుమతిస్తుంది. ఈ కేంద్రాల స్థానాలు నెట్వర్క్ ఆప్టిమైజేషన్ను దృష్టిలో ఉంచుకుని వ్యూహాత్మకంగా గుర్తించబడ్డాయి మరియు అమెజాన్ ట్రాన్స్పోర్టేషన్ సర్వీసెస్లోని నిపుణుల బృందం అభివృద్ధి చేసింది. అనితా కుమార్, హెడ్ అమెజాన్ కమ్యూనిటీ ఇంపాక్ట్, ఇండియా మరియు ఏపీఏసి మాట్లాడుతూ, "అమెజాన్ వద్ద , ఏవైనా విపత్తులు సంభవించినప్పుడు కమ్యూనిటీలు మరియు స్థానిక వాటాదారుల అత్యవసర అవసరాలను మేము అర్థం చేసుకున్నాము. అత్యంత ప్రభావితమైన ప్రజలకు అండగా నిలబడేందుకు మేము కట్టుబడి ఉన్నాము మరియు వీలైనంత త్వరగా విపత్తు సహాయ సామగ్రిని అందించడానికి సిద్ధంగా ఉన్నాము. అనేక విపత్తులకు ముందస్తుగా స్పందించిన వారిలో ఒకరిగా, సంఘాల శ్రేయస్సు ఎల్లప్పుడూ మా ప్రధాన ప్రాధాన్యతలలో ఒకటి. మా విపత్తు సహాయక చర్యలు మా విస్తృతమైన లాజిస్టిక్ నెట్వర్క్, వేర్హౌసింగ్ నైపుణ్యం మరియు లాభాపేక్షలేని భాగస్వాములు, అంకితభావంతో పనిచేసే సహాయకులు , నిస్వార్థ స్వచ్ఛంద సేవకులతో సన్నిహితంగా పనిచేయడానికి మా సహకార విధానం ద్వారా మార్గనిర్దేశం చేయబడతాయి. ఈ తరహా సంఘటనల సమయంలో ప్రాణాలు మరియు ఆస్తి నష్టం మమ్మల్ని తీవ్రంగా బాధపెడుతుంది మరియు ఈ విపత్తు కేంద్రాల ద్వారా మా మద్దతును పెంచడం మా ఉద్దేశం.." అని అన్నారు.



## తెలంగాణలో పొగాకు టైమ్ బాంబ్

### - 15 ఏళ్లు పైబడిన పురుషులలో 22.3% మంది పొగాకు వాడుతున్నవారే

హైదరాబాద్ : భారతదేశంలో పొగాకు వాడకం ప్రమాదకరంగా పెరుగుతుందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దాదాపు 267 మిలియన్ల పెద్దలు లేదా మొత్తం వయోజన జనాభాలో 29% మంది పొగాకుకు బానిసలయ్యారు. గ్లోబల్ అడల్ట్ టుబాకో సర్వే ఇండియా 2016-17 సమస్య యొక్క భయంకరమైన చిత్రాన్ని ఆవిష్కరించింది, పొగలేని పొగాకు వినియోగం ప్రబలంగా ఉందని ఇది వెల్లడించింది. అయితే, సంక్షోభం దేశమంతటా ఏకరీతిగా లేదు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే డేటా ప్రకారం, తెలంగాణ వంటి రాష్ట్రాలలో 15 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల పురుషులలో 22.3% మంది పొగాకు వాడుతున్నారు. హైదరాబాద్లోని ఉస్మానియా మెడికల్ కాలేజీ మాజీ డీన్ మరియు మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డాక్టర్. పి. శశికళ పాల్కొండ మాట్లాడుతూ , "తెలంగాణలో, 15 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పురుషులలో 22.3% మంది పొగాకును ఉపయోగిస్తున్నారనడం గణనీయమైన ప్రజారోగ్య సమస్యను వెల్లడిస్తుంది. భారతదేశంలో దాదాపు 267 మిలియన్ల మంది పెద్దలు పొగాకును ఉపయోగిస్తున్నందున, ప్రత్యామ్నాయ పద్ధతులు మరియు పొగాకు విరమణ విధానాలను అనుసరించటం అత్యవసరం. ఈ ప్రత్యామ్నాయాలు అధికంగా ధూమపానం చేసేవారికి మాత్రమే అందుబాటులో ఉండాలి. జపాన్, స్వీడన్, యుకె , యుఎస్ఏ నుండి విజయవంతమైన వ్యూహాలను అనుసరించటం, నిపుణులను సంప్రదించడం ద్వారా, వ్యసనాన్ని ప్రభావంతంగా ఎదుర్కోవడానికి హెచ్టిపిల వంటి సురక్షితమైన ప్రత్యామ్నాయాలను మనం పరిచయం చేయవచ్చు" అని అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మోహ్సిన్ వలీ మాట్లాడుతూ "పొగాకు అలవాటు మాన్పించటానికి అనుసరిస్తున్న ప్రస్తుత కార్యాచరణకు సమగ్ర మార్పు చేయాల్సి ఉంది. హానిని తగ్గించటానికి ఇతర దేశాలలో ప్రభావవంతంగా నిరూపించబడిన వ్యూహాలను మనం తప్పనిసరిగా అనుసరించాలి. ఉదాహరణకు, హెచ్టిపిల వంటి ప్రత్యామ్నాయాలు, ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా దేశాల్లో ఉపయోగించబడుతున్నాయి. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ ప్రత్యామ్నాయాలను భారతీయులు పరిశీలించాల్సిన సమయం ఆసన్నమైంది" అని అన్నారు.




## మళ్లీ 24,300 ఎగువకు నిఫ్టీ

### రాణించిన రిలయన్స్, ఇన్ఫోసిస్ షేర్లు
### పుంజుకున్న దేశీయ సూచీలు 1%
### దోహదపడిన అంతర్జాతీయ మార్కెట్ల ర్యాలీ



ముంబై ... రిలయన్స్, ఇన్ఫోసిస్ షేర్లు రాణించడంతో శుక్రవారం దేశీయ సూచీలు 1% పుంజు కున్నాయి. అంతర్జాతీయ మార్కె ట్ల ర్యాలీ ఇందుకు దోహద పడిం ది. డాలర్తో పోలిస్తే రూపాయి 2 పైసలు పెరిగి 83. 95 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 79 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్ల లో షాంఘై నష్టపోగా, మిగతావి లాభపడ్డాయి. ఐరోపా సూచీలు మెరుగ్గా ట్రేడయ్యాయి.
సెన్సెక్స్ ఉదయం 1098 పాయింట్ల లాభంతో 79,984.24 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. రోజు మొత్తం లాభాల్లోనే ట్రేడైన సూచీ, చివరకు 819.69 పాయింట్ల లాభంతో 79,705.91 వద్ద ముగిసింది. నిఫ్టీ 250.50 పాయింట్లు పెరిగి 24,367.50 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 24,311.20-24,419.75 పాయింట్ల మధ్య కదలాడింది. వారం ప్రాతిపదికన చూస్తే.. సెన్సెక్స్ 1276.04 పాయింట్లు, నిఫ్టీ 350.2 పాయింట్ల చొప్పున లాభాలు నమోదుచేశాయి. త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఎల్ఐసీ షేరు ఇంట్రాడేలో 3% పెరిగి రూ.1159.60 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 0.70% లాభంతో రూ.1,133.60 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.7.17 లక్షల కోట్లుగా నమోదైంది. సెన్సెక్స్ 30 షేర్లలో 28 పరుగులు తీశాయి. టెక్ మహీంద్రా 2.74%, టాటా మోటార్స్ 2.51%, ఎం అండ్ ఎం 2.46%, జేఎస్డబ్ల్యూ స్టీల్ 2.09%, హెచ్సీఎల్ టెక్ 2.08%, ఎస్బీఐ 2.05%, రిలయన్స్ 1.82%, ఇన్ఫోసిస్ 1.71%, టీసీఎస్ 1.42%, ఏషియన్ పెయింట్స్ 1.28%, బజాజ్ ఫిన్సర్వ్ 1.21%, ఎల్ అండ్ టీ 1.12% చొప్పున లాభపడ్డాయి. కోటక్ బ్యాంక్, సన్ఫార్మా స్వల్పంగా నష్టపోయాయి. రంగాల వారీ సూచీల్లో.. ఐటీ 1.59%, వినియోగ 1.57%, స్థిరాస్తి 1.56%, వాహన 1.51%, టెక్ 1.41%, యంత్ర పరికరాలు 1.37% రాణించాయి. బీఎస్ఈలో 2330 షేర్లు లాభాల్లో ముగియగా, 1579 స్క్రిప్లు నష్టపోయాయి. 97 షేర్లలో ఎటువంటి మార్పు లేదు. ఓలా ఎలక్ట్రిక్ బంపర్ హిట్: ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేర్ల నమోదు ఉత్సాహంగా సాగింది. ఇష్యూ ధర రూ.76తో పోలిస్తే, షేరు ట్రేడింగ్ 0.01% తక్కువగా రూ.75.99 వద్ద ప్రారంభమైంది. అనంతరం బలంగా పుంజుకున్న షేరు 19.97% దూసుకెళ్లి రూ.91.18 వద్ద అప్పర్ సర్క్యూట్ను తాకి, అక్కడే ముగిసింది. ట్రేడింగ్ ముగిసేసరికి కంపెనీ మార్కెట్ విలువ రూ.40,217.95 కోట్లుగా నమోదైంది. కొత్త గరిష్ఠానికి ఫారెక్స్ నిల్వలు: ఆగస్టు 2తో ముగిసిన వారానికి మన విదేశీ మారకపు (ఫారెక్స్) నిల్వలు 7.533 బి.డాలర్లు (దాదాపు రూ.63,000 కోట్లు) పెరిగి జీవనకాల గరిష్ఠమైన 674.919 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.56 లక్షల కోట్ల)కు చేరాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తెలిపింది. అంతక్రితం వారం ఫారెక్స్ నిల్వలు 667.386 బి.డాలర్లుగా ఉన్నాయి. సమీక్షిస్తున్న వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 5.162 బి.డాలర్లు పెరిగి 592.039 బి.డాలర్లుగా నమోదయ్యాయి. పసిడి నిల్వలు 2.404 బి.డాలర్లు పెరిగి 60.099 బిలియన్ డాలర్లకు చేరాయి. దేశ ప్రత్యేక ఉపసంహరణ హక్కులు (ఎస్డీఆర్లు) 41 మిలియన్ డాలర్లు తగ్గి 18.161 బిలియన్ డాలర్లకు చేరగా, ఐఎంఎఫ్ వద్ద దేశ నిల్వల స్థానం 8 మిలియన్ డాలర్లు పెరిగి 4.62 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు ఆర్బీఐ గణాంకాలు వెల్లడించాయి. శ్రీనగర్లో 406 ఎకరాల్లో శాటిలైట్ టౌన్షిప్ ప్రాజెక్టు అభివృద్ధి చేసేందుకు జమ్మూ అండ్ కశ్మీర్ ప్రభుత్వం నుంచి రూ.15,000 కోట్ల భారీ ప్రాజెక్టు ఎన్బీసీసీ అందుకుంది. ఇందుకోసం శ్రీనగర్ డెవలప్మెంట్ అథారిటీ (ఎస్డీఏ)తో ఎన్బీసీసీ అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ప్రైవేట్ ప్లేస్మెంట్ పద్ధతిలో నాన్ కన్వెర్టబుల్ డిబెంచర్ల (ఎన్సీడీలు) జారీ ద్వారా రూ.1700 కోట్లు సమీకరించడానికి టాటా కెమికల్స్ సన్నాహాలు చేస్తోంది. రీట్ సంస్థ నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్లో 33 కోట్ల యూనిట్లను దాదాపు రూ.4,550 కోట్లకు బ్లాక్స్టోన్ విక్రయించింది. ప్రస్తుతం నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్లో బ్లాక్స్టోన్కు దాదాపు 43% వాటా ఉంది. ఈనెల 1న నిఫ్టీ సూచీ 25,000 పాయింట్లను అధిరోహించి, ఆపైనే స్థిరపడగా.. అదేరోజు సెన్సెక్స్ ఇంట్రాడేలో 82,000 పాయింట్లపైకి చేరినా, మళ్లీ కాస్త కిందకు చేరింది. తదుపరి వరుసగా 3 రోజులు భారీగా నష్టపోయిన సూచీలు, మళ్లీ కోలుకుంటున్నాయి.

## త్రైమాసికం 135% వృద్ధి తో
## రూ. 4 బిలియన్లకు చేరుకున్న సిగ్నేచర్ గ్లోబల్

న్యూఢిల్లీ : ఢిల్లీ-ఎన్సిఆర్లో బాగా స్థిరపడిన , భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కంపెనీలలో ఒకటి గా గుర్తింపు పొందిన సిగ్నేచర్ గ్లోబల్ 24 తొలి త్రైమాసికంలో రూ. 1.7 బిలియన్లతో పోలిస్తే, ఆదాయ పరంగా 135% వృద్ధి తో రూ. 4.0 బిలియన్లకు చేరుకుంది. మొదటి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ. 0.07 బిలియన్లుగా ఉంది. ఇదే కాలం గత సంవత్సరం లో ఇది రూ. 0.07 బిలియన్ల నష్టం నమోదు చేసింది. ఈ త్రైమాసికంలో, కంపెనీ ఇయర్ ఆన్ ఇయర్ 255% వృద్ధితో 25 త్రైమాసికంలో రూ. 31.2 బిలియన్ల ప్రీ-సేల్స్ సాధించింది. కంపెనీ నికర రుణం ఆర్థిక ఏడాది 24 చివరి నాటికి రూ. 11.6 బిలియన్లతో పోలిస్తే 25 త్రైమాసికం చివరిలో రూ. 9.8 బిలియన్లకు తగ్గింది.

## కరీంనగర్ లో రాయల్ఓక్ ఫర్నిచర్ స్టోర్



కరీంనగర్ : భారతదేశంలోని ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ అయిన రాయల్ఓక్ ఫర్నిచర్, తమ బ్రాండ్ యొక్క అత్యధికంగా అమ్ముడవుతున్న కంట్రీ కలెక్షన్ నుండి ప్రేరణ పొంది కరీంనగర్కు పునరుద్ధరించిన ఇంటీరియర్స్ను తీసుకువస్తోంది. కస్టమర్లు మలేషియా, ఇటాలియన్, అమెరికన్ మరియు ఎంపరర్ ఆఫర్ల ద్వారా అంతర్జాతీయ సొబగులు సొంతం చేసుకోవచ్చు. ప్రారంభోత్సవం గురించి రాయల్ఓక్ ఫర్నిచర్ చైర్మన్ విజయ సుబ్రమణ్యం మాట్లాడుతూ, "కరీంనగర్లో స్టోర్ను ప్రారంభించడం ఆనందంగా ఉంది. ఇక్కడి వాసులకు, ఈ స్టోర్ అత్యాధునిక, లగ్జరీ ఫర్నిచర్ మరియు గృహాలంకరణను అందిస్తోంది. రాయల్ఓక్ ఫర్నిచర్లో, మా కస్టమర్లకు మా అంకితమైన కంట్రీ కలెక్షన్ ద్వారా ఫర్నిచర్ కంటే ఎక్కువ అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. స్వాతంత్ర్య దినోత్సవ సేల్ నుండి మా కస్టమర్లు గొప్పగా ప్రయోజనం పొందగలరని మేము ఆశిస్తున్నాము " అని అన్నారు.

# కేంద్ర కేబినెట్ కార్యదర్శిగా టీవీ సోమనాథన్

● రాజీవ్ గౌబా స్థానంలో నియామకం ● ఈనెల 30న సోమనాథన్ బాధ్యతల స్వీకరణ ● తమిళనాడు కేడర్ 1987 బ్యాచ్ ఐఏఎస్ అధికారి ● రాజీవ్ గౌబా మూడుసార్లు పదవీకాలాన్ని పొడిగించిన కేంద్రం

ఢిల్లీ: కేంద్ర కేబినెట్ కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి టీవీ సోమనాథన్ నియమితులయ్యారు. రెండు సంవత్సరాల పాటు కేబినెట్ సెక్రటరీగా సోమనాథన్ కొనసాగనున్నారు. సోమనాథన్ నియామకాన్ని కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది. ఈనెల 30వ తేదీన సోమనాథన్ బాధ్యతలు స్వీకరిస్తారు. సోమనాథన్ తమిళనాడు కేడర్కు చెందిన 1987 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. రాజీవ్ గౌబా స్థానంలో సోమనాథన్ కేబినెట్ సెక్రటరీగా నియమితులయ్యారు. సోమనాథన్ ప్రస్తుతం కేంద్ర ఆర్థిక కార్యదర్శిగా మరియు వ్యయ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆగస్టు 30 నుంచి రెండేళ్ల పాటు ఈ పదవిలో ఉండనున్నారు. కేబినెట్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించే వరకు కేబినెట్ సెక్రటేరియట్లో స్పెషల్ డ్యూటీ ఆఫీసర్గా కూడా సోమనాథన్ పని చేస్తారని అధికారిక ఉత్తర్వులో పేర్కొంది. రాజీవ్ గౌబా ఐదేళ్ల క్రితం ఆగస్టు 30, 2019న కేబినెట్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు. ఈయన పదవీకాలం ఇప్పటికే ముగిసింది. అయినా కూడా రాజీవ్ గౌబా పదవీకాలాన్ని మూడుసార్లు పొడిగించారు.



# వయనాడ్‌లో ప్రధాని మోడీ ఏరియల్ సర్వే

● బాధితుల కష్టాలు విని చలించిన మోడీ ● బాధితులను ఓదార్చిన ప్రధాని ● ప్రకృతి విలయంపై అధికారులతో సమీక్ష ● రెస్క్యూ ఆపరేషన్ ను ప్రధానికి వివరించిన అధికారులు

వయనాడ్: ఊహించని విపత్తుతో కకావికలం అయిన కేరళలోని వయనాడ్ ప్రాంతంలో శనివారం ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించారు. ప్రకృతి విలయం సృష్టించిన విధ్వంసం తాలూకు శిధిలాలు.. పునరావాస చర్యలను ఏరియల్ సర్వే చేసి పరిశీలించారు. ఆప్తుల్ని కోల్పోవడంతో పాటు ఆస్తుల్ని పోగొట్టుకుని దు:ఖ సముద్రంలో ఉన్న బాధితులకు ప్రధాని మోడీ అండగా నిలిచారు. వారి కష్టాలను, బాధలను తెలుసుకుని చలించిపోయారు. ఉదయం 11 గంటలకు కన్నూర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోడీకి కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, సీఎం పినరయి విజయన్ స్వాగతం పలికారు. అనంతరం వీరంతా వాయుసేన హెలికాప్టర్లో వయనాడ్కు బయల్దేరారు. ఆ మార్గంలోనే కొండచరియలు విరిగిపడి తీవ్రంగా దెబ్బతిన్న ముండక్కై, చురాల్మల తదితర ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే చేశారు. ప్రధాని వెంట కేంద్రమంత్రి సురేశ్ గోపి కూడా ఉన్నారు.



కొండచరియలు విరిగిపడి కొట్టుకుపోయిన గ్రామాలను, పరిసరాలను మోడీ కలియ తిరిగి చూశారు. ఈ సందర్భంగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే దెబ్బతిన్న ప్రభుత్వ జీవీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు. పిల్లలను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలను చూసి మోడీ చలించిపోయారు. ఈ స్కూల్లో 582 మంది విద్యార్థులు ఉండగా అందులో 27 మంది విద్యార్థులు గల్లంతైనట్లు సమాచారం. దాదాపు పాఠశాలలో 15 నిమిషాల పాటు ప్రధాని మోడీ గడిపారు. అలాగే కొత్త పాఠశాల భవనానికి సంబంధించిన ప్రణాళికలను కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితుల పునరావాస కేంద్రాన్ని, ఆస్పత్రిలో కోలుకుంటున్న బాధితుల్ని మోడీ పరామర్శించారు. ప్రధాని వెంట ముఖ్యమంత్రి పినరాయి విజయన్, కేంద్రమంత్రి సురేష్ గోపి, అధికారులు ఉన్నారు. సహాయక చర్యల్లో భాగంగా భారత సైన్యం అత్యంత వేగంగా నిర్మించిన 190 అడుగుల బెయిలీ వంతెనను ప్రధాని మోడీ సందర్శించారు. దాని గుండా నడిచి రక్షణ అధికారులతో సంభాషించారు. పర్యటన అనంతరం వయనాడ్ పరిస్థితిపై మోడీ సమీక్షించారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఇతర అధికారులు పాల్గొన్నారు. కేరళ ప్రభుత్వం విపత్తు ప్రభావిత ప్రాంతంలో పునరావాసం మరియు సహాయక చర్యల కోసం రూ. 2,000 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. జూలై 29, 30వ తేదీల్లో వాయనాడ్లో కొండచరియలు విరిగిపడి 226 మంది చనిపోయినట్లు అధికారులు ప్రకటించారు. మరో 150 మందికి పైగా తప్పిపోయారు. కొండచరియలు విరిగిపడటంతో వందలాది ఇళ్లు నేలమట్టమయ్యాయి. దీంతో అనేక మంది నిరాశ్రయులయ్యారు.



# మరింత దృఢంగా పోరాడతా

● ఝూర?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్
● ఫిర్యాదులు, సక్షాధారాలు లేకున్నా 150రోజులు జైల్లో పెట్టారు
● తన చేతిపై వేసిన ఖైదీ గుర్తు ఫొటోను ఎక్స్‌లో పోస్టు చేసిన సీఎం
● ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లకు చిహ్నంగా పేర్కొన్న సోరెన్



రాంచీ: ప్రజలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతానని ఝూర?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ పేర్కొన్నారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. తాను జైలు నుంచి విడుదలయ్యే సమయంలో ఆయన చేతిపై వేసిన ఖైదీ గుర్తు ఫొటోను ఎక్స్‌లో పంచుకున్నారు. దానిని ప్రస్తుతం ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లకు చిహ్నంగా అభివర్ణించారు. "ఈ రోజు నా పుట్టిన రోజు. ఇటీవల జైలు నుంచి విడుదలైనప్పుడు నాపై వేసిన ఈ గుర్తు నాది మాత్రమే కాదు. దేశ ప్రజలందరిది. ప్రస్తుతం మన ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లకు ఇది చిహ్నం. ఎలాంటి ఫిర్యాదులు, సాక్ష్యాధారాలు లేకుండా ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని 150 రోజులు జైల్లో ఉంచారు. ఇక సామాన్య గిరిజనులు, దళితులు, అణగారిన వర్గాల ప్రజల విషయంలో ఏవిధంగా వ్యవహరిస్తారో అర్థమవుతోంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు నుంచి అన్నివర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడాలని మరింత ధ్రుఢంగా సంకల్పించుకున్నట్లు సోరెన్ తెలిపారు. కులం, మతం, రంగు, వస్త్రధారణ వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల తరపున పోరాడతానని తెలిపారు. అందరికీ సమన్యాయం, హక్కులు ఉండే సమాజాన్ని నిర్మించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు.భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఝూర?ండ్ ముక్తిమోర్చ కార్యనిర్వాహక అధ్యక్షుడు హేమంత్ సోరెన్‌ను ఈ ఏడాది జనవరి 31న ఈడీ అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఆయన బిర్సాముండా జైల్లో ఉన్నారు. ఈ సమయంలో జేఎంఎం పార్టీ నేత చంపయీ సోరెన్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. కాగా జూన్ 28న ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. 5 నెలల తర్వాత జులై 4న ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు

# ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు సంపన్న శ్రేణిని వర్తింపజేయం

● కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం ● సుప్రీంకోర్టు సూచనను పరిగణనలోకి తీసుకోం ● అంబేద్కర్ రాజ్యాంగ విధానం ప్రకారమే కోటా ● కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్



ఢిల్లీ: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు సంపన్న శ్రేణిని (క్రీమీలేయర్) వర్తింపజేయకూడదని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఈ అంశంలో సుప్రీంకోర్టు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకోకూడదని నిశ్చయించింది. శుక్రవారం రాత్రి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో విస్తృతంగా చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సమాచార, ప్రసారశాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

'రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు ఈ నెల 1న ఒక తీర్పు ఇచ్చింది. అందులో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై కొన్ని సూచనలు చేసింది. దీనిపై మంత్రివర్గ సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. చివరకు బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో స్పష్టం చేసిన విధానానికి సంపూర్ణంగా కట్టుబడి ఉండాలని క్యాబినెట్ తీర్మానించింది. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లలో ఎస్సీ, ఎస్టీలకు సంపన్న శ్రేణి నిబంధన లేదు. ఆ ప్రకారమే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కొనసాగాలని క్యాబినెట్ నిర్ణయించింది' అని వివరించారు.

**3 కోట్ల కొత్త ఇళ్ల నిర్మాణం :** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద గ్రామీణ ప్రాంతాల్లో 2 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో కోటి ఇళ్ల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. పట్టణాల్లో ఈడబ్ల్యూఎస్ ఇళ్లు పొందడానికి రూ.3 లక్షల వరకు, ఎల్ఐజీ ఇళ్లు పొందడానికి రూ.3 లక్షల నుంచి రూ.6లక్షల వరకు, ఎంఐజీ ఇళ్లు పొందడానికి రూ.9 లక్షల వరకు వార్షికాదాయం ఉన్నవారు అర్హులు. ఈ ఇళ్ల నిర్మాణం కోసం తీసుకునే రుణాల్లో తొలి రూ.8 లక్షలపై 12 ఏళ్లకాలానికి 4% వడ్డీ రాయితీ ఇస్తారు. గరిష్ఠంగా ఒక్కో లబ్ధిదారుకు రూ.1.80 లక్షల సబ్సిడీ అందిస్తారు. పట్టణాల్లో నిర్మించే ఇళ్ల ఒక్కో యూనిట్కు కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష సమకూరుస్తాయి.

కేంద్రం రైతులకు నాణ్యమైన ఉద్యానవన మొక్కలను అందించేందుకు రూ.1,765.57 కోట్లతో క్లీన్ప్లాంట్ ప్రోగ్రాం అమలు చేయాలని నిర్ణయించింది. 2023 బడ్జెట్లో చేసిన ప్రకటనను అనుసరించి ఈ పథకాన్ని అమల్లోకి తెస్తోంది. దీనిద్వారా నర్సరీలకు అవసరమైన చేయూతనందించి నాణ్యమైన మొక్కలు తయారు చేసేలా చేస్తారు. దీనివల్ల వినియోగదారులకు వైరస్ లేని మంచి మొక్కలు అందుబాటులోకి వస్తాయి. తద్వారా ఉత్పత్తి పెరుగుతుంది.

# మాల్దీవుల్లో భారత్ యూపీఐ సేవలు

● అవగాహన ఒప్పందం పై ఇరుదేశాల సంతకం ● టూరిజం పెంచేందుకు భారత్ చొరవ ● మాల్దీవుల్లో విదేశాంగ మంత్రి జైశంకర్ 3 రోజుల టూర్ ● డిజిటల్ లావాదేవీలు గేమ్ ఛేంజర్ అన్న జైశంకర్



మలే: మాల్దీవుల్లో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ) వ్యవస్థను అమలు చేయడానికి మాల్దీవులతో భారతదేశం అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. ఈ చొరవ వల్ల మాల్దీవుల పర్యాటక పరిశ్రమను గణనీయంగా పెంచుతుందని అంచనా వేస్తున్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మూడు రోజుల అధికారిక పర్యటన సందర్భంగా శుక్రవారం ఈ ఒప్పందాన్ని అధికారికంగా ప్రారంభించారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యొక్క ఆవిష్కరణ అయిన యూపీఐ సిస్టమ్ మొబైల్ ఫోన్ల ద్వారా తక్షణ ఇంటర్ బ్యాంక్ లావాదేవీలను అనుమతిస్తుంది. భారతదేశంలో డిజిటల్ లావాదేవీలు, ఆర్థిక చేరికలలో గేమ్ ఛేంజర్ అని జైశంకర్ ప్రశంసించారు.

ప్రస్తుతం ప్రపంచంలోని రియల్ టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో 40% మన దేశంలోనే జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మాల్దీవుల్లో ఈ డిజిటల్ ఆవిష్కరణ విజయవంతంగా అమలు అవుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. యూపీఐ పరిచయం మాల్దీవుల పర్యాటక రంగాన్ని గణనీయంగా పెంచుతుందని జైశంకర్ హైలైట్ చేశారు. ఇది దేశం యొక్క జీడీపీలో దాదాపు 30%, ఇంకా ఆ దేశ విదేశీ మారకపు ఆదాయంలో 60శాతంకు పైగా ఉంది. ఈ సందర్భంగా.. ఇరువైపులా వాటాదారులకు నేను శుభాకాంక్షలు తెలుపుతున్నాను. త్వరలో ఇక్కడ మొదటి యూపీఐ లావాదేవీని చూస్తామని ఆశిస్తున్నాను. సాంకేతిక పురోగతి ద్వారా మాల్దీవులతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి భారతదేశం నిబద్ధతను ఈ చర్య నొక్కి చెబుతుంది అని ఆయన అన్నారు.

నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్, సివిల్ సర్వీసెస్ కమీషన్ మధ్య అదనంగా 1,000 మంది సివిల్ సర్వీసెస్ అధికారులకు శిక్షణ ఇవ్వడంపై ఎంఓయూ పునరుద్ధరణను జైశంకర్ స్వాగతించారు. మాల్దీవుల విదేశాంగ మంత్రి మూసా జమీర్ జైశంకర్ భావాలను ప్రతిధ్వనించారు. భారతదేశాన్ని వారి సమీప మిత్రులలో మరియు కీలకమైన అభివృద్ధి భాగస్వామిగా అభివర్ణించారు. ఈ పరస్పర ప్రయోజనకరమైన భాగస్వామ్యాన్ని పటిష్టం చేసేందుకు, ఇరు దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని పెంపొందించేందుకు ఆయన నిబద్ధత వ్యక్తం చేశారు. మాల్దీవులు, భారతదేశం మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలను ప్రారంభించడానికి అధ్యక్షుడు ముయిజు యొక్క ప్రతిపాదనను జమీర్ తెలియజేశారు. ఇది వాణిజ్య సరళీకరణను ప్రోత్సహిస్తుందని., రెండు దేశాలలో వ్యాపార నష్టాలను తగ్గించగలదని అతను నమ్ముతున్నాడు. రెండు దేశాలకు చెందిన అధికారులకు ఉమ్మడి వ్యాయామాలను కొనసాగించడానికి శిక్షణ అవకాశాలను విస్తరించడానికి రెండు దేశాలు అంగీకరించాయి. హిందూ మహాసముద్ర ప్రాంతంలో జాతీయ భద్రత, స్థిరత్వాన్ని నిర్ధారించడంలో వారి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది.

# ప్రధాని మోడీకి రాహుల్ గాంధీ థాంక్స్

● వయనాడ్ సందర్శించినందుకు మోడీకి రాహుల్ థాంక్స్ ● జాతీయ విపత్తుగా ప్రకటిస్తారనే నమ్మకం ఉందని వెల్లడి ● కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని సందర్శించిన మోడీ

ఢిల్లీ: కొండచరియలు విరిగిపడటం వల్ల కేరళలోని వయనాడ్ ప్రాంతం దారుణంగా దెబ్బతింది. ఈ విషాద ఘటనలో 400 మంది కన్నా ఎక్కువ ప్రజలు మరణించారు. చాలా ఇళ్లు ధ్వంసమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోడీ శనివారం వయనాడ్ పర్యటనకు వెళ్లారు. ఈ ఘటనలో బాధిత ప్రజలను నేరుగా కలిశారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని ఏరియల్ సర్వే చేశారు. స్థానిక ఆస్పత్రిని సందర్శించి, బాధితులను పరామర్శించారు. బాధితుల కోసం ఏర్పాటు చేసిన సహాయక శిబిరాన్ని సందర్శించారు. పర్యటనలో ఎంత మంది పిల్లలు తమ వారిని పోగొట్టుకున్నారని కేరళ సీఎం పినరయి విజయన్ కేంద్ర మంత్రి సురేష్ గోపీలను అడిగి తెలుసుకున్నారు. విపత్తు ప్రభావిత ప్రాంతంలో పునరావాసం మరియు సహాయక చర్యల కోసం రూ.2వేల కోట్ల ఆర్థిక సహాయాన్ని కేరళ ప్రభుత్వం కోరింది.

**స్వాగతించిన రాహుల్ గాంధీ :** ప్రధాని నరేంద్రమోడీ వయనాడ్ని సందర్శించడాన్ని ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్వాగతించారు. "ఈ భయంకరమైన విషాదాన్ని వ్యక్తిగతంల తెలుసుకునేం దుకు వయనాడ్ని సందర్శించినందుకు మోడీజీకి ధన్యవాదాలు. ఇది మంచి నిర్ణయం. విధ్వంసాన్ని ప్రధాని ప్రత్యక్షంగా చూసిన తర్వాత జాతీయ విపత్తుగా ప్రకటిస్తారని నాకు నమ్మకం ఉంది" అంటూ ఆయన ఎక్స్లో ట్వీట్ చేశారు. అంతకుముందు ప్రమాద ప్రాంతాన్ని రాహుల్గాంధీ, ప్రియాంకా గాంధీ సందర్శించారు. బాధితులను పరామర్శించారు. జూలై 30న, వాయనాడ్లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో 416 మంది మరణించారు ,150 మందికి పైగా తప్పిపోయారు.



## ద.కొరియాపై 'కిమ్' కవ్వింపులు

సియోల్: దాయాది దేశాలైన ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య ఎప్పుడూ ఉద్రిక్త వాతావరణమే ఉంటుంది. కిమ్ సర్కారు పొరుగు దేశంపై తాజాగా మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడింది. దక్షిణ కొరియా వైపుగా చెత్త బెలూన్లను ఎగురవేసినట్లు సియోల్ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే జాగ్రత్తగా ఉండాలంటూ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది.

సియోల్కు ఉత్తరాన ఉన్న ప్రాంతాల వైపుగా బెలూన్లను ఎగురవేసినట్లు దక్షిణ కొరియా 'జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్' తెలిపింది. గగనతలం నుంచి వచ్చే చెత్త బెలూన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అధికారులు సూచించారు. తమ సమీపంలో ఏదైనా బెలూన్లు, అనుమానిత వస్తువులు గుర్తిస్తే తక్షణమే మిలిటరీ లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కొద్ది కాలంగా ఇరు దేశాల మధ్య 'చెత్త బెలూన్ల' ఘర్షణ జరుగుతున్న సంగతి తెలిసిందే.

ఇటీవలి కాలంలో కాగితాలు, దుస్తులు, సిగరెట్ పీకలు, ప్లాస్టిక్,వస్తువులతో కూడిన చెత్త బెలూన్లను సియోల్కు పంపించింది.ద.కొరియాకు వచ్చిన బెలూన్ల కారణంగా సంభవించిన ఆస్తి నష్టంపై ఎలాంటి సమాచారం లేదు.

# బంగ్లాదేశ్‌లో మళ్లీ అల్లర్లు

● సుప్రీంకోర్టును చుట్టుముట్టిన నిరసనకారులు ● గంటలో రాజీనామా చేయాలంటూ చీఫ్ జస్టిస్కు డెడ్ లైన్ ● రాజీనామాకు ఓకే అంటూ.. జడ్జీలతో భేటీకి చీఫ్ జస్టిస్ పిలుపు ● కేంద్ర బ్యాంక్ గవర్నర్ అబ్దుర్ రవూఫ్ కూడా రాజీనామా

ఢాకా: ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లిపోయినా.. ఆందోళనకారులు శాంతించడం లేదు. తాజాగా శనివారం మరోసారి అల్లర్లు చెలరేగాయి. ఈసారి నిరసనకారులు సుప్రీంకోర్టును టార్గెట్ చేసి చుట్టుముట్టారు. గంట సేపట్లో చీఫ్ జస్టిస్ వెంటనే రాజీనామా చేయాలని డెడ్ లైన్ పెట్టి నిరసనకు దిగారు. అలాగే ఇతర న్యాయమూర్తులు కూడా దిగిపోవాలంటూ కోర్టు వద్ద నిరసన నినాదాలు చేశారు. దీంతో చీఫ్ జస్టిస్ దిగొచ్చారు. తాను రాజీనామా చేస్తానని ప్రకటించారు. ఇతర న్యాయమూర్తులతో సమావేశానికి పిలుపునిచ్చారు. అయితే దీనికి తాత్కాలిక ప్రభుత్వం అనుమతి లేదని, అలాగే ఆయన దేశం విడిచి పారిపోవచ్చనే వార్తలతో ఈ నిరసనలు ఒక్కసారిగా చెలరేగాయి. విద్యార్థులతో పాటు పలువురు నిరసన కారులు సుప్రీంకోర్టు వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. దీంతో న్యాయమూర్తుల సమావేశం అర్థాంతరంగా ఆగిపోయింది. అక్కడితో శాంతించని ఆందోళనకారులు కోర్టును చుట్టుముట్టారు. చీఫ్ జస్టిస్ గంటలో దిగిపోవాలంటూ డిమాండ్లు చేయగా.. ఆయన అందుకు అంగీకరించాల్సి వచ్చింది. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా ఇటీవల వైదొలిగిన విషయం తెలిసిందే. ఆమె ప్రస్తుతం భారత్లో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి యూనస్ను సారథిగా నియమితుల య్యారు. జులై నుంచి దశలవారీగా జరుగుతోన్న ఆందోళనల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వీటిన వెనక విదేశీ హస్తం ఉందంటూ కథనాలు వెలువడ్డాయి.

**భద్రతపై హామీ ఇవ్వండి–ఆర్మీచీఫ్కి బీసీబీ విజ్ఞప్తి**



మరో రెండు నెలల్లో మహిళల టీ20 ప్రపంచకప్ జరగనుంది. అందుకు వేదిక బంగ్లాదేశ్. ఇప్పుడు అక్కడ అల్లర్లు కొనసాగుతూనే ఉండటంపై క్రికెట్ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ప్లేయర్ల భద్రతపై తమకు హామీ ఇవ్వాలని ఆ దేశ ఆర్మీ చీఫ్కు బంగ్లా క్రికెట్ బోర్డు విజ్ఞప్తి చేసింది. ఆర్మీ చీఫ్ వాకెర్ ఉజ్ జమాన్కు బీసీబీ లేఖ రాసినట్లు కథనాలు వచ్చాయి. అక్టోబరు 3వ తేదీ నుంచి 20 వరకు పొట్టి కప్ జరగనుంది. సెప్టెంబర్ చివరివారంలో వార్మప్ మ్యాచ్ల సందడి మొదలుకానుంది. బంగ్లాదేశ్లో పరిస్థితులపై ఐసీసీ కూడా నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఒకవేళ అక్కడ వీలుకాకపోతే.. భారత్తోపాటు యూఏఈ, శ్రీలంకను ఇతర ఛాయిస్గా ఐసీసీ భావిస్తున్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు బంగ్లాదేశ్ కేంద్ర బ్యాంక్ గవర్నర్ అబ్దుర్ రవూఫ్ తాలుక్దర్ కూడా శుక్రవారం తన పదవికి రాజీనామా చేశారు.

# మాల్దీవుల అధ్యక్షుడు మయిజ్జు మరోసారి యూటర్న్

● భారత్ మా సన్నిహిత మిత్ర దేశమంటూ పొగడ్తలు ● గతంలో చైనాకి అనుకూలంగా భారత్ని దూరం పెట్టిన ముయిజ్జూ ● ఆర్థిక కష్టాలతో మరోసారి భారత్ కు సన్నిహితంగా యూ-టర్న్ ● సాయంలో ముందుంటుందని భారత్ పై ప్రశంసలు

మలే: "ఇండియా అవుట్" నినాదంతో అధికారంలోకి వచ్చి, చైనా అనుకూల, భారత వ్యతిరేక విధానాన్ని అవలంభించిన మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జూకి త్వరగానే తత్వం బోధపడింది. తాజాగా మరోసారి యూటర్న్ తీసుకున్నారు. భారత్ పట్ల సానుకూల వ్యాఖ్యలు చేశారు. మాల్దీవులు సన్నిహిత మిత్ర దేశాల్లో భారత్ ఒకటని, ముఖ్యమైన భాగస్వామి అన్నారు. తమ దేశం అవసరంలో ఉన్నప్పుడల్లా సాయంలో ముందుంటుందని ప్రశంసించారు. అధ్యక్ష కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహ్మద్ ముయిజ్జూ ఈ విధంగా స్పందించారు.

భారత్ ఎల్లప్పుడు సమీప మిత్రదేశాల్లో ఒకటి, అమూల్యమైన భాగస్వాములు, మాల్దీవులకు అవసరం ఉన్నప్పుడు భారత్ సాయం అందించింది" అని అన్నారు. గతేడాది చివరి నాటికి భారత్కు మాల్దీవులు దాదాపు 400.9 మిలియన్ డాలర్లు బకాయిపడింది. దీనిని తిరిగి చెల్లించడంలో ఉపశమనం కలిగించాలని కొద్దినెలల క్రితం ద్వీప దేశం ప్రాధేయపడింది. అందుకు భారత్ అంగీకరించింది. తమ దేశానికి ఉదారమైన, నిరంతర సాయం చేసిన ప్రధాని నరేంద్రమోడీకి, భారత ప్రభుత్వానికి, భారత దేశ ప్రజలకు ఆయన తన కృతజ్ఞతలు తెలిపారు. మాల్దీవుల్లోని 28 దీవుల్లో నీటి సరఫరా, మురుగునీటి పారుదల సౌకర్యాలను భారతదేశం లైన్ ఆఫ్ క్రెడిట్ ఫెసిలిటీ ద్వారా ఎగ్జిమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిధులు అందచేసింది. ఆ పనులు పూర్తైన సందర్భంగా శనివారం ప్రెసిడెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన భారత్ పై పొగడ్తల వర్షం కురిపించారు. భారత్ కార్యక్రమాలు మాల్దీవులు గణనీయమైన ఆర్థిక లాభాలను అందించడానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థలను ఉత్తేజపరిచేందుకు మరియు దేశం యొక్క మొత్తం శ్రేయస్సును సమిష్టిగా పెంచడానికి సిద్ధంగా ఉన్నాయని ఉద్ఘాటించారు. ఈ ప్రాజెక్టులు భారత్తో మాల్దీవుల ద్వైపాక్షిక సంబంధాలలో కీలక మైలురాళ్లను సూచిస్తాయని ఆయన హైలైట్ చేశారు. గతంలోనూ రుణ విముక్తి కోసం ముయిజ్జు విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. మాల్దీవులు–భారత్ మధ్య శాశ్వతమైన సంబంధాలు కలిగి ఉందని చెప్పారు. శతాబ్దాల స్నేహం, పరస్పర గౌరవం, లోతైన సంబంధాలు ఇరు దేశాల సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని ఆయన అన్నారు. మాల్దీవులు భారతీయ ప్రజలతో చారిత్రాత్మక సంబంధాలకు ఎంతో విలువనిస్తుందని చెప్పారు. ఈ సంబంధాలను పరిరక్షించడానికి, మెరుగుపరచడానికి అంకితభావంతో ఉన్నామని ఆయన అన్నారు. రాబోయే సంవత్సరాల్లో ఇరు దేశాల సహకారం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



ప్రస్తుతం మాల్దీవుల్లో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పర్యటిస్తున్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం కావడంపై ఆ దేశ మంత్రులతో పాటు ప్రెసిడెంట్ మహ్మద్ ముయిజ్జూతో కూడా భేటీ అయ్యారు. జూన్ నెలలో ప్రధాని నరేంద్రమోడీ ప్రమాణస్వీకారం కోసం ముయిజ్జూ ఢిల్లీకి వచ్చారు. అధికారం చేపట్టిన తర్వాత భారత వ్యతిరేక విధానాలు, చైనా అనుకూల విధానాలు అనుసరించడంతో ఇరు దేశాల మధ్య దౌత్య వివాదం ఏర్పడింది. ఇదే కాకుండా ప్రధాని మోడీ లక్షద్వీప్ పర్యటన సమయంలో ఆ దేశ మంత్రులు నోరుపారేసుకున్నారు. ఆ తర్వాత భారతీయ పర్యాటకులు మాల్దీవుల్ని బాయ్కాట్ చేశారు. దీంతో ఆ దేశం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడంతో భారత్ ఎంత ముఖ్యమో వారికి తెలిసి వచ్చింది. తమ దేశానికి రావాలంటూ ఆ దేశ ప్రభుత్వం, భారత పర్యాటకులనున వేడుకుంటోంది.

## జేడీయూలో 'వక్ఫ్ బిల్లు' కల్లోలం



పాట్నా: వక్ఫ్ బోర్డు 'అపరిమిత అధికారాల'కు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లుని తీసుకువచ్చింది. అయితే, ఈ బిల్లుపై ప్రతిపక్షాలు ఆందోళన చేయడంతో, జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)ని కేంద్రం ఏర్పాటు చేసింది. ఇదిలా ఉంటే ఎన్డీయే మిత్రపక్షాలైన టీడీపీ, జేడీయూ ఈ బిల్లుకు లోక్సభలో మద్దతు ప్రకటించింది. కాగా, క్షేత్రస్థాయిలో మాత్రం నితీష్ కుమార్కి చెందిన జేడీయూ పార్టీలో 'వక్ఫ్ బిల్లు' చీలికలువ వచ్చినట్లు తెలుస్తోంది. ఈ బిల్లుపై పార్టీ నేతలు రెండుగా చీలిపోయారు.

ఇటీవల బిల్లుకు జేడీయూ ఎంపీ, కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ మద్దతు తెలిపారు. ఇది వక్ఫ్ బోర్డుల పనితీరులో పారదర్శకతను తీసుకురావడానికి తెచ్చిన బిల్లుగా పేర్కొన్నారు. ఇది ముస్లింలకు వ్యతిరేకం కాదని అన్నారు. ఈ బిల్లు మసీదు లేదా దేవాలయానికి సంబంధించింది కాదని, వక్ఫ్ బోర్డుల పారదర్శకతను ప్రోత్సహించడానికి తెచ్చినదని చెప్పారు. అయితే, రంజన్ సింగ్ వ్యాఖ్యలపై జేడీయూ నేత, మాజీ ఎమ్మెల్సీ గులాం గౌస్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 7 లక్షల ఎకరాల్లో విస్తరించి ఉన్న వక్ఫ్ బోర్డు భూములను స్వాధీనం చేసుకునేందుకు ఈ బిల్లు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా బీజేపీ ఈ బిల్లుని తీసుకువచ్చిందని అన్నారు. వక్ఫ్ భూముల్ని లాక్కోవడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని చెప్పారు.

మరో జేడీయూ నేత, ముఖ్యమంత్రి కీలక సహాయకుడు విజయ్ కుమార్ చౌదరి వక్ఫ్ బిల్లును జేపీసీకి పంపాలన్న కేంద్ర నిర్ణయాన్ని ప్రశంసించారు. మైనారిటీ కమ్యూనిటీలో ఈ బిల్లుపై భయాలు ఉన్నాయని, అయితే జేపీసీ పరిశీలనకు పంపాలన్న కేంద్రం నిర్ణయాన్ని సమర్థించారు. మైనారిటీ వర్గాలకు సంబంధించిన సమస్యలను అత్యంత సున్నితత్వంతో పరిష్కరించాలని మా నేత నితీష్ కుమార్ నమ్ముతారని చెబుతున్నారు.

## జగనన్నా! దువ్వాడను సస్పెండ్ చేయండి

టెక్కలి.... టెక్కలిలోని వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఇంటి వద్ద మరోసారి ఉద్రిక్తత నెలకొంది. ఆయన ఇంటి ముందు భార్య వాణి, కూతురు హైంధవి బైఠాయించి నిరసనకు దిగారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. దువ్వాడను వెంటనే ఎమ్మెల్సీగా, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని జగనన్నను కోరుతున్నాను. వైసీపీ దీనిపై కచ్చితంగా ఆలోచించాలి. మాకు న్యాయం చేయాలి అని వాణి డిమాండ్ చేశారు. తన గురించి దువ్వాడ శ్రీనివాస్ నీచంగా మాట్లాడటం సబబేనా అని వాణి ప్రశ్నించారు. ఎలాంటి వాళ్లను జగన్ పార్టీలో ఎలా ఉంచుకుంటారని ప్రశ్నించారు. దువ్వాడను వెంటనే ఎమ్మెల్సీగా సస్పెండ్ చేయాలని, పార్టీ నుంచి బహిష్కరించాలని జగనన్న కోరుతున్నా అని అన్నారు. దీనిపై వైసీపీ కచ్చితంగా ఆలోచించాలని.. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఏపీలో రాష్ట్రపతి పాలన అసాధ్యం

● జగన్ డిమాండ్ చూసి నవ్వుకుంటున్నారు
● మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

అమరావతి ... ఏపీలో రాష్ట్రపతి పాలన అసాధ్యమని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు అన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్ రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేయడం చూస్తుంటే.. రాజకీయాల్లో ఆయనకు ఓనమాలు తెలియనవే భావన కలుగుతుందని విమర్శించారు. జగన్ మాటలకు జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. దివంగత నేత వైఎస్సార్ తనకు భగవంతుడితో సమానమని.. దయచేసి ఇలాంటి డిమాండ్లు చేసి నవ్వుల పాలు కావద్దని సూచించారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడితో ఇటీవల సమావేశం కావడం పట్ల కూడా గోనె ప్రకాశ్ రావు స్పందించారు. మాజీ ఎమ్మెల్యేగా చంద్రబాబును మర్యాదపూర్వకంగానే కలిశానని అన్నారు. ఏమీ ఆశించి ముఖ్యమంత్రిని కలవలేదని.. ఎలాంటి రాజకీయ పదవులు తీసుకునే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం తాను ఓల్డ్ ఏజ్ హోమ్లో ఉంటున్నానని.. తాను చనిపోయేంత వరకు వృద్ధాశ్రమంలోనే ఉంటానని పేర్కొన్నారు. తాను ఒక రాజకీయ విశ్లేషకుడిని మాత్రమేని స్పష్టం చేశారు.

# ప్రకృతి వ్యవసాయంపై జిల్లావారీగా ప్రణాళికలు

● ప్రతీ మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం ● ప్రకృతి వ్యవసాయ రెండవ రోజు వర్క్ షాప్‌లో జిల్లా అధికారుల బృంద చర్చలు, ప్రదర్శన



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:వారంలో రెండు రోజులు ప్రకృతి వ్యవసాయంపై విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ ఆదేశించారు. పొలం పిలుస్తుంది అనే ఈ కార్యక్రమంలో బీడుభూములలో డ్రాట్ ప్రూఫింగ్ మోడల్, గ్రేడ్, మోడల్స్ డెవలప్ చేయాలి అని సూచించారు. ప్రతి గ్రామంలో రైతు సేవ కేంద్రాల ద్వారా ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను పంట లో నమోదు చేయించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ వర్క్ షాప్ మరియు అవగాహన కార్యక్రమంలో భాగంగ శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు బృందాలుగా విడిపోయి జిల్లాల వారీగా ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల అమలుపై ప్రణాళికలు రూపొందించారు. వ్యవసాయ శాఖతో పూర్తిగా సమన్వయమై ప్రకృతి వ్యవసాయాన్ని, అందులో దాగియున్న సైన్స్ ను సంపూర్ణంగా అర్థం చేసుకొనేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థాయిల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ ప్రతేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజ శేఖర్ మాట్లాడుతూ ప్రతి రైతులు ప్రకృతి వ్యవసాయ మోడల్స్ వేయించే విధంగా శిక్షణ ఇవ్వాలి అని అన్నారు. రాబోయే రోజులలో ప్రతి నియోజక వర్గానికి ఇద్దరు మోడల్ మేకర్స్ తో మోడల్స్ వేయించడానికి కృషి చేస్తాము అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ ఢిల్లీ రావు, రైతు సాధికార సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ రామారావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ శామ్యూల్ ఆనంద్, సలహాదారులు శ్రీ రాయుడు, శ్రీ మురళీధర్ , చీఫ్ టెక్నాలజీ ఇన్నోవేటివ్ ఆఫీసర్ శ్రీ లక్ష్మా నాయక్ పాల్గొన్నారు.

**ప్రధాన నిర్ణయాలు :** ఈ కార్యక్రమంలో ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా పంట మరియు ప్రకృతి వ్యవసాయ రైతుల నమోదుపై ప్రతిపాదనలు తయారు చేయడం , జోన్ల వారీగా ఏ గ్రేడ్, ఏ టీ ఎం, డ్రాట్ ప్రూఫ్ మోడల్, 365 రోజుల పాటు పచ్చదనం తదితర ఉత్తమ వ్యవసాయ పద్ధతులను విస్తరించడం, వరి పంటలో ఏ గ్రేడ్ పద్ధతులను అనుసరించడం, రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాలలో బీడు భూములను సాగులోకి తెచ్చేందుకు ప్రత్యేక ప్రణాళికలను రచించడం తదితర అంశాలపై బృందాలు చర్చలు నిర్వహించారు. అనంతరం జిల్లాల వారీగా ప్రకృతి వ్యవసాయం అమలుచేసే విధానాలను ప్రెసెంటేషన్ ల ద్వారా వివరించడం జరిగింది.

**నెట్టెం నాగేంద్రమ్మకు సన్మానం :** వర్క్ షాప్ మొదటి రోజు సాయంత్రం 7 గంటలకు రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ విజయ్ కుమార్ ను, రాష్ట్రంలోని 10 లక్షల మంది ప్రకృతి వ్యవసాయ రైతుల ప్రతినిధిగా గుల్బెంకియన్ అవార్డు అందుకొన్న నెట్టెం నాగేంద్రమ్మ ను వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ విస్తరణకు విజయ్ కుమార్ చేపడుతున్న చర్యలను కొనియాడుతూ అభినందించారు. నాగేంద్రమ్మ అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను గుర్తు చేసుకొంటూ ప్రశంసించారు.

### రొయ్యల సంతానోత్పత్తి కోసం
# న్యూక్లియస్ బ్రీడింగ్ కేంద్రాలు

● అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రొయ్యల ఉత్పత్తులు ● మౌలిక సదుపాయాలకు నాబార్డు ఆర్థిక సాయం ● రొయ్యల ఉత్పత్తి, ప్రాసెసింగ్, ఎగుమతిపై వాటాదారుల సమావేశం



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పరిశ్రమల ప్రముఖులు, రొయ్యల రైతులు, ప్రాసెసర్లు, పరిశోధనా సంస్థలు, మత్స్య శాఖ మరియు వివిధ బ్యాంకుల ప్రతినిధులతో కలిసి విజయవాడలో నాబార్డ్ ద్వారా రొయ్యల ఉత్పత్తి, ప్రాసెసింగ్ మరియు ఎగుమతిపై స్టేక్హోల్డర్స్ మీట్ ఈరోజు విజయవంతంగా జరిగింది. భారతదేశంలో రొయ్యల పెంపకం, ప్రాసెసింగ్ మరియు ఎగుమతి యొక్క భవిష్యత్తును వ్యూహరచన చేయడంపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది. రొయ్యల రంగానికి ఆర్థిక సహాయాన్ని అందించడంలో నాబార్డ్ ముఖ్య పాత్రను ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ గోపాల్ తన స్వాగత ప్రసంగంలో ఎత్తిచూపారు. రొయ్యల ఉత్పత్తి మరియు ఎగుమతిని పెంపొందించడానికి సహకార ప్రయత్నాల ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు, ఇది రొయ్యల సంతానోత్పత్తి కోసం న్యూక్లియస్ బ్రీడింగ్ కేంద్రాల స్థాపనకు ఆర్థిక సహాయం అవసరాన్ని నొక్కిచెప్పిన కేంద్ర బడ్జెట్కు అనుగుణంగా. శ్రీ ఎ. బాబు, ఐఎఎస్, సెక్రటరీ (హార్టికల్చర్, ఆక్వాకల్చర్ ఫిషరీస్ ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దేశీయంగా మరియు ప్రపంచవ్యాప్తంగా రొయ్యల పరిశ్రమలో ఆంధ్రప్రదేశ్ పోషిస్తున్న కీలక పాత్రను నొక్కిచెబుతూ ఆకట్టుకునే ప్రసంగం చేశారు. అతను రొయ్యల ఉత్పత్తిలో రాష్ట్ర నాయకత్వ స్థానాన్ని గుర్తించారు. భారతదేశం నుండి రొయ్యల ఎగుమతుల నిరంతర వృద్ధిని నిర్ధారించడానికి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రొయ్యల ఉత్పత్తుల నాణ్యత మరియు ట్రేస్బిలిటీని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను ఎ. బాబు నొక్కి చెప్పారు. వ్యాధి నిర్వహణ, సంతానం లభ్యత మరియు పర్యావరణ సుస్థిరత వంటి సవాళ్లను అధిగమించడానికి ప్రభుత్వం, నాబార్డ్ వంటి ఆర్థిక సంస్థలు మరియు రొయ్యల పెంపకం సంఘం మధ్య సన్నిహిత సహకారం అవసరం గురించి కూడా ఆయన మాట్లాడారు. నాబార్డ్ యొక్క డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్శ్రీ . రావత్, భారతదేశ విస్తృత వ్యవసాయ మరియు ఎగుమతి ఆర్థిక వ్యవస్థలో రొయ్యల పరిశ్రమ యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతపై దృష్టి సారించే కీలక ప్రసంగం చేశారు. సామర్థ్య పెంపుదల మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా రంగం వృద్ధిని నడపడంలో నాబార్డ్ పాత్రను ఆయన హైలైట్ చేశారు. రొయ్యల ఉత్పత్తిని పెంపొందించడానికి మెరుగైన వ్యాధి నిర్వహణ మరియు సంతానం నాణ్యతను మెరుగుపరచడం అవసరమని, లోని మత్స్య శాఖ కమిషనర్ శ్రీ డోలా శంకర్ నొక్కిచెప్పారు. ఆంధ్రప్రదేశ్లో రొయ్యల రంగాన్ని దీర్ఘకాలికంగా విజయవంతం చేసేందుకు ప్రభుత్వం, రైతులు మరియు ఆర్థిక సంస్థల మధ్య కొనసాగుతున్న సహకారాన్ని ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ , కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ , సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ , సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, మరియు ప్రతినిధులతో సహా వివిధ వాటాదారుల నుండి క్రియాశీల భాగస్వామ్యం కనిపించింది. కీలక చర్చలు స్థిరమైన ఆక్వాకల్చర్ పద్ధతులు, అధునాతన బ్రూడ్‌స్టాక్ మేనేజ్మెంట్ అవసరం మరియు ఎగుమతి ప్రమోషన్ యొక్క ప్రాముఖ్యత చుట్టూ కేంద్రీకృతమై ఉన్నాయి. ఫిషరీస్ మరియు ఆక్వాకల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (గా) కూడా రొయ్యల పరిశ్రమ యొక్క మౌలిక సదుపాయాలను పెంపొందించడానికి ఒక క్లిష్టమైన చొరవగా హైలైట్ చేయబడింది.. ఈ సందర్భంగా నాబార్డ్ మూడు ముఖ్యమైన ప్రచురణలను కూడా ఆవిష్కరించింది:రొయ్యల రైతులు, హేచరీలు, ప్రాసెసర్లు మరియు ఎగుమతిదారులు రొయ్యల ఉత్పత్తి, ప్రాసెసింగ్ మరియు ఎగుమతులలో తమ సవాళ్లను పంచుకున్న అనుభవ-భాగస్వామ్య సెషన్తో ఈవెంట్ ముగిసింది.

సెషన్ రొయ్యల పరిశ్రమలో వృద్ధి అవకాశాలపై విలువైన అంతర్దృష్టులను అందించింది. కె. ఇంకర్సల్, చీఫ్ జనరల్ మేనేజర్, బిజినెస్ ఇనిషియేటివ్స్ డిపార్ట్మెంట్, గా, హెడ్ ఆఫీస్, వారి విలువైన సహకారానికి పాల్గొన్న వారందరికీ మరియు వక్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేసారు. స్టేక్హోల్డర్స్ మీట్ భారతదేశంలో రొయ్యల పరిశ్రమను పురోగమింపజేయడానికి సహకారంతో పని చేయడానికి భాగస్వాములైన అందరి నిబద్ధతను పునరుద్ఘాటించింది, ఇది స్థిరమైన వృద్ధికి మరియు ప్రపంచ పోటీతత్వాన్ని పెంచడానికి మార్గం సుగమం చేసింది.

# ఆహార శుద్ధి రంగం అభివృద్ధికి చర్యలు

● సీఐఐ సమావేశంలో ఏపీ పరిశ్రమల శాఖ కమిషనర్ శ్రీధర్ ● 21 రోజుల్లో అనుమతులు మంజూరు ● భారీ, మెగా పరిశ్రమలకు తగిన ప్రోత్సాహకాలు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆహారశుద్ధి రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ కమీషనర్ మరియు రాష్ట్ర ఆహారశుద్ధి సొసైటి సిఇఒ డా.చెరుకూరి శ్రీధర్ వెల్లడించారు. ఆగస్టు 9 నుండి 11 వరకూ మూడు రోజుల పాటు చెన్నైలో భారత పరిశ్రమల సమాఖ్య(సిఐఐ) ఆధ్వర్యంలో ఆహార శుద్ధి మరియు సాంకేతికతలపై నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఫుడ్ ప్రో 2024 సదస్సులో ఆయన పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఆహారశుద్ధి పరిశ్రమ అభివృద్ధికి గల అవకాశాలను వివరించారు. అంతేగాక ఆహార శుద్ధి రంగంలో అన్లాకింగ్ విలువ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వం ఈరంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. ఈరంగంలో రాష్ట్రం యొక్క ప్రత్యేక బలాలు,సమృద్ధిగా ఉన్న అవకాశాలు మరియు బలమైన మద్దతు విధానాలను శ్రీధర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఎకోసిస్టమ్లో గల అవకాశాలను వివరించారు.

ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలోని వివిధ విభాగాలకు సేవలందించే ఆంధ్రప్రదేశ్లోని తొమ్మిది కార్యాచరణ ఫుడ్ పార్కుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం విధానంలో మరిన్ని ఫుడ్ పార్కులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అందుకు ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా అనుకూల ప్రదేశమని కావున వాటి ఏర్పాటుకు ముందుకు రావాలని ఆహ్వానించారు. ఫుడ్ టెక్నాలజీ కోర్సులను అందజేస్తున్న అనేక సాంకేతిక సంస్థలతో ఆంధ్రప్రదేశ్ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన మానవ వనరులను అభివృద్ధి చేయడానికి సర్వసన్నద్ధంగా ఉన్నామని శ్రీధర్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎగుమతి సంభావ్యత, కమోడిటీ-నిర్దిష్ట క్లస్టర్లు మరియు మూడు పారిశ్రామిక కారిడార్లు ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలను వివరించారు. వ్యాపార అనుకూల వాతావరణాన్ని పెంపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈరంగంలో యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే వారికి 21 రోజుల్లో అనుమతులు మంజూరు చేసెందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని శ్రీధర్ పేర్కొన్నారు. ఇందుకు గాను ప్రత్యేకంగా సింగిల్ డెస్క్ పోర్టల్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు.

అదే విధంగా భారీ మరియు మెగా పరిశ్రమలకు తగిన ప్రోత్సాహకాలను అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను స్థాపించడానికి ఆసక్తి ఉన్న పరిశ్రమలు మరియు పెట్టుబడిదారులకు అందుబాటులో ఉన్న సమగ్ర మద్దతు గురించి మరింత అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమంలో ప్రత్యేక పెవిలియన్ను ఏర్పాటు చేశారు.

# రోగులతో చెలగాటం ఆడుతున్న ఆసుపత్రి సిబ్బంది

● కాలం చెల్లిన మందులు ఇస్తున్న వైనం
● నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులు- సిబ్బంది
● ఆలస్యంగా గమనించిన రోగులు



ఖానాపూర్, ఆగస్టు 09, సూర్య మేజర్ న్యూస్: నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో (పీహెచ్సీ కమ్యూనిటీ ఆసుపత్రి ) వైద్యులు, సిబ్బంది రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కాలం చెల్లిన (ఎక్స్పైయిడ్) మందులు ఇస్తూ వైద్యం చేస్తున్నారు. ఫ్లూయిడ్స్, ఇంజక్షన్ లతో పాటు వివిధ మందులు ఎక్స్పైయిడ్ అయిన వాటితో వైద్యం చేస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. శుక్రవారం కడెం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన ఎస్కే అజరోద్దీన్ జ్వరంతో బాధ పడుతూ ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చాడు. అతనికి గ్లూకోస్ (ఫ్లూయిడ్ ) ఆసుపత్రి సిబ్బంది పెట్టారు. అయితే కొద్దిసేపటికి (అప్పటికే 2ఏం.ఎల్ ఫ్లూయిడ్ ఎక్కింది ) రోగి ఇది గమనించి లబోదిబో మన్నాడు. వెంటనే ఆసుపత్రి సూపరిండెంట్ కు తెలియజేసారు. ఆసుపత్రిలో సిబ్బందికి రోగులకు మధ్య గొడవ జరిగింది.

**కాలం చెల్లిన మందులు వాడుతున్నారు..** ఆసుపత్రి లో దాదావు కాలం చెల్లిన మందులు రోగులకు ఇస్తున్నారు. గ్లోకోజ్ బాటిల్ పైన ఏప్రిల్ 2022 మ్యాని ఫాకర్చర్ డేట్ ఉండగా, ఎక్స్పైయిడ్ డేట్ మార్చ్ 2024 గా ఉంది. అంటే దాదావు 5 నెలలు అవుతుంది. ఎక్స్పైయిడ్ అయి. అలాగే ఇంజక్షన్ లు ఆగస్టు 2022 మ్యానిఫాకర్చర్ డేట్ ఉండగా, జులై 2024 వరకు ఎక్స్పైయిడ్ డేట్ ఉన్నవి. అంటే నెల రోజులు దాటింది. ఇలా కాలం చెల్లిన మందులు ఇస్తూ ఆసుపత్రి సిబ్బంది తమ ప్రాణాలతో ఆడుకుంటున్నారని పలువురు రోగులు వాపోయారు.

**ఎన్ని రోజుల నుండి ఇస్తున్నారో...** వర్షా కాలం కావటంతో ఆసుపత్రిలో రోగుల సంఖ్య పెరిగింది. దాదావు బెడ్ కు ఇద్దరు చొప్పున రోగులు ఉన్నారు. గత కొద్ది రోజులుగా విష జ్వరాలతో బాధ పడుతున్న రోగులు అధికంగా ఉన్నారు. అయితే ఇలా కాలం చెల్లిన మందులు ఎన్ని రోజుల నుండి ఇస్తున్నారో అని రోగులు మండిపడుతున్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటన కూడా జరిగాయని పలువురు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలం చెల్లిన మందులను గుర్తించడంతోపాటు, ప్రజలకు కాలం చెల్లిన మందులతో ప్రమాదం జరగకుండా కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. జరిగిన సంఘటనపై విచారణ జరిపి పై అధికారులకు నివేదిస్తాం. ఆసుపత్రి సూపరిండెంట్ వంశీ మాధవ్ ఆసుపత్రిలో జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిపై అధికారులకు నివేదిక పంపిస్తామని ఆసుపత్రి సూపర్డెంట్ వంశీ మాధవ్ అన్నారు.

## దువ్వాడ శ్రీను, వాణిపై కేసు నమోదు!

టెక్కలి దువ్వాడ కుటుంబ వివాదం ఆంధ్రప్రదేశ్లో ఇప్పుడు బిగ్ డిస్కషన్గా నడుస్తోంది. వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఇల్లీగల్ అఫైర్పై ఆయన భార్య, పిల్లలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాదంపై ఇరు పక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తుండగానే.. వ్యవహారం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కింది. తాజాగా దువ్వాడ శ్రీనివాస్, ఆయన భార్య, పిల్లలు పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దువ్వాడ శ్రీను, దువ్వాడ వాణి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. ఇరువు ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకున్న పోలీసులు.. కేసు నమోదు చేశారు.

# ద్రోణి ఎఫెక్ట్.. ఏపీలో మళ్లీ భారీ వర్షాలు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:ఒక ద్రోణి సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి కొమోరిన్ ప్రాంతం వరకు ఉన్నది. రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం పదండి. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం : ఆదివారం తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు మరియు బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాకాశముంది.


**సోమవారం:-** తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు మరియు బలమైన గాలులు గంటకు -40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది. దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ ;-

**ఆదివారం, సోమవారం :-** తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు మరియు బలమైన గాలులు గంటకు -40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది.

**రాయలసీమ :-** తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు మరియు బలమైన గాలులు గంటకు -40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది. ఆదివారం, సోమవారం :- తేలికపాటి నుండి మోస్తరు వర్షము ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరువులు, బలమైన గాలులు గంటకు -40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది.

### రాజ్యాంగాన్ని విస్మరిస్తున్న వారిపై
# చర్యలు తీసుకోవాలి

● ప్రోటోకాల్ ఉల్లంఘిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి
● మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా నన్ను అవమానిస్తున్నారు
● సంబంధిత అధికారులపై చట్టపరంగా వ్యవహరించండి
● శాసనసభ స్పీకర్‌ను కోరిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
● సానుకూలంగా స్పందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి; ప్రోటోకాల్ నిబంధనలను అతిక్రమించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కూకట్పల్లి శాసనసభ్యులు రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కోరారు ఈ మేరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పీకర్ కు వినతి సమర్పించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రోటోకాల్ ఉల్లంఘనలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి పిర్యాదు చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మూడు సార్లు ప్రజల మద్దతుతో భారీ మెజారీతో గెలుపొందిన తాను ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిబంధనల ప్రకారం పనిచేస్తున్నానని వివరించారు. కొందరు అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘిస్తూ పనులు చేయకుండా పబ్బం గడువుతున్నారని స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం చేపట్టే పనులు కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతుంటే ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడాన్ని స్పీకర్ దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన స్పీకర్ వెంటనే ప్రోటోకాల్ సంబంధిత విభాగాల ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడి శాసనసభ్యుడి హక్కులకు భంగం కలిగించే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రోటోకాల్ ఉల్లంఘనలు పునరావృతం అయితే తీవ్ర చర్యలు తప్పవని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఇదిలా ఉండగా గత కొన్ని రోజులుగా కూకట్ పల్లి నియోజకవర్గంలో నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతిలో పరాజయం పాలైన కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అంతేగాక ఇటీవల బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరవున ఇచ్చే చెక్కులను సైతం ఆయన అందజేయడం జరిగింది. మరోవైపు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను సైతం బండి రమేష్ లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుంది. నిబంధనల ప్రకారం ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు, ప్రభుత్వం నుండి వచ్చిన చెక్కులు ఇతర లబ్ది చేకూరే అంశాలను ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే లేదా మంత్రులు హాజరై ఇవ్వాల్సి ఉంటుంది. అయితే నిబంధనలు అతిక్రమిస్తూ కాంగ్రెస్ నాయకులకు అధికారులు సహకరించడం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని మేధావులు చెబుతున్నారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి ప్రోటోకాల్ నిబంధనలు అతిక్రమించకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఇలా వచ్చారు... అలా వెళ్లారు

### మళ్లీ జగన్ బెంగుళూరుకు జర్నీ



అమరావతి : అయిదేళ్లు సీఎంగా పనిచేసి పరాజయం పాలైతే లోపం ఎక్కడ ఉందో పోస్టుమార్టం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కష్టపడతారు ఎవరైనా.. అయితే మాజీ సీఎం జగన్ వ్యవహారతీరు మాత్రం ఆ పార్టీ వారికే అంతుపట్టడం లేదంట. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించిపోయాయని.. కూటమి పాలన కాదని రెడ్ బుక్ పాలన సాగుతుందని నానా హడావుడి చేస్తున్న జగన్ .. మళ్లీ బెంగళూరు ప్యాలెస్కు వెళ్లిపోయారు. దాంతో ఆయన పరామర్శల కోసమే రాష్ట్రానికి వస్తున్నట్లు ఉందని వైసీపీ నేతలే గొణుక్కోవాల్సి వస్తుందిప్పుడు. ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి జగన్ షెడ్యూల్ వైసీపీ వారికే అంతుపట్టకుండా తయారైందంట. ఓడిపోయాక ఏపీలో పనేముంది అన్నట్లు ఆయన బెంగళూరు యలహంక ప్యాలెస్లో గడపడానికి ఇష్ట పడుతున్నారు. ఆయన బెంగళూరు నుంచి తాడేపల్లి వచ్చినా చిత్రమైన షెడ్యూల్ పాటిస్తున్నారు. శాంతి భద్రతలు క్షీణించి పోతున్నాయని తెగ హైరానా పడుతున్న జగన్ .. ఒకసారి పోలింగ్ సమయంలో మాచర్లలో విధ్వంసం సృష్టించి అరెస్ట్ అయిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని నెల్లూరు జైలు కెళ్లి పరామర్శించి వచ్చి బెంగళూరులో మోజుపడి కట్టించుకున్న యలహంక ప్యాలెస్కు వెళ్లిపోయారు, తర్వాత పల్నాడు జిల్లా వినుకొండలో వక్తిగత కక్షలతో జరిగిన హత్యపై నానా రచ్చ చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో రషీద్ అనే యువకుడు హత్యకు గురవ్వడంతో మాజీ ముఖ్యమంత్రి జగన్ బాధిత కుటుంబాన్ని స్వయంగా వెళ్లి పరామర్శించి వచ్చారు. ఆ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లో రాష్ట్రంలో మారణకాండ జరిగిపోయిందని పెద్ద చిట్టా చదివారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండ్ చేశారు.

ఢిల్లీలో ధర్నా చేసి తర్వాత గవర్నర్ను కలిసి ఫిర్యాదు చేసి మళ్లీ బెంగళూరు వెళ్లిపోయారు. 50 రోజుల్లో నాలుగో సారి బెంగళూరు వెళ్లి వచ్చిన ఆయన మళ్లీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేయడమే పనిగా పెట్టుకున్నారు. ఈ సారి విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జగ్గయ్యపేటకు చెందిన ముగ్గురు వైసీపీ నాయకులను జగన్ పరామర్శించారు. జగ్గయ్యపేట నియోజకవర్గం నవాబుపేట వాసులపై దాడి జరిగిందని తీవ్రగాయాలయ్యాయని వారి పరామర్శకు వెళ్లారాయాన. ఈ సారి ఆయన ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే వార్నింగ్ ఇచ్చారు. చంద్రబాబు పాలనపై దృష్టి పెట్టకుండా దాడులు చేయిస్తున్నారని పరిస్థితులు ఇలాగే కొనసాగితే తమ ప్రభుత్వం వచ్చాక ప్రతిదాడులు చేసే తమ కార్యకర్తలను ఆపలేమని హెచ్చరిస్తున్నారు. ఇక తాజాగా నంద్యాలకు పరామర్శ పేరుతో వెళ్లిన జగన్ మరోసారి రెడ్ బుక్ గురించి ప్రస్తావించారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన కాదు రెడ్ బుక్ పాలన నడుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీలో జరుగుతున్న హత్యల్లో చంద్రబాబు, లోకేష్లను నిందితులుగా చేర్చాలని డిమాండ్ చేశారు. అంతే ఇక అటు నుంచే ఓర్వకల్లు ఎయిర్ పోర్టు నుంచి బెంగళూరు ప్యాలెస్కు వెళ్లిపోయారు.. నాలుగైదు రోజులు ఆయన అక్కడే ఉంటారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. మొత్తమ్మీద రెండు నెలలు గడవకుండానే అయిదో సారి బెంగళూరు వెళ్లిపోయారాయన.

### ఏపీలో జాతీయ జెండాను
# ఎగురవేయనున్న ప్రముఖులు

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై ఉత్తర్వులు ఇచ్చిన సాధారణ పరిపాలన శాఖ**

అమరావతి, మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య దినోత్సవం నాడు జాతీయ జెండాను ఆవిష్క రించబోయే ప్రముఖులు ఎన్టీఆర్ జిల్లాలో జాతీయ జెండాకు వందనం సమర్పించనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కాకినాడ జిల్లాలో జాతీయ జెండా ఆవిష్కరించనున్న ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, గుంటూరు జిల్లాలో జాతీయ జెండాకు వందనం సమర్పించనున్న మంత్రి నారా లోకేష్, శ్రీకాకుళం జిల్లాలో జాతీయ జెండా ఎగురవేయనున్న మంత్రి అచ్చెన్నాయుడు,కృష్ణా జిల్లాలో జాతీయ జెండా ఆవిష్కరించనున్న మంత్రి కొల్లు రవీంద్ర,పల్నాడు జిల్లాలో జాతీయ జెండాకు వందనం సమర్పించనున్న మంత్రి నాదెండ్ల మనోహర్, నెల్లూరు జిల్లాలో జాతీయ జెండా ఎగురవేయనున్న మంత్రి పొంగూరు నారాయణ, అనకాపల్లి జిల్లాలో జాతీయ జెండాకు వందనం సమర్పించనున్న మంత్రి అనిత,చిత్తూరు జిల్లాలో జాతీయ జెండా ఆవిష్కరించనున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, ప.గో జిల్లాలో జాతీయ జెండా ఎగురవేయనున్న మంత్రి నిమ్మల రామానాయుడు, కడప జిల్లాలో జాతీయ జెండా ఆవిష్కరించనున్న మంత్రి ఫరూక్, తిరుపతి జిల్లాలో జాతీయజెండాకు వందనం సమర్పించనున్న మంత్రి ఆనం రామనారా యణరెడ్డి,అనంతపురం జిల్లాలో జాతీయ జెండాను ఎగురవేయనున్న మంత్రి పయ్యావుల కేశవ్,విశాఖ జిల్లాలో జాతీయ జెండా ఆవిష్కరించనున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, ఏలూరు జిల్లాలో జాతీయ జెండా ఎగురవేయనున్న మంత్రి కొలుసు పార్థసారథి, ప్రకాశం జిల్లాలో జెండా ఎగురవేయనున్న మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, బాపట్ల జిల్లాలో జాతీయ జెండా ఎగురవేయనున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్,తూ.గో జిల్లాలో జాతీయ జెండాను ఆవిష్కరించనున్న మంత్రి కందుల దుర్గేష్,పార్వతీపురం మన్యం జిల్లాలో జాతీయ జెండా ఎగురవేయనున్న మంత్రి సంధ్యారాణి, నంద్యాల జిల్లాలో జాతీయ జెండా ఎగురవేయనున్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, కర్నూలు జిల్లాలో జాతీయ జెండా ఆవిష్క రించనున్న మంత్రి టీజీ భరత్, సత్యసాయి జిల్లాలో జాతీయ జెండా ఎగురవేయనున్న మంత్రి సవిత, అమలాపురంలో జాతీయ జెండా ఎగురవేయనున్న మంత్రి వాసంశెట్టి సుభాష్, విజయనగరంలో జాతీయ జెండా ఆవిష్కరించనున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, అన్నమయ్య జిల్లాలో జాతీయ జెండా ఎగురవేయనున్న మంత్రి మండపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ఈ విధంగా ప్రముఖులు ఆగష్టు 15 నాడు జండా ఎగురవేసి వందనం సమర్పించనున్నారు.

## కమ్యూనిస్ట్ ఉద్యమ చరిత్రలో

# సరికొత్త అధ్యాయనం



### ఆదర్శాలను కడదాకా ఆచరించిన బుద్ధదేవ్
### పశ్చిమబెంగాల్ చివరి కమ్యూనిస్టు సిఎంగా ఘనత
### పార్టీతో విభేదించి మరీ రాష్ట్రంలో పారిశ్రామికీకరణ

ఆదర్శాలు అందరూ నొక్కి వక్కాణిస్తారు. కాని కొందరు మాత్రమే ఆ ఆదర్శాలను కడదాకా ఆచరించి భావి సమాజానికి ఆదర్శప్రాయులుగా నిలుస్తారు. గత కొంత కాలంగా శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతూ గురువారం దక్షిణ కోల్కతాలోని తన నివాసంలో మరణించిన భారత కమ్యూనిస్ట్ పార్టీ ( మార్క్సిస్ట్ ) సీనియర్ నాయకుడు భారతదేశ కమ్యూనిస్ట్ ఉద్యమ చరిత్రలో అయన సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరించుకున్నారు. భట్టాచార్య 2000-2011 వరకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా , పశ్చిమ తన చివరి క్షణం వరకు తాను నమ్మిన సిద్ధాంతాలు మరియు విశ్వాసాలకు అనుగుణంగా ముందుకు సాగి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచారు మరిన్ని వివరాలలోకి వెళితే...

మృాఎదుస్వభావి అయిన భట్టాచార్య 1990 ప్రారంభంలో తన గురువు జ్యోతిబసుతో కత్తులు దూశారు. పాలనలో అవినీతికి పాల్పడ్డారన్న కారణంతో భట్టాచార్జీ మంత్రివర్గం నుంచి వైదొలిగారు. అలా నిష్క్రమించిన రెండు నెలల్లోనే మంత్రివర్గంలోకి ఆయనను మళ్లీ తీసుకున్న ఆయన వ్యక్తిత్వం ఎటువంటిదో అర్థమవుతోంది. సమాచార, సాంస్కృాతిక వ్యవహారాల మంత్రిగా ఉన్నపుడు.. రైటర్స్ బిల్డింగ్లోని ప్రెస్ కార్నర్ను కూల్చివేసి, సెక్రటేరియట్లోకి జర్నలిస్టులు రాకుండా చేశారు. 1987 నుంచి 1996 మధ్య కాలంలో సమాచార, సాంస్కృాఎతిక మంత్రిగా 1996 నుంచి నవంబర్ 2000 వరకు హోం వ్యవహారాల మంత్రిగా కూడా భట్టాచార్య పనిచేశాడు.

## వైఫల్య సంస్కర్తగా..

వృాఎద్ధాప్యంలో ఉన్న జ్యోతి బసు నుంచి 2000లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. పారిశ్రామిక అనుకూల విధానాలకు తలుపులు తెరిచారు. మార్క్సిస్ట్ సిద్ధాంతాలను పక్కన పెట్టారు. నా వైఖరి చాలా స్పష్టం. ఇది పెట్టుబడిదారీ విధానం. నేను దేశంలోని ఒక ప్రాంతంలో సోషలిజాన్ని నిర్మించలేను. సిద్ధాంతపరంగా వారు (వామపక్ష విమర్శకులు) ఈ మాటలను అంగీకరించలేరు. అని 2007 లో ఒక ఇంటర్వ్యూలో అన్నారు.2000-2011 మధ్య పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పెట్టుబడులకు రాష్ట్రం కేంద్రంగా మారింది.

2003లో రాష్ట్రం ఐటీ పాలసీని రూపొందించిన రెండేళ్లలోనే 70 శాతం వృాఎద్ధిని నమోదు చేసింది.పెట్టుబడుల విషయంలో గుజరాత్ తర్వాత పశ్చిమ బెంగాల్ రెండవ స్థానంలో నిలిపారు. జపాన్కు చెందిన మిత్సుబిషి కెమికల్స్ కార్పొరేషన్, ఇండోనేషియాకు చెందిన సలీమ్ గ్రూప్స్ ..దేశంలోని ఐటీ, సేవా రంగాలు,కార్లు, ఉక్కు తయారీ పరిశ్రమ దిగ్గజాలతో చేతులు కలిపాయి. పారిశ్రామిక ప్రాజెక్టుల కోసం అవసరమైన భూ సేకరణకు వ్యతిరేకంగా సింగూర్, నందిగ్రామ్లో భారీ ఉద్యమాలు నడిచాయి. ఇది చివరికి బెంగాల్లో కమ్యూనిస్ట్ శకం అంతం కావడానికి, తృాఎణమూల్ కాంగ్రెస్కు చెందిన మమతా బెనర్జీ ఎదుగుదలకు దారితీసింది.

మార్చి 1, 1944లో జన్మించిన బుద్ధదేవ్ భట్టాచార్య.. కోల్కతా ప్రెసిడెన్సీ కాలేజీలో విద్యాభ్యాసం పూర్తిచేశారు. కొద్ది రోజుల పాటు ఉపాధ్యాయుడిగా పనిచేసిన అనంతరం 1966 కమ్యూనిస్ట్ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. బెంగాల్లో జరిగిన ఆహార ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1972లో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడిగా.. 1982లో ఆ పార్టీ సెక్రటరీగా నియమితులయ్యారు. మొదటిసారి 1977 ఎన్నికల్లో కాశీపూర్-బెల్గచియా స్థానం నుంచి ఎమ్మెల్యేగా విజయం



సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టారు. అదే ఎన్నికల్లో కాంగ్రెస్ పాలన ముగిసి కమ్యూనిస్టు అధికారంలోకి వచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే మంత్రి పదవి వరించింది.

కానీ, 1982 ఎన్నికల్లో స్వల్ప తేడాతో భట్టాచార్య ఓడిపోగా.. తర్వాత సీపీఐ(ఎం) కేంద్ర కమిటీలో శాశ్వత సభ్యుడిగా నియమితులయ్యారు. మళ్లీ 1987 ఎన్నికల్లో జాదవ్పూర్ నుంచి గెలిచి.. 2011 వరకూ అదే స్థానానికి ప్రాతినిధ్యం వహించారు. జ్యోతిబసు క్యాబినెట్లో పలు శాఖలకు మంత్రులుగా పనిచేసిన సీనియర్ నేత.. 1999లో డిప్యూటీ సీఎం అయ్యారు. 2000లో అనారోగ్యం వల్ల జ్యోతిబసు సీఎం పదవికి రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో పగ్గాలు చేపట్టారు.బుద్ధదేవ్ భట్టాచార్య 1944 మార్చి 1 నాడు ఉత్తర కలకత్తా లోని బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. కలకత్తా లోని ప్రెసిడెన్సీ కళాశాల నుండి బి.ఏ డిగ్రీ (అనర్స్)ని అభ్యసించిన ఆయన మొదటగా ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించారు. బుద్ధదేవ్ భట్టాచార్య 1968 లో పశ్చిమ బెంగాల్ డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ప్రమోద్ దాస్ గుప్తా సహకారంతో రాజకీయ రంగంలోకి ప్రవేశించిన బుద్ధదేవ్ భట్టాచార్య 1971 లో సి.పి.ఎం బెంగాల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గాను ఎన్నికయ్యారు. 1985 లో నిర్వహించిన పార్టీ 12 వ మహా సభలో ఆయన కేంద్ర కమిటీ సభ్యుడు గాను ఎన్నికయ్యారు.

## కమ్యూనిస్టు చివరి సీఎం

బుద్ధదేవ్ భట్టాచార్య 1996 లో పశ్చిమ బెంగాల్ రాష్ట్ర హోమ్ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1999 జనవరి నుండి 2000 నవంబర్ వరకు ఆయన బెంగాల్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. బుద్ధదేవ్ భట్టాచార్య 2000 లో జ్యోతిబసు వారసుడిగా ఎంపికయ్యారు. మార్క్సిస్ట్ పార్టీ కురువృాఎద్ధుడు జ్యోతిబసు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశాకా 2000 నవంబర్ 6 నాడు బుద్ధదేవ్ భట్టాచార్య తొలిసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. ఆ రకంగా ఆయన జ్యోతిబసు తర్వాత 2000 నుండి 2011 వరకు వరుసగా 11 ఏళ్ళ పాటు బెంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. . జ్యోతిబసు పాలనతో పోలిస్తే భట్టాచార్య హయాంలో లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం పారిశ్రామిక వర్గాల పట్ల సానుకూలంగా వ్యవహరించింది. 2001 మరియు 2006 అసెంబ్లీ ఎన్నికల్లో సి.పి.ఎం పార్టీని అంతిమంగా లెఫ్ట్ ఫ్రంట్ ని విజయపథంలోకి తీసుకెళ్లడంలో బుద్ధదేవ్ భట్టాచార్య విశేష కృాఎషి చేశారు. బుద్ధదేవ్ భట్టాచార్య అనుసరించిన భూసేకణ మరియు పారిశ్రామికీకరణ విధానాల మూలంగా 2011 నాటి ఎన్నికలలో మమతా బెనర్జీ నేతృాఎత్వంలోని తృాఎణమూల్ కాంగ్రెస్ ఏకంగా 184 సీట్లు గెలుపొంది బెంగాల్ రాష్ట్రంలో 34 ఏళ్ల కమ్యూనిస్ట్ పాలనకు ముగింపు పలకడాన్ని విస్తృాఎష్టంగా గమనించవచ్చు. నాటి నుండి నేటి వరకు బెంగాల్ లో కమ్యూనిస్టులు కోలుకోలేని ఎదురుదెబ్బలు ఎదుర్కొంటూనే ఉన్నారు.

## నందిగ్రామ్ ఉద్యమంతో పతనం ఆరంభం

బసు పాలనతో పోలిస్తే 2009లో భట్టాచార్య హయాంలో లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం అనుసరించి పారిశ్రామిక విధానం ఆ పార్టీ పతనానికి కారణమైంది. నందిగ్రామ్లో భూసేకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాన్ని మమతా బెనర్జీ ముందుండి నడిపించి.. వామపక్షాలపై అద్భుత విజయానికి బాటలు వేసుకున్నారు. విధి విధానాలను రూపొందించి పార్టీని బలోపేతం చేయడంలోనూ ఆయన విశేషమైన కృాఎషి చేశారు. విచిత్రమేమిటంటే పారిశ్రామికీకరణకు సంబంధించిన సీపీఎం విధానాలే 2011 ఎన్నికల్లో వామపక్షాల పరాజయానికి బాటలు వేశాయి. . ఆ ఏడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో బెంగాల్లో కమ్యూనిస్ట్ పార్టీ 34 ఏళ్ల సుదీర్ఘ పాలనకు మమతా బెనర్జీ ముగింపు పలికారు. తృాఎణమూల్ కాంగ్రెస్ ఆ ఎన్నికల్లో విజయం సాధించడంతో కమ్యూనిస్టు శకం ముగిసింది. భట్టాచార్య నాయకత్వంలోనే కమ్యూనిస్ట్ పార్టీ ఎన్నికల్లో పోటీచేసి దారుణ పరాజయాన్ని మూటగట్టుకుంది.

## రచయితగా..



బుద్ధదేవ్ భట్టాచార్య సాహిత్యంపై ప్రత్యేక అభిరుచిని కలిగి ఉండి కవిగాను మరియు రచయిత గానూ అనేక రచనలు చేశారు. నెరిసిన బొొచ్చు, కళ్లద్దాలు ధరించిన భట్టాచార్యకి కళలంటే మక్కువ. సంస్కృాతి పట్ల అభిరుచి ఎక్కువ. తన అభిమాన రచయిత కొలంబియన్ నవలా రచయిత గాబ్రి యేల్ గార్సియా మార్క్వెజ్. ఆయన అనేక రచనలను భట్టా చార్య బెంగాలీలోకి అనువదించారు కూడా. బెంగాల్, దేశం లోని సమకాలీన రాజకీయాలు, అంతర్జాతీయ సమస్యలపై భట్టాచార్జీ స్వయంగా అనేక పద్యాలు, పదికి పైగా నాన్ ఫిక్షన్స్ రాశారు. అతని చివరి పుస్తకం నాజీ జర్మనీ ఆర్ జోన్మో ఓ మృాత్యు (ది రైజ్ అండ్ ఫాల్ ఆఫ్ నాజీ జర్మనీ) 2018లో ప్రచురితమైంది. ఆయన అనేకంగా సాహిత్య రచనలను బెంగాలీ భాషలోకి ఆయన అనువదించడం అనన్య సామాన్యం. బెంగాల్లో పారిశ్రామికాభివృాఎద్ధి గురించి కూడా రాయాలనుకున్నారు. కాని ఆ కళ నెరవె రలేదు బుద్ధదేవ్ భట్టాచార్య ముఖ్యమంత్రిగా పనిచేసినను కూడా ఆయన అత్యంత సాధారణ జీవితాన్ని గడిపా రు. దక్షిణ కోల్ కతా లోని పామ్ అవెన్యూ లోని రెండు గదుల ప్రభుత్వ ప్లాట్ లో ఆయన అతి సామాన్యంగా జీవించడం అరుదెన విషయం.

## కార్యకర్త నుంచి ముఖ్యమంత్రిగా..



సాధారణ ఉపాధ్యాయుడుగా తన ప్రస్థానాన్ని సాగించిన బుద్ధదేవ్ భట్టాచార్య భారత కమ్యూనిస్ట్ పార్టీ ( మార్క్సిస్ట్ ) యువజన విభాగం నుండి అనేక సవాళ్ళను అధిగమించి అంచెలంచెలుగా పార్టీలో ఒదిగి ఎదిగారు. ఏకంగా 11 ఏళ్ల పాటు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి గాను మరియు అత్యున్నత పొలిట్బ్యూరో సభ్యుడు గాను కొనసాగి సరికొత్త చరిత్రను సృాఎష్టించారు. ఇటీవలి సంవత్సరాలలో మాజీ ముఖ్యమంత్రి తన ఆరోగ్య సమస్యల కారణంగా ప్రజా జీవితం నుండి వైదొలిగారు. బుద్ధదేవ్ భట్టాచార్య 2015లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా సీపీఐ(ఎం) పొలిట్బ్యూరో, సెంట్రల్ కమిటీ నుండి వైదొలిగారు. ఆ తర్వాత 2018లో రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యత్వాన్ని వదులుకున్నారు. అంతిమంగా అతి సామాన్యమైన మరియు నిరాడబరమైన జీవితాన్ని గడిపి కమ్యూనిస్టులకు ఆదర్శప్రాయంగా నిలిచిన బుద్ధదేవ్ భట్టాచార్య మరణం భారత కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరనిలోటు. ఆయన ఆదర్శాలను మరియు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి కాగలదు.



## సహచరులతో విభేదించిన భట్టాచార్య


జనవరి 22, 2002న కోల్కతాలోని అమెరికన్ సెంటర్పై తీవ్రవాదులు దాడి చేసిన తర్వాత..పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన అనధికార మదర్సాల వల్ల ఎదురవుతున్న భద్రతాపర బెదిరింపులకు వ్యతిరేకంగా భట్టాచార్య గళం విప్పారు. కొన్ని మదర్సాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని, రాష్ట్రం వద్ద సాక్ష్యాలు ఉన్నాయని కూడా చెప్పారు.ఈ వ్యాఖ్యలు భట్టాచార్జీ సహచరులను ఉక్కిరిబిక్కిరి చేశాయి. వారితో సహవాసాన్ని దూరం చేశాయి. 2006లో సిక్కింలోని భారత్ చైనా సరిహద్దులోని నాథులా మార్గాన్ని వ్యాపార అవసరాల కోసం తెరవాలన్న చైనీయులు డిమాండ్ కు భారత్ అంగీకారం తెలిపింది. ఆ సందర్భంలో ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని ఆహ్వానం అందినా ఆయన హాజరు కాలేదు. ఆ కార్యక్రమానికి ఏ మంత్రిని కూడా పంపలేదు.

## పద్మభూషణ్ తిరస్కరణ

బుద్ధదేమ్కు కేంద్రం 2021లో పద్మభూషణ్ అవార్డు ప్రకటించింది. ఆ అవార్డును ఆయన తిరస్కరించారు.

## అజీమ్ ప్రశంస..

రాష్ట్రంలో 17 ఎకరాల్లో మొదటి ఐటీ క్యాంపస్ ను ఏర్పాటు చేసిన విప్రో ఛైర్మన్ అజీమ్ ప్రేమ్జీ మార్క్సిస్ట్ నాయకుడిని దేశంలోనే అత్యుత్తమ ముఖ్యమంత్రిగా కొనియాడారు. దేశంలో పారిశ్రామిక ప్రగతి కలకత్తా నుంచి మొదలవుతుందని మరో ఐటి కెప్టెన్ టివి మోహన్దాస్ పాయ్ అభిప్రాయపడ్డారు.





## నాది కూడా 50 గ్రాముల బాధే

పారిస్ ఒలింపిక్స్లో ఫైనల్కు చేరిన భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై అనూహ్యరీతిలో అనర్హత వేటుపడిన సంగతి తెలిసిందే. దీంతో తీవ్రంగా కుంగిపోయిన ఆమె కుస్తీని వదిలేస్తున్నట్లు భావోద్వేగ ప్రకటన చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో యావత్ భారతం ఆమెకు అండగా నిలిచింది. అయితే, వినేశ్ మానసిక వేదనను జపాన్ రెజ్లర్ రేయ్ హిగుచి కంటే ఎవరూ బాగా అర్థం చేసుకోలేరేమో..! గతంలో అతడు కూడా ఈ విశ్వక్రీడల్లో ఇలాగే అనర్హతకు గురయ్యాడు. తాజా ఒలింపిక్స్‌లో స్వర్ణం గెలిచిన హిగుచి.. వినేశ్ను ఓదార్చుతూ ఉద్వేగభరిత పోస్ట్ పెట్టాడు.వినేశ్ ఫొగాట్ రిటైర్మెంట్ పోస్ట్పై స్పందించిన హిగుచి.. నీ బాధను నేను అర్థం చేసుకోగలను. నాదీ 50 గ్రాముల వేదనే..! ఇప్పుడు నీ చుట్టూ వినిపిస్తున్న మాటల గురించి ఆందోళన చెందకు. జీవితం సాగుతూనే ఉంటుంది. ఎదురుదెబ్బల నుంచి నేర్చుకొని ఎదిగిన ప్రయాణం అత్యంత అందంగా ఉంటుంది. బాగా విశ్రాంతి తీసుకో అని అతడు ఓదార్పునిచ్చాడు.2016లో జరిగిన రియో ఒలింపిక్స్లో రజతం సాధించిన హిగుచి.. ఆ తర్వాత తన సొంత దేశంలో జరిగిన టోక్యో ఒలింపిక్స్ 2020లో 50 గ్రాముల అధిక బరువు కారణంగా క్వాలిఫికేషన్ పోరులో అనర్హత వేటుకు గురై విశ్వక్రీడలకు దూరమయ్యాడు. దీన్నుంచి బయటపడిన అతడు తాజా పారిస్ ఒలింపిక్స్లో అద్భుతంగా రాణించాడు. సెమీస్లో భారత రెజ్లర్ అమన్ సెహ్రావత్ను ఓడించి ఫైనల్కు దూసుకెళ్లాడు. తుది పోరులో అమెరికా రెజ్లర్పై గెలిచి పసిడి పతకాన్ని ముద్దాడాడు.

### కాస్ నిర్ణయంపై సానుకూలంగా ఉన్నాం: వినేశ్ న్యాయవాది

మరోవైపు, అనర్హతను సవాల్ చేస్తూ వినేశ్ చేసిన అభ్యర్థనపై కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఆఫ్ స్పోర్ట్స్‌లో శుక్రవారం విచారణ జరిగింది. వినేశ్ తరఫున భారత ఒలింపిక్ సంఘం నియమించిన ప్రముఖ న్యాయవాదులు హరీశ్ సాల్వే, విదుష్పత్ సింఘానియా వాదనలు వినిపించారు. మూడు గంటల పాటు జరిగిన విచారణ అనంతరం సింఘానియా మీడియాతో మాట్లాడారు. త్వరలోనే దీనిపై నిర్ణయం వెలువరుస్తామని కాస్ ఆర్బిట్రేటర్ తెలిపారు. ఫలితం సానుకూలంగా ఉంటుందని విశ్వసిస్తున్నాం. వినేశ్‌కు సంయుక్తంగా రజతం ఇవ్వాలని మేం బలంగా వాదించాం అని వెల్లడించారు. ఒలింపిక్స్ క్రీడలు ముగిసేలోగా ఈ అంశంలో తుది నిర్ణయం వెల్లడిస్తామని కాస్ నిన్న తమ అధికారిక ప్రకటనలో పేర్కొన్న సంగతి తెలిసిందే.

# అమన్ అద్భుతః

● రెజ్లింగ్‌లో భారత్‌కు తొలి మెడల్ ● కాంస్య పోరులో మెరిసిన సెహ్రావత్ ● పారిస్‌లో ఆరుకు చేరిన పతకాల సంఖ్య



పారిస్: ప్రతిష్ఠాత్మక ఒలింపిక్స్లో భారత మల్లయోధుల పతక హవా దిగ్విజయంగా కొనసాగుతున్నది. 1952లో కేడీ జాదవ్ చారిత్రక కాంస్యంతో మొదలైన రెజ్లింగ్ పతక ప్రస్థానం కొత్త పుంతలు తొక్కుతున్నది. స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ పసిడి పతక ఆశలు ఆవిరైన వేళ తాను ఉన్నానంటూ యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్ చిరుతలా దూసుకొచ్చాడు. జపాన్ రెజ్లర్ చేతిలో సెమీస్లో ఓడిన అమన్..కాంస్య పతక పోరులో బెబ్బులిలా విరుచుకుపడ్డాడు. పూర్టోరికో రెజ్లర్ క్రజ్ డెరియన్ను చుక్కలు చూపిస్తూ వరుస రౌండ్లలో అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఆదిలో నెమ్మదించినా..పట్టు బిగించిన తర్వాత ప్రత్యర్థిని మెలికలు తిప్పుతూ వరుస పాయింట్లు కొల్లగొట్టాడు. డెరియన్ పుంజుకునేందుకు ఏ మాత్రం అవకాశమివ్వని అమన్..అతి పిన్న వయసులో ఒలింపిక్స్లో పతకం గెలిచిన తొలి భారత ప్లేయర్గా అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు. తద్వారా పారిస్ ఒలింపిక్స్లో భారత్కు ఆరో పతకాన్ని అందించి ఔరా అనిపించాడు. అమన్ కాంస్య పతకంతో వరుసగా ఐదు ఒలింపిక్స్లో రెజ్లింగ్లో పతకాలు మనకు దాసోహమయ్యాయి.భారత యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్ దేశానికి ఆరో పతకాన్ని అందించాడు. మహిళల విభాగంలో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ అసమాన పోరాటంతో స్వర్ణం లేదా రజతం ఖాయం చేసినా ఫైనల్ పోరుకు కొన్నిగంటల ముందు ఆమె నిర్దేశిత బరువు కంటే వంద గ్రాములు అధికంగా ఉందని అనర్హత వేటు ఎదుర్కోవడంతో ఈ క్రీడలో పతకంపై ఆశలు అడుగంటిన వేళ అమన్ మాత్రం ఆ లోటును తన పతకంతో పూరించాడు. పురుషుల 57 కిలోల ఫ్రీ స్టయిల్ విభాగంలో బరిలోకి దిగిన అమన్ సెమీస్లో ఓడినా కాంస్య పోరులో మాత్రం అదరహో అనిపించాడు. శుక్రవారం జరిగిన మ్యాచ్లో అమన్ 13-5తో క్రజ్ డెరియన్ (పూర్టోరికో)ను ఓడించి కంచు మోత మోగించాడు. రెజ్లింగ్లో భారత్కు పారిస్లో ఇదే తొలి పతకం కాగా మొత్తంగా ఆరోవది. వినేశ్ పతకం విషయంలో నిరాశగా ఉన్న భారత క్రీడాభిమానులకు అమన్ కాంస్యం కాస్త స్వాంతన కలిగించేదే. అతడు తెచ్చింది కాంస్యమే అయినా ప్రస్తుత పరిస్థితులలో అది పసిడి కంటే ఎన్నో రెట్లు విలువైనది.

**ప్రణాళికతో పట్టుబట్టి..**

సెమీస్లో జపాన్ రెజ్లర్ హిగూచి చేతిలో ఓడిన అమన్ కాంస్య పోరుకు మాత్రం పక్కా ప్రణాళికతో వచ్చాడు. ప్రత్యర్థిపై ఆది నుంచే ఎదురుదాడికి దిగాడు. అవతలి వైపు క్రజ్ కూడా దూకుడు చూపించడంతో పోరు కాస్తా హోరాహోరీ అయింది. తొలి బౌట్ ఆరంభమైన కొద్దిసేపటికే అమన్ను కిందకు పడగొట్టి తొలి పాయింట్ దక్కించుకున్న క్రజ్కు ఆ తర్వాత భారత రెజ్లర్ చుక్కలు చూపించాడు. క్రూజ్ కాళ్లను మెలేసి పదే పదే కింద పడగొడుతూ పాయింట్లు రాబట్టాడు. మొదటి రౌండ్ ముగిసేసరికి 6-3 ఆధిక్యంలో ఉన్న అతడు.. రెండో రౌండ్లో దూకుడును మరింత తీవ్రతరం చేశాడు. ముక్కుపై గాయమై రక్తపు చుక్కలు కారుతున్నా వెరువకుండా ఆటను కొనసాగించాడు. అమన్ పట్టుకు తొలి బౌట్లో కాస్త ప్రతిఘటించిన పూర్టోరికో రెజ్లర్ కీలకమైన రెండో రౌండ్లో మాత్రం చేతులెత్తేశాడు. వీలు చిక్కినప్పుడల్లా అతడిని కిందపడేస్తూ పాయింట్లు రాబట్టడమే గాక ప్రత్యర్థిని ఊపిరాడనీయకుండా చేయడంలో అమన్ సఫలీకృతుడయ్యాడు. భారత్ తరపున అత్యంత పిన్న వయస్సు(21ఏండ్లు) లో ఒలింపిక్ పతకం నెగ్గిన తొలి ప్లేయర్ ఓవరాల్గా ఒలింపిక్స్లో ఇప్పటి వరకు భారత్కు రెజ్లింగ్లో వచ్చిన పతకాలు. హాకీ (13) తర్వాత ఈ క్రీడలోనే అత్యధికం. 2008 నుంచి 2024 దాకా వరుసగా ఐదు ఎడిషన్లలోనూ రెజ్లింగ్లో భారత్కు పతకాలు వచ్చాయి. సుశీల్ కుమార్ (2008, 2012), యోగేశ్వర్ దత్ (2012), సాక్షి మాలిక్ (2016), భజరంగ్ పునియా, రవి దహియా (2020) తర్వాత అమన్ నిలిచాడు.

## అథ్లెట్లు డిప్రెషన్‌లోకి వెళ్తున్నారు

# ట్రోలింగ్ ఆపండి..



పారిస్ ఒలింపిక్స్ రేపటితో ముగియనున్నాయి. టోక్యో ఒలింపిక్స్లో ఏడు పతకాలను సొంతం చేసుకున్న భారత్.. ఈ సారి అంతకుమించి పతకాలను గెలుచుకోవాలనే సంకల్పంతో పారిస్లో అడుగుపెట్టింది. ఇప్పటివరకు ఆరు పతకాలను తన ఖాతాలో వేసుకొంది.

ఈ క్రమంలోనే ఒలింపిక్స్లో పాల్గొనే భారత అథ్లెట్లపై కొందరు సోషల్ మీడియాలో ట్రోలింగ్లకు తెగబడుతున్నారు. దీనిపై స్పందించిన 3,000మీటరల్ స్టీపుల్చేజ్ స్టార్ అవినాశ్ సాబ్లే విరుచుకుపడ్డాడు.

మన దేశంలోని అగ్రశ్రేణి అథ్లెట్లు ప్రస్తుతం పారిస్లో ఉన్నారు. వారి ప్రదర్శనలపై కొందరు నెటిజన్లు అభ్యంతరకరంగా పోస్టులు పెడుతున్నారు.

వారు వాటిని చదివి మనస్తాపానికి గురి కావడాన్ని నేను గమనించా. అవి వారిని ఎంతో బాధిస్తున్నాయి. వారిని డిప్రెషన్లోకి తీసుకెళ్తుతున్నాయి. అని అవినాశ్ తెలిపాడు.

మరొకొన్ని గంటల్లో పారిస్ ఒలింపిక్స్ ముగియనున్నాయి. భారత్ ఒక రజతం, ఐదు క్యాంస పతకాలను సాధించింది. ఈ క్రమంలోనే ఆర్చర్ దీపికా కుమారి, రెజ్లర్ యాంటిమ్ పంఘల్ వంటి అనేక మంది అథ్లెట్లు నెట్టింట ట్రోలింగ్లకు గురయ్యారు.

దీనిపై తీవ్రంగా స్పందించిన అవినాశ్ ఎక్స్ (ట్విటర్) వేదికగా ఈ వ్యాఖ్యలు చేశాడు. కాగా.. 2022లో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో పురుషుల 3,000 మీటర్ల స్టీపుల్ ఛేజ్లో అవినాష్ రజత పతకం సాధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత పారిస్ ఒలింపిక్స్లో జరిగిన 3,000 మీటర్ల స్టీపుల్చేజ్ ఫైనల్లో 11వ స్థానంలో నిలిచాడు.

## అలాగైతే.. బుమ్రా నా స్మాష్‌ను అడ్డుకోవడమూ కష్టమే



ఇతర క్రీడలను క్రికెట్తో పోలుస్తూ స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట కొత్త చర్చకు దారితీశాయి. క్రికెట్ కంటే బ్యాడ్మింటన్, టెన్నిస్, బాస్కెట్ బాల్ శారీరకంగా కష్టంగా ఉంటాయని సైనా వ్యాఖ్యానించింది. ఆమె వ్యాఖ్యలపై యువ క్రికెటర్ రఘువంశీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశాడు. అయితే, కాసేపటికే ఆ పోస్టును డిలీట్ చేయడం గమనార్హం. అప్పటికే నెట్టింట అది వైరల్గా మారింది. దీంతో రఘువంశి కామెంట్లను ఉద్దేశించి మరోసారి సైనా కీలక వ్యాఖ్యలు చేసింది.బుమ్రా 150 కి.మీ. వేగంతో బౌలింగ్ వేస్తే ఆమె (సైనా) తట్టుకోగలదో, లేదో చూడాలి అని రఘువంశీ డిలీట్ చేసిన పోస్టుపై సైనా స్పందించింది. నువ్వు విరాట్ ఎలా అవుతావు? లేకపోతే రోహిత్లా అవ్వగలవా? చాలామంది క్రికెటర్లు వారిలా కావాలని అనుకుంటారు. కానీ, అందరూ కావడం చాలా కష్టం. కొందరు మాత్రమే ఆ స్థాయికి చేరుకోగలరు. అదంతా నైపుణ్యంపై ఆధారపడిన గేమ్. ఇక బౌలర్ల సంగతంటావా? వారి కష్టం గురించి నేను అర్థం చేసుకోగలను. అసలు నేను ఎందుకు బుమ్రా బౌలింగ్ను ఎదుర్కొంటాను? ఒకవేళ నేను ఎనిమిదేళ్ల నుంచి ఆడుతూ ఉంటే బుమ్రా పేస్కు సమాధానం చెప్పి ఉండేదాన్నేమో. ఒకవేళ బుమ్రా బ్యాడ్మింటన్ ఆడితే.. నేను కొట్టే స్మాష్లను అడ్డుకోవడం కష్టమని నేనంటా. కాబట్టి, మన దేశం కోసం ఆడేటప్పుడు ఇలాంటి విషయాల గురించి ఫైట్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ప్రతి క్రీడ అత్యుత్తమమేనని చెప్పదల్చుకున్నా. ఇతర క్రీడాకారులకు విలువ ఇవ్వాలనేది నా అభిప్రాయం. అలా జరగకపోతే.. ఇంకెక్కడ క్రీడా సంప్రదాయం వర్థిల్లుతుంది. క్రికెట్, బాలీవుడ్పైన మాత్రమే మన దృష్టి ఉంటుందా అని సైనా వ్యాఖ్యానించింది.

# నేడే వినేశ్ ఫొగాట్ అప్పీల్‌పై తీర్పు

**నేటికి వాయిదా వేసిన క్రీడా ఆర్బిట్రేషన్ కోర్టు**



పారిస్ : పారిస్ ఒలింపిక్స్లో రెజ్లింగ్ ఫైనల్కు చేరిన వినేశ్ ఫొగాట్పై ఒలింపిక్ కమిటీ, రెజ్లింగ్ కమిటీ అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే. అనర్హతను సవాలు చేస్తూ వినేశ్ ఫొగాట్ చేసిన అభ్యర్థనను కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ స్వీకరించింది. దీనిపై తీర్పు నిన్న వస్తుందని భావించారు. కానీ, తీర్పును క్రీడా ఆర్బిట్రేషన్ కోర్టు నేటికి వాయిదా వేసింది. 100 గ్రాములు అదనపు బరువు కారణంగా అనర్హతకు గురైన వినేశ్ ఫొగాట్.. తనకు రజత పతకం ఇవ్వాలని అప్పీలులో కోరారు. ఒకవేళ తీర్పు వినేశ్‌కు అనుకూలంగా వస్తే.. ఐఓసీ ఆమెకు సంయుక్తంగా రజత పతకం ఇవ్వాల్సి వుంటుంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే వినేశ్ రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## ఒలింపిక్స్‌లో మరో అథ్లెట్‌పై అనర్హత వేటు




పారిస్ ఒలింపిక్స్లో అఫ్గాన్కు చెందిన మనీజా తలాష్పై అనర్హత వేటు పడింది. ఫ్రీ అఫ్గాన్ విమెన్ అని రాసిన కేప్ను ధరించి బ్రేకింగ్ ఈవెంట్ ప్రి క్వాలిఫయర్ పోటీల్లో తలాష్ పాల్గొంది. ప్రస్తుతం తలాష్ స్పెయిన్లో నివసిస్తోంది. శరణార్థుల జట్టు తరఫున పాల్గొంది. అయితే, ఒలింపిక్స్ నిబంధనల ప్రకారం క్రీడల్లో రాజకీయ, మతపరమైన స్లోగన్లను ప్రదర్శించకూడదు. తలాష్పై అనర్హత వేటు పడింది. పోటీల సందర్భంగా రాజకీయమైన స్లోగన్లను ప్రదర్శించడం సరైంది కాదు. అందుకే ఆమెను డిస్క్వాలిఫై చేస్తూ నిర్ణయం తీసుకున్నాం అని ప్రపంచ డ్యాన్స్ స్పోర్ట్ ఫెడరేషన్ ఓ ప్రకటన జారీ చేసింది. 2021లో అఫ్గానిస్థాన్లో తాలిబన్ల పాలన వచ్చినప్పటినుంచి మహిళలు ఆంక్షలను ఎదుర్కొంటున్నారు. బాలికల హైస్కూళ్లను మూసివేశారు. మహిళలు ఒంటరిగా ఇంటినుంచి బయటకు వెళ్లేందుకు అనుమతి నిరాకరించారు. అలా వెళ్లాలంటే పక్కన ఓ పురుషుడు ఉండాలనే నిబంధన విధించారు. ఈక్రమంలో అఫ్గాన్ అథ్లెట్లను శరణార్థి జట్టు తరఫున బరిలోకి దిగేందుకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అనుమతి ఇచ్చింది. అయితే, ఇప్పుడు అఫ్గాన్లోని పరిస్థితులను తెలియజేస్తూ తలాష్ ఇలా ప్రదర్శించింది.

## టిమ్‌పైన్ అబద్ధాలకోరు ఆసీస్ ఆతిథ్యం అత్యంత దారుణం



క్రికెట్ ప్రపంచంలో భారత్-పాక్ పోరు.. ఇంగ్లాండ్-ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్లంటే అమితాసక్తి. అదే విధంగా టీమ్ఇండియా-ఆసీస్ టెస్టు సిరీస్ కూడా ఇదే జాబితాలో ఉంటుంది. వచ్చే నవంబర్ నుంచి ఐదు టెస్టుల సిరీస్ కోసం భారత జట్టు అక్కడ పర్యటించనుంది. ఇటీవలే ప్రాక్టీస్ మ్యాచ్లకు సంబంధించి షెడ్యూల్ను క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, ఆ దేశ ఆతిథ్యంపై భారత ఆటగాడు శార్దూల్ ఠాకూర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశాడు. నాలుగేళ్ల కిందటి సిరీస్ గురించి శార్దూల్ మాట్లాడుతూ.. అప్పటి ఆసీస్ కెప్టెన్ టిమ్ పైన్ను అబద్ధాలకోరుగా అభివర్ణించాడు. ఆ సిరీస్ను భారత్ 2-1 తేడాతో కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. మమ్మల్ని చూసిన విధానం అత్యంత దారుణం. క్రికెట్ ఆస్ట్రేలియా దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఫలితం శూన్యం. ఒక్కోసారి నాలుగైదు రోజులపాటు హౌస్ కీపింగ్ సేవలు కూడా ఉండేవికావు. బెడ్ షీట్లను మార్చాలని కోరాలన్నా.. కనీసం ఐదు ఫ్లోర్లు నడిచి వెళ్లి చెప్పాల్సిన పరిస్థితి. అప్పటికే మ్యాచ్ను ఆడి వచ్చి అలసిపోయి ఉంటాం. అప్పటి ఆస్ట్రేలియా కెప్టెన్ టిమ్ పైన్ మాత్రం పెద్ద అబద్ధాలకోరు. అతడు ఓ ఇంటర్వ్యూలో చాలా విషయాలు చెప్పాడు. అవేవీ నిజం కాదు. మీడియాలో తమ పొరపాట్లను కప్పిపుచ్చుకొనేందుకే అలాంటి వ్యాఖ్యలు చేశాడు. అసలు వాస్తవం ఏంటో కనీస మౌలిక సదుపాయాల కోసం పోరాడిన మాకు తెలుసు. కెప్టెన్గా ఉన్న విరాట్ కోహ్లి స్వదేశానికి వెళ్లాడు. తాత్కాలికంగా సారథ్య బాధ్యతలు చేపట్టిన అజింక్య రహానె, ప్రధాన కోచ్గా ఉన్న రవిశాస్త్రి నిరంతరం క్రికెట్ ఆస్ట్రేలియాతో పోరాడారు అని శార్దూల్ తెలిపాడు.

## తల్లి హృదయంతోనే ఆ మాటలు



పారిస్ ఒలింపిక్స్లో భారత స్టార్ జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రాకు రజతం దక్కింది. పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ స్వర్ణ పతకం సాధించాడు. ఈ క్రమంలో నీరజ్ తల్లి సరోజ్ దేవి బంగారు పతకం సాధించిన నదీమ్ కూడా తనకు కుమారుడిలాంటివాడేనని వ్యాఖ్యానించారు. దీనిపై కొందరు సానుకూలంగా స్పందించగా.. మరికొందరు మాత్రం విభిన్నమైన కామెంట్లు చేశారు. భారత్ - పాక్ మధ్య శత్రుత్వం ఉన్న వేళ అలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదనే భావనను వ్యక్తంచేశారు. దీంతో తన తల్లి వ్యాఖ్యలపై వస్తున్న కామెంట్లపై నీరజ్ చోప్రా స్పందించాడు. మా అమ్మ గ్రామంలో ఉంటుంది. గ్రామీణప్రాంత వాసి. సోషల్ మీడియా, టెలివిజన్లలో వచ్చే భారత్ - పాక్ సంబంధాలపై ఆమెకు పెద్దగా తెలియదు. ఒక తల్లిగా మాత్రమే తన అభిప్రాయాన్ని వెల్లడించారు. మనస్ఫూర్తిగా మాట్లాడారు. తల్లి హృదయంతో అలా మాట్లాడింది. కానీ, కొందరికి మాత్రం అందులోనూ వింతగా అనిపించింది. ఇంకొందరికి నచ్చింది. సింపుల్గా మాట్లాడటంతోనే ఇలాంటి సమస్య ఎదురైంది అని నీరజ్ తెలిపాడు.

నదీమ్ గురించి నీరజ్ తల్లి సరోజ్ స్పందించినట్లే.. నీరజ్పైనా నదీమ్ అమ్మ కూడా మాట్లాడారు. నీరజ్ కూడా నాకు కుమారుడివంటివాడే. అతడు నదీమ్కు స్నేహితుడు. అలాగే సోదరుడిలా భావిస్తాడు. క్రీడల్లో గెలుపోటములు సహజం. భవిష్యత్తులోనూ నీరజ్ మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నా. నదీమ్తోపాటు నీరజ్ కోసమూ ప్రార్థిస్తా అని నదీమ్ తల్లి స్థానిక ప్రెస్తో వ్యాఖ్యానించారు.

**వినేశ్ అంశంపై నీరజ్...**

ఇప్పటివరకు నేరుగా వినేశ్తో మాట్లాడలేదు. పారిస్ ఒలింపిక్స్లో ఆమె చాలా కష్టపడింది. రెజ్లింగ్ రూల్స్పై నాకు పెద్దగా అవగాహన లేదు.

ఒకవేళ బరిలో ఉండుంటే తప్పకుండా గోల్డ్ కొట్టేదే. ఆమె విషయం తెలిసినప్పుడు బ్రేక్ఫాస్ట్ చేస్తూ ఉన్నా. తీవ్రమైన బాధ కలిగింది. ఎలా జరిగిందో తెలియదు కానీ, దేవుడు మరొకటి ప్లాన్ చేసి ఉంటాడు. గాయం నుంచి కోలుకుని బలంగా ఇక్కడివరకు రావడం అద్భుతం అని నీరజ్ వెల్లడించాడు.

# 12న 'కంగువ' ట్రైలర్



స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. అక్టోబర్ 10న దసరా పండుగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ నెల 12వ తేదీన "కంగువ" ట్రైలర్ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు.'కంగువ' నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన సిజిల్ టీజర్, పోస్టర్స్, ఫైర్ సాంగ్ సినిమా మీద క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్నాయి. ట్రైలర్ పై కూడా హ్యూజ్ ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. పీరియాడిక్ యాక్షన్ జానర్ లో ఇప్పటిదాకా తెరపైకి రాని ఒక కొత్త కాన్సెప్ట్ తో ప్రేక్షకుల్ని ఆకట్టుకోబోతోంది సినిమా. పది భాషల్లో తెరకెక్కుతున్న 'కంగువ' త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. పలు అంతర్జాతీయ భాషల్లోనూ ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# 'మా'కు విష్ణు మంచు 10 లక్షలు విరాళం

మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) అధ్యక్షుడు విష్ణు మంచు తన కూతురు ఐరా విద్యా మంచు పుట్టిన రోజు సందర్భంగా పది లక్షల విరాళాన్ని ప్రకటించారు. అసోసియేషన్‌లో ఆర్థికంగా వెనుకబడిన కళాకారుల సంక్షేమం కోసం పది లక్షలు విరాళంగా అందించారు. కళాకారులకు సహాయం చేయడం, వారికి అవసరమైన సపోర్ట్, సంరక్షణ అందేలా చేయడం కోసం ఈ మొత్తాన్ని వెచ్చించనున్నారు. గత మూడు సంవత్సరాలలో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ విష్ణు నాయకత్వంలో అద్భుతమైన అభివృద్ధిని సాధించింది. మా భవనంపై విష్ణు మంచు ఫోకస్ పెట్టారు. ఇక మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ మెంబర్లు, సినీ ఆర్టిస్టుల మీద సోషల్ మీడియాలో వచ్చే అసత్యపు కథనాలు, ట్రోలింగ్‌ను కట్టడి చేసేందుకు నడుంబిగించారు. నటులు, వారి కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని కొంతమంది యూట్యూబర్‌లు పోస్ట్ చేసిన అసభ్యకరమైన, అవమానకరమైన కంటెంట్‌ను తీసి వేయించడంలో ప్రముఖ పాత్ర పోషించారు. విష్ణు చేపట్టిన ఈ చర్యలను ఇతర ఇండస్ట్రీలకు చెందిన ఆర్టిస్టులు కూడా ప్రశంసించారు. విష్ణు తీసుకున్న ఈ నిర్ణయాత్మక చర్య అతని నాయకత్వానికి ప్రతీకగా నిలిచింది.



# శివకార్తికేయన్, ఏఆర్ మురుగదాస్, పవర్ ఫుల్ రోల్‌లో బిజు మీనన్

శివకార్తికేయన్ హీరోగా, ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న మ్యాసీవ్ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తెలుగు, తమిళ్ లో గ్రాండ్ గా రూపొందుతున్న ఈ మూవీలో మలయాళ సూపర్ స్టార్ బిజు మీనన్ పవర్ ఫుల్ రోల్ లో నటిస్తున్నట్లు మేకర్స్ తాజాగా ఎనౌన్స్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ షెడ్యూల్ లో బీజు మీనన్ జాయిన్ అయ్యారు. ఈ మేరకు మేకర్స్ విడుదల చేసిన మేకింగ్ వీడియోలో బీజు మీనన్ ప్రజెన్స్ సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచింది. దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తన పాపులర్ స్టోరీ టెల్లింగ్ స్టయిల్, యూనిక్ సెట్టింగ్‌తో ఈ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రం హై యాక్షన్-ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్ ని అందిస్తుంది. వరుసగా బ్లాక్‌బస్టర్ హిట్‌లను అందిస్తున్న హీరో శివకార్తికేయన్ కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్, మ్యాసీవ్ మూవీ. శివకార్తికేయన్ యూనిక్, స్టైలిష్ అవతార్ లో కనిపిస్తారు. ట్యాలెంటెడ్ కన్నడ యాక్ట్రెస్ రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్నారు. శ్రీ లక్ష్మీ మూవీస్ సంస్థ పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.




# 'నేను - కీర్తన'తో హీరోగా చిమటా రమేష్ బాబుకు



చిమటా రమేష్ బాబు హీరోగా, స్వీయ దర్శకత్వంలో రూపొందించిన "నేను - కీర్తన" చిత్రం ప్రి రిలీజ్ మరియు ట్రైలర్ రిలీజ్ వేడుక హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో అత్యంత ఘనంగా జరిగింది. చిత్ర యూనిట్ తోపాటు... ఈ వేడుకలో ప్రముఖ నిర్మాత డి.ఎస్.రావు, ప్రముఖ మహిళామ ణులు శోభారాణి, పద్మినీ నాగులపల్లి, గిడుగు కాంతికృష్ణ, వాసిరెడ్డి స్పందన పాల్గొని, "నేను - కీర్తన" చిత్రం చిమటా రమేష్ బాబుకు హీరోగా తిరుగులేని పునాది వేయాలని అభిలషించారు. ట్రైలర్ లో సక్సెస్ కళ పుష్కలంగా కనిపిస్తోందని, ఈనెల 30న ప్రేక్షకుల ముందుకు వస్తున్న "నేను - కీర్తన" ఘన విజయం సాధించాలని ఆకాంక్షిం చారు. చిమటా ప్రొడక్షన్స్ పతాకంపై చిమటా రమేష్ బాబు ("సి.హెచ్.ఆర్")ను దర్శకుడిగా పరిచయం చేస్తూ... చిమటా రమేష్ బాబు (సి.హెచ్.ఆర్) - రిషిత - మేఘన హీరోహీరోయిన్లుగా... చిమటా జ్యోతిర్మయి (యు.ఎస్.ఎ) సమర్పణలో చిమటా లక్ష్మీకుమారి నిర్మించిన "నేను-కీర్తన" చిత్రాన్ని ఈనెల 30న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# 'మిస్టర్ బచ్చన్' మాస్, యాక్షన్ పరంగా ధమాకా ప్లస్‌లా వుంటుంది



మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ప్రతిష్టాత్మకమైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అత్యద్భుతమైన గ్రాండియర్‌తో నిర్మాత టి.జి.విశ్వ ప్రసాద్ ఈ సినిమాని నిర్మించారు. ఇందులో రవితేజకు జోడిగా భాగ్యశ్రీ బోర్సే నటించింది. మిస్టర్ బచ్చన్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత టి.జి.విశ్వ ప్రసాద్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**రవితేజ, మీ కాంబినేషన్ లో ఇది మూడో సినిమా. ధమాకా రేంజ్ లో సక్సెస్ అవుతుందని భావిస్తున్నారా?**

రవితేజ గారితో సిరిస్ అఫ్ మూవీస్ చేస్తాం. హరీష్ శంకర్ తో కొంతకాలంగా ట్రావెల్ అవుతున్నాం. రవితేజ గారు, హరీష్ లది వెరీ క్రేజీ కాంబినేష్. ఇందులో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ వున్నాయి. ఎంటర్ టైన్మెంట్, మాస్, యాక్షన్ ఎపిసోడ్స్ పరంగా మిస్టర్ బచ్చన్ ధమాకా ప్లస్ లా వుంటుంది. ఇది కంప్లీట్ మాస్ ఎంటర్ టైనర్ మూవీ.

**ఆగస్ట్ 15కి రావాలని ముందే అనుకున్నారా?**

సినిమా స్టార్ట్ చేసిన్నపుడే మే, జూన్ లోగ పూర్తి చేయాలనేది ప్లాన్. రిలీజ్ డేట్ అన్నది షెడ్యుల్ ప్రకారం ప్లాన్ ఇవ్వాలని అనుకున్నాం. ఒరిజినల్‌గా ఆగస్ట్9 రిలీజ్ డేట్ అనుకున్నాం. అయితే మా సాంగ్స్ షూటింగ్ పూర్తి కాకపోవడంతో మొదట్లో డేట్ ఇవ్వలేదు. పుష్ప స్లాట్ క్లియర్ అవ్వడంతో ఆగస్ట్ 15 ది బెస్ట్ అని డేట్ ఇవ్వడం జరిగింది. ఆగస్ట్ 15కి రెండు పెద్ద సినిమాలు మిస్టర్ బచ్చన్, డబుల్ ఇస్మార్ట్ వున్నాయి. ఈ రెండికి ఎలాంటి ప్రాబ్లమ్ వుండదు. రెండికి బెటర్ అవుట్ పుట్ ఈ సీజన్ లో వస్తుంది. లాంగ్ వీకెండ్ ప్లస్ అవుతుంది.

**మిస్టర్ బచ్చన్ మీరు అనుకున్న బడ్జెట్‌లో అయ్యిందా ?**

రవితేజగారు, హరీష్ శంకర్‌గారి క్రేజీ కాంబినేషన్‌లో వచ్చే సినిమా ఎంత గ్రాండ్‌గా ఉండాలో అంత గ్రాండ్‌గా తీశాం. మేము అనుకున్న బడ్జెట్టే అయ్యింది.

**హీరోయిన్‌గా కొత్త అమ్మాయిని తీసుకోవడానికి కారణం ?**

ఇట్స్ డైరెక్టర్స్ కాల్. భాగ్యశ్రీ బోర్సే చాలా చక్కగా పెర్ఫార్ చేశారు.

**రవితేజ గారితో మరో సినిమా చేసే ప్లాన్ ఉందా ?**


ఒక నెంబర్ అంటూ అనుకోలేదు. రవితేజ గారితో కంటిన్యూగా వర్క్ చేస్తూనే వుంటాను.

**మిస్టర్ బచ్చన్ పాటలన్నీ సూపర్ హిట్ అయ్యాయి.. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ గురించి ?**

మిక్కీ, హరీష్ కి ఎక్స్ ట్రార్డినరీ సింక్ వుంది. వాలిద్దరూ కూర్చుని సినిమాని ఎలాంటి మ్యూజిక్ కావాలో అంత గ్రాండ్ అవుట్ పుట్ తీసుకొచ్చారు. పాటలకి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది.

# 'డబుల్ ఇస్మార్ట్'కు ఎ సెన్సార్ సర్టిఫికేట్

డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, ఉస్తాద్ రామ్ పోతినేని హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్'. అన్ని చోట్ల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్న ట్రైలర్ రిలీజ్ తర్వాత అంచనాలు రెట్టింపు అయ్యాయి. తాజాగా ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఏ సర్టిఫికెట్ పొందింది. డబుల్ ఇస్మార్ట్ ఏ సర్టిఫికేట్ ఇంటెన్స్ యాక్షన్ సీన్స్, కమర్షియల్ ఎట్రాక్షన్స్ ని హైలైట్ చేస్తుంది. 2 గంటల 42 నిమిషాల రన్ టైం గల ఈ మూవీ డైనమిక్, గ్రిప్పింగ్ నెరేటివ్‌తో ప్రేక్షకులను అద్భుతంగా ఆలరించనుంది. ఇంటర్వెల్ బ్యాంగ్ ఫస్ట్ హాఫ్‌లో ది బెస్ట్, క్లైమాక్స్ ట్విస్ట్ ఆడియన్స్ ఆశ్చర్యపరిచేలా చేయనుంది, క్లైమాక్స్ ఎక్స్ ట్రార్డినరీ, మెమరబుల్‌గా ఉండబోతోంది. మాస్ అప్పీల్, ఇంటెన్స్ యాక్షన్, ఎంటర్ టైన్మెంట్ తో డబుల్ ఇస్మార్ట్ కంప్లీట్ కమర్షియల్ ప్యాకేజీగా వుంటుంది. ట్రైలర్‌లో రామ్ పోతినేని ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ తో అరదగొట్టారు. సంజయ్ దత్ పవర్ ఫుల్ ప్రన్స్ సినిమాకి మరింత వాల్యూని యాడ్ చేసింది. వారి ఫేస్ అఫ్ మెయిన్ హైలైట్‌గా వుండబోతోంది. రామ్, కావ్య థాపర్ మధ్య రొమాంటిక్ ట్రాక్ యూత్ అండ్ ఆడియన్స్‌ను ఆకర్షించేలా సెట్ చేయబడింది. అలీ కామిక్ క్యారెక్టర్ సినిమా ఎంటర్‌టైన్మెంట్‌ని మరింత ఎలివేట్ చేయ నుంది. ఈ ఎలిమెంట్స్‌తో పాటు మణి శర్మ రూపొందించిన ఆల్బమ్ చార్ట్‌బస్టర్ హిట్ అయ్యింది.



# నాగశౌర్య, రామ్ దేశిన రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం



హీరో నాగ శౌర్య తన నూతన చిత్రాన్ని అనౌన్స్ చేశారు. డెబ్యుటెంట్ రామ్ దేశిన (రమేష్) దర్శకత్వం వహించే ఈ చిత్రాన్ని శ్రీ వైష్ణవి ఫిలింస్ బ్యానర్‌పై న్యూకమ్మర్ శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. ఈ నూతన చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైయింది. డైరెక్టర్ రమేష్, ప్రముఖ దర్శకులు గౌతమ్ వాసుదేవ్ మీనన్, వైవిఎస్ చౌద, శ్రీను వైట్ల వద్ద డైరెక్షన్ డిపార్ట్మెంట్‌లో వర్క్ చేశారు. అనేక విజయవంతమైన చిత్రాలకు సహ రచయితగా పనిచేశారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందే ఈ చిత్రంలో సముద్రఖని, రాజేంద్ర ప్రసాద్, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్‌కుమార్‌లతో సహ ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తు న్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ డీవోపీగా పనిచేస్తుండగా హారిస్ జయ రాజ్ తెలుగు సినిమాకి కంబ్యాక్ ఇస్తూ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను రాజీవ్ నాయర్ పర్యవేక్షించగా, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్‌గా పని చేస్తున్నారు.

# హీరో శివాజీ చేతుల మీదుగా ఘనంగా హైడ్ న్ సిక్ మోషన్ పోస్టర్ ఆవిష్కరణ

సహస్ర ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నిశాంత్, ఎంఎన్ఓపీ సమర్పణలో.. నిర్మాత నరేంద్ర బుచ్చిరెడ్డిగారి, దర్శకుడు బసిరెడ్డి రానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం హైడ్ న్ సిక్ మోషన్ పోస్టర్ రిలీజ్ అయింది. హీరో నటుడు శివాజీ చేతుల మీదుగా ఈ మోషన్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మూవీ కాస్ట్ అండ్ క్రూ తో పాటు ముఖ్య అతిధులు పాల్గొని మాట్లాడారు..



నటుడు హీరో శివాజీ మాట్లాడుతూ.. ముందుగా హైడ్ న్ సిక్ టీం అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సినిమా డైరెక్టర్ బసిరెడ్డి రానా ఛ90 సినిమా చేస్తున్నప్పటి నుంచి తెలుసని, మంచి వ్యక్తిత్వంతో పాటు, కష్టపడే తత్వం ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన వర్క్ చాలా డైనమిక్‌గా ఉంటుందని అన్నారు. డైరెక్టర్ ఆదిత్య హాసన్ తెరకెక్కించిన 90 చిత్రంలో తాను కరాటే మాస్టర్‌గా ఒక చిన్న రోల్ చేశాడని, ఆరోజే సెట్‌లో తన వర్క్ స్టైల్ చూశానని శివాజీ చెప్పారు. హైడ్ న్ సిక్ చిత్రంతో తెలుగు పరిశ్రమలు మరో ఫెంటాస్టిక్ డైరెక్టర్ పరిచయం అవుతున్నాడని బలంగా నమ్ముతున్ననని అన్నారు. ప్రొడ్యూసర్ కేవలం స్క్రిప్టును, డైరెక్టర్ బసిరెడ్డి రానాను నమ్మి డబ్బులు పెట్టారు అంటే.. మనం అర్థం చేసుకోవచ్చు డైరెక్టర్ డైనమిక్ ఏంటని అని యాక్టర్ శివాజీ వెల్లడించారు.

# 'ఆయ్' ట్రైలర్ ఎన్టీఆర్‌గారికి బాగా నచ్చింది

విజయవంతమైన చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్ నుంచి రాబోతున లేటెస్ట్ మూవీ 'ఆయ్'. మ్యాడ్ చిత్రంతో మెప్పించిన డైనమిక్ యంగ్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటించారు. అంజి కె.మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్యా కొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆగస్ట్ 15న సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా హీరో నార్నే నితిన్ మీడియాతో 'ఆయ్' సినిమా విశేషాలను తెలియజేశారు.. సినిమాకు ముందుగా 'ఆయ్' అనే టైటిల్‌ను అనుకోలేదు. అరవింద్‌గారి ఆలోచనతోన ఈ టైటిల్ పెట్టాం. అందుకు కారణం.. గోదావరి స్లాంగ్‌లో ఆయ్ అనే పదాన్ని కామన్‌గా వాడుతుంటాం. అలాగే సినిమాలోని పలు సందర్భాల్లో ఈ పదాన్ని వాడటాన్ని చూడొచ్చు. కాబట్టే టైటిల్‌ను 'ఆయ్' అని ఫిక్స్ చేశాం. సినిమాలో ఫుల్ ఫన్ ఉంటుంది. కాబట్టి పోస్టర్స్‌లో అంతా ఫన్ బాత్ అనే పెట్టాం. ఇది డైరెక్టర్‌గారి ఆలోచన. సినిమా విడుదలైన రోజున ఆ విషయం స్పష్టంగా అందరికీ అర్థమవుతుంది. ఆగస్ట్ 15న చాలా సినిమాలు రిలీజ్‌లున్నాయి. అయితే మాకుండాల్సిన ఆడియెన్స్ మాకున్నారని అనుకుంటున్నాం. మంచి ఫన్ ఉన్న గోదావరి బ్యాక్ డ్రాప్ మూవీ వచ్చి చాలా కాలమైంది. కచ్చితంగా ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తారని నమ్ముతున్నాం. చిన్నప్పటి నుంచి నాకున్న గోదావరి ఫ్రెండ్స్‌తో మాట్లాడటం, వాళ్లు మాట్లాడేటప్పుడు వినటం చేశాను. కాబట్టి 'ఆయ్' మూవీలో స్లాంగ్ మాట్లాడేటప్పుడు నాకేమీ ఇబ్బందిగా అనిపించలేదు. దర్శకుడు అంజి కె మణిపుత్ర అమలాపురం కుర్రాడు. ఆయనకున్న ఫ్రస్టేషన్స్, లైఫ్‌లో ఆయన చూసినవన్నీ కలిపి చేసిన సినిమానే 'ఆయ్'. డైరెక్టర్ ఎవరితోనైనా ఇట్టే కలిసి పోయే వ్యక్తి. సెట్స్‌లో అందరితో ఫ్రెండ్లీగా ఉంటారు. ఎన్టీఆర్‌గారు ట్రైలర్ చూశారు. ఆయనకు కామెడీ బాగా నచ్చింది. ఎంజాయ్ చేశారు. సినిమా చూసిన తర్వాత కూడా ఆయన దగ్గర నుంచి అలాంటి రెస్పాన్స్ వస్తే బావుంటుందనిపిస్తుంది.



# 'కమిటీ కుర్రోళ్లు' వంటి మంచి చిత్రాన్ని తీసినందుకు మా అందరికీ గర్వంగా ఉంది



నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. ఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. ఈ మూవీ ఆగస్ట్ 9న విడుదలైంది. చిత్రానికి అద్భుతమైన ఆదరణ దక్కింది. ఇంత భారీ విజయాన్ని ఆడియెన్స్ అందించడంతో సక్సెస్‌మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో... నిహారిక మాట్లాడుతూ.. 'మా చిత్రాన్ని ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్. మా చిత్రాన్ని రమేష్‌గారు భుజానికెత్తుకుని నడిపించారు. పెట్టిన ప్రతీపైసా తెరపై కనిపిస్తుందని అంతా అంటున్నారు. వంశీగారు మా అందరినీ నమ్మి సినిమాను రిలీజ్ చేసినందుకు థాంక్స్. అంకిత్ కొయ్య నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. కథ వినమని అన్నాడు. వంశీ కథను వినాలని తీసుకున్నదే ది బెస్ట్ నిర్ణయం. నాకంటే ఎక్కువగా అంకిత్, రమేష్ గారు ఈ కథను నమ్మారు. మాతో పాటు సపోర్ట్‌గా నిలిచిన అంకిత్‌కు థాంక్స్. మంచి చిత్రాన్ని తీస్తే సరిపోదు. అది జనాల వరకు వెళ్లాలి. అలా జనాల వరకు తీసుకెళ్లిన మీడియాకు థాంక్స్. ఇది పీపుల్స్ సినిమా అయింది. ఈ మూవీని ఎవరైనా తక్కువ చేసి మాట్లాడితే జనాలే కౌంటర్లు ఇస్తున్నారు. ఇంత మంచి చిత్రాన్ని తీసినందుకు మా అందరికీ గర్వంగా ఉంది' అని అన్నారు.నిర్మాత జయ అడపాక మాట్లాడుతూ..'మా కమిటీ కుర్రోళ్లు చిత్రానికి మీడియా ముందు నుంచీ సపోర్ట్‌గానే ఉంటోంది. మంచి కంటెంట్‌తో ముందుకు వస్తే ఆదరిస్తామని తెలుగు ఆడియెన్స్ మళ్లీ నిరూపించారు. సినిమాను హిట్ చేసిన ప్రతీ ఒక్కరికి థాంక్స్. టీంకు కంగ్రాట్స్' అని అన్నారు.

# మనసు ఇచ్చిన పిల్లా.. మాట తప్పితే ఎల్లా' 'బేబీ' టీమ్




ప్రస్తుత ట్రెండ్‌లో సినిమా పాటలతో పాటు మ్యూజికల్ ఆల్బమ్స్ కు కూడా మంచి ఆదరణ లభిస్తోంది. ఇప్పటికే అనేక ఫోక్ సాంగ్స్‌కు ప్రేక్షకుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. సోషల్ మీడియాలో మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకుంటున్నాయి. తాజాగా మరో కొత్త ఫోక్ సాంగ్ ప్రేక్షకులను పలకరించబోతోంది. 'మనసు ఇచ్చిన పిల్లా.. మాట తప్పితే ఎల్లా' అనే క్యాచీ టైటిల్‌తో ఈ పాటను రూపొందించారు. మంగళవారం ఈ సాంగ్ పోస్టర్‌తో పాటు పాట ప్రోమోను రీసెంట్‌గా 5 ఫిల్మ్ ఫేర్ అవార్డులను అందుకున్న 'బేబీ' మూవీ టీమ్ విడుదల చేసి టీమ్‌కు బెస్ట్ విషెస్ చెప్పారు. ఈ సాంగ్‌లో ప్రముఖ ఫోటో జర్నలిస్ట్ శ్యాం కుమార్ రావుట్ల లీడ్ రోల్ చేశారు. పులి పూజా ఫిమేల్ లీడ్‌గా నటించారు. రాజేష్ మిట్టపల్లి, రవి వడపల్లి కలిసి దర్శకత్వం వహించగా, సంగీత దర్శకుడు సర్ రమేష్ తుడిమిల్ల సాంగ్ కంపోజ్ చేశారు. నరేష్ పుట్టల నిర్మించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044